PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 136 | విజయవాడ, శనివారం 17 డిసెంబర్ 2022 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 17 December 2022 | Rs

వేతన పెంపు కోరుతూ బ్రిటన్‌లో నర్సుల సమ్మె

- 106 ఏళ్ళ యూనియన్ చరిత్రలోనే తొలిసారి

లోపలి పేజీలో..

మే 7న నీట్ - యుజి పరీక్ష

న్యూఢిల్లీ : వైద్య విద్య కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష 'నీట్ - యుజి'ని వచ్చే ఏడాది నిర్వహించవచ్చని నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ శుక్రవారం ప్రకటించింది. మే నెల ఏడో తేదీన నిర్వహించే అవకాశం ఉందని తెలిపింది. రెండవ సెషన్ కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సియుఇటి) పరీక్ష మే 21 నుండి 31 వరకు జరగవచ్చని పేర్కొంది. అన్ని కీలక పరీక్షల షెడ్యూల్‌ను ఈ ఏడాది ముందుగానే ప్రకటించామని ఎన్‌టిఎ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు 'జెఇఇ మెయిన్' వచ్చే ఏడాది జనవరి 24 నుండి 31 వరకు నిర్వహించబడుతుందని గురువారం ఎన్‌టిఎ ప్రకటించిన సంగతి తెలిసిందే. జనవరి 26 రిపబ్లిక్ డే రోజున పరీక్ష ఉండదని తెలిపింది. పరీక్ష రెండవ సెషన్ ఏప్రిల్‌లో నిర్వహించబడుతుంది. పరీక్షల కోసం డిసెంబర్ 15 నుంచి జనవరి 12 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది.

మార్చి వరకే గడువు

ఏప్రిల్ నుండి మార్పులు తప్పవని హెచ్చరిక

32 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు మంత్రుల పనితీరు బాగాలేదు

పార్టీ సమీక్షలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఎన్నికలకు పార్టీ నియమించే సచివాలయ కన్వీనర్లే కీలకమని, తక్షణం సచివాలయ కన్వీనర్లను నియమించి వారి ద్వారా గృహసారథులతో మొత్తం పార్టీ యంత్రాంగాన్ని వ్యవస్థీకరించాలని, తద్వారా ప్రతి ఇంటికీ అందించిన సంక్షేమ పథకాలతోపాటు ప్రభుత్వ లక్ష్యాలను తెలిపేలా కార్యోన్ముఖులను చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. గతంలో జరిగిన సమీక్షలో ప్రతి ఒక్కరూ గడపగడపకు మన ప్రభుత్వానికి వెళ్లాలని చెప్పినా ఇప్పటికి 32 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు మంత్రులు దూరంగా వున్నారని, ఇది సరైంది కాదని తెలిపారు. మార్చి వరకు అవకాశం ఇస్తానని, అప్పటికీ మార్పు రాకపోతే ఏప్రిల్ నుంచి మార్పులకు శ్రీకారం చుడతానని హెచ్చరించినట్లు తెలిసింది. బాగా పనిచేసినవారికే భవిష్యత్‌లో పోటీచేసేందుకు అవకాశం వస్తుందని గుర్తుపెట్టుకోవాలన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వంపై ఎమ్మెల్యేలు, నియోజక ఇన్‌ఛార్జిలు, జిల్లాల అధ్యక్షులు, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పినా ఇంకా చాలామంది దూరంగా వున్నారని అన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమాభివద్ధి పథకాల వల్ల జరిగిన మేలును ప్రజలకు వివరించి, ఆశీస్సులు కోరేందుకు మంచి అవకాశమని సూచించారు. 32 మంది ఎమ్మెల్యేలతో పాటు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమరనాథ్, గుమ్మనూరు జయరామ్, సీదిరి అప్పలరాజు, విడదల రజని, జోగి రమేష్, అంబటి రాంబాబు లాంటి వాళ్లు దూరంగా వుంటే ఎలా అని, తన వద్దనున్న సర్వేల నివేదిక ఆధారంగా ప్రశ్నించినట్లు తెలిసింది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మార్చి నాటికి పూర్తి చేయాలని, అంతా ప్రజల్లో వుండాలని, అలా కాని పక్షంలో టికెట్లు ఇచ్చే ప్రసక్తి లేదని చెప్పినట్లు తెలిసింది. సమావేశంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, టిడిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కురసాల కన్నబాబు సిఎంఒ వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రజల్లోకి విస్తతంగా వెళ్లాలని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ప్రజలకు వివరించాలని, సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్ల నియామకం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గహ సారథుల నియామకం కూడా చేపట్టి మొత్తం పార్టీ యంత్రాంగాన్ని వ్యవస్థీకతం చేయాలని చెప్పారని అన్నారు.

మంటల్లో మాచర్ల

వైసిపి, టిడిపి శ్రేణుల ఘర్షణ

మంటల్లో టిడిపి కార్యాలయం

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

వైసిపి, టిడిపి శ్రేణులు ఘర్షణకు దిగడంతో పల్నాడు జిల్లా మాచర్లలో శుక్రవారం సాయంత్రం భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్కసారిగా వైసిపి కార్యకర్తలు కర్రలు, సీసాలు, రాళ్లతో దాడులకు దిగారు. టిడిపి శ్రేణులను లక్ష్యంగా చేసుకున్నారు. టిడిపి నిర్వహిస్తున్న ప్రదర్శనపై తొలుత వైసిపి కార్యకర్తలు దాడిచేశారు. దీనిని టిడిపి కార్యకర్తలు ప్రతిఘటించారు. ఈ దశలో పోలీసులు రంగప్రవేశం చేశారు. టిడిపి కార్యకర్తలను చెదరగొట్టారు. ఆ తరువాత మరింత రెచ్చిపోయి, వైసిపి కార్యకర్తలు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఇంటితోపాటు ఆఫీసుకు, నాయకుల వాహనాలకు నిప్పు పెట్టారు. టిడిపికి చెందిన మరో ఇద్దరు నాయకుల ఇళ్లను కూడా దగ్ధం చేశారు. ఏం జరుగుతుందో అర్థం కాని స్థితిలో పట్టణ ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు 144వ సెక్షన్ విధించారు. రాత్రి 11 గంటల సమయంలో కూడా పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. మాచర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం చేపట్టారు. టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్ నుంచి ప్రచారం చేపట్టారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న కొందరు టిడిపి కార్యకర్తల చేతుల్లో కర్రలు ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ ఆధ్వర్యంలో భారీగా మొహరించిన వైసిపి కార్యకర్తలు టిడిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొద్దిసేపు పోటాపోటీగా నినాదులు చేసిన ఇరు పార్టీల కార్యకర్తలు ఒక్కసారిగా తోపులాటకు దిగారు. చేతుల్లో ఉన్న కర్రలు , రాళ్లతో దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు టిడిపి, ఇద్దరు వైసిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా టిడిపినేతకు చెందిన కారును వైసిపి కార్యకర్తలు తగలబెట్టారు. మరో కారు అద్దాలు పగుల గొట్టారు. టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పథకం ప్రకారమే వైసిపి దాడి చేసిందని ఆరోపించారు. ఆయన ప్రసంగం సాగుతుండగానే బ్రహ్మారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని గుంటూరుకు తరలించారు.

దహనకాండ ఇలా...

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని గుంటూరు తరలించిన తరువాత వైసిపి మిగతా 2లో

కృష్ణా నదిలో ఐదుగురు గల్లంతు

- ఇద్దరి మృతదేహాలు లభ్యం

లభ్యమైన కామేష్, మున్నా మృతదేహాలు

ప్రజాశక్తి - పెనమలూరు

కృష్ణా జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కృష్ణా నదిలో ఈతకు వెళ్లి ఐదుగురు బాలురు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన పెనమలూరు మండలం యనమలకుదురులో శుక్రవారం జరిగింది. విజయవాడ పటమటకు చెందిన షేక్ బాజీ, హుస్సేన్, తోట కామేష్ (15), మద్దాల బాలు, ఇనకోట్ల గుణశేఖర్ (మున్నా) (14)తోపాటు షేక్ ఖాసీం అలీ, పిన్నింటి శ్రీను అందరూ కలిసి శుక్రవారం మధ్యాహ్నం సమీపంలోని యనమలకుదురు వద్ద కృష్ణా నదిలో ఈతకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో నీటిలో మునిగిపోయారు. సమీపంలో ఉన్న మత్స్యకారులు వెంటనే నదిలోకి దిగి అలీ, శ్రీనులను రక్షించి ఒడ్డుకు చేర్చాడు. కామేష్, గుణశేఖర్ (మున్నా), బాజీ, హుస్సేన్, బాలు నదిలో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న సీఐ గోవిందరాజులు, అధికారులు అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. వీరిలో కామేష్, గుణశేఖర్ (మున్నా) మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. పెనమలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లోపలి పేజీలో..

ఇళ్లకు నీటి మీటర్లు వద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- విజయవాడలో ప్లకార్డులతో నిరసన

బిజెపిది మతోన్మాద విషం

- కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అజెండా అమలు
- కార్పొరేట్లకు ఊడిగం
- ఎఐకెఎస్ బహిరంగ సభలో పినరయి విజయన్

లోపలి పేజీలో..

ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

అశోక్ ధావలే, విజూ కృష్ణన్

- 21 మంది ఆఫీస్ బేరర్లు
- 77 మందితో సికెసి, 149 మందితో ఎఐకెసి



అశోక్ ధావలే

విజూ కృష్ణన్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కె వరదరాజన్ నగర్ (త్రిసూర్)

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ఎన్నికయ్యారు. మహాసభ చివరి రోజు శుక్రవారం ఆలిండియా కిసాన్ కౌన్సిల్ (ఎఐకెసి), సెంటర్ కిసాన్ కౌన్సిల్ (సికెసి), ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరిగింది. తొలుత అధ్యక్షుని ఎన్నిక జరిగింది. అనంతరం 149 మందితో ఎఐకెసి, 77 మందితో సికెసి, 21 మంది ఆఫీస్ బేరర్లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

ఆంధ్రప్రదేశ్ నుంచి సికెసి సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డి, వి కృష్ణయ్య, ఎఐకెసి సభ్యులుగా ఎం సూర్యనారాయణ, ఎం హరిబాబు (కౌలు రైతుల సంఘం) ఎన్నికయ్యారు. అంతకుముందు కార్యదర్శి నివేదికపై నాలుగు రోజులుగా ప్రతినిధుల చర్చల్లో వెల్లడైన అభిప్రాయాలు, సందేహాలపై ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా సమాధానం చెప్పారు. అనంతరం కార్యదర్శి నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం అర్హతల కమిటీ వివరాలను పవిత్రోకార్, ఆర్థిక వివరాలను పి కృష్ణ ప్రసాద్ మహాసభ ముందుంచారు. మహాసభలో ఈ నాలుగు రోజుల్లో మొత్తం 16 తీర్మానాలు ప్రతిపాదించగా, కొన్నింటిని ఆమోదించారు. మిగతా తీర్మానాలకు తుది రూపం ఇచ్చేందుకు నూతన ఆఫీస్ బేరర్ల కమిటీకి అధికారం ఇస్తూ మహాసభ తీర్మానించింది. పంటలవారీగా అనుబంధ ఫెడరేషన్ల మిగతా 5లో

ఇక సిబిఎస్ఇ సిలబస్

- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- ఉపాధ్యాయ సంఘాల చర్చల్లో మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే విద్యాసంవత్సరం నుంచి అన్ని తరగతుల విద్యార్థులకు సిబిఎస్ఇ సిలబస్ అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. సిబిఎస్ఇ సిలబస్ అమలు, ట్యాబ్‌ల పంపిణీ, ఉపాధ్యాయ బదిలీల అంశంపై ఉపాధ్యాయ సంఘాలతో మంత్రి బొత్స పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్‌తో కలిసి సమగ్ర శిక్షా కార్యాలయంలో శుక్రవారం చర్చలు జరిపారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్‌సిఇఆర్‌టి ద్వారా రాష్ట్ర సిలబస్‌ను బోధిస్తున్నామని తెలిపారు. ఎన్‌సిఇఆర్‌టితో కలిసి అన్ని తరగతులకు సిబిఎస్ఇ సిలబస్ అమలు చేస్తామన్నారు. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి భవిష్యత్‌లో కలిసి పనిచేస్తాయని చెప్పారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. మరోసారి ఈ అంశంపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తామని వెల్లడించారు. 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 21 నుంచి బైజూస్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ట్యాబ్‌లపై టీచర్లకు శిక్షణా ఇస్తామన్నారు. ఉపాధ్యాయ బదిలీలపై ఉపాధ్యాయ సంఘాలు కొన్ని ప్రతిపాదనలు తమ ముందు ఉంచాయని, వీటిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బదిలీల దరఖాస్తును రెండు రోజులు పొడిగిస్తామని చెప్పారు. బదిలీల్లో ప్రలోభాలు ఉండవని, పారదర్శకంగా జరుపుతామని చెప్పిన మంత్రి సిఫార్సు బదిలీల వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రెండు లక్షల మంది ఉపాధ్యాయులు బదిలీ అవుతున్నారని, 141 మంది సిఫార్సు బదిలీలు చేయడం వల్ల నష్టం ఉండదని మీడియాపై మంత్రి చిందులు తొక్కారు. ఈ సమావేశంలో ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్టియు అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి హృదయరాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

సిబిఎస్ఇ పేరుతో చరిత్ర వక్రీకరించొద్దు: యుటిఎఫ్

సిబిఎస్ఇ సిలబస్ పేరుతో చరిత్ర వక్రీకరించొద్దని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మీడియాతో చెప్పారు. 7వ తరగతి వరకు సోషల్ సబ్జెక్టు రాష్ట్ర సిలబస్‌లో ఉంటుందని అధికారులు చెప్పారని తెలిపారు. 8, 9, 10 తరగతులకు సోషల్ సబ్జెక్టు దేశవ్యాప్తంగా ఉండే సిలబస్‌ను అమలు చేస్తామని చెప్పారని వివరించారు. సిబిఎస్ఇపై సమగ్ర చర్చ జరగకుండా మార్పులు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఉన్న భౌతిక పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగ అభిప్రాయాలు ఉండాలని మిగతా 2లో

ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

విపి సాను, మయూక్ బిశ్వాస్

విపి సాను

మయూక్ బిశ్వాస్

- ఉపాధ్యక్షులుగా అశోక్ శ్రీ
- 83 మందితో కేంద్ర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎస్‌ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విపి సాను (కేరళ), మయూక్ బిశ్వాస్ (ప.బెంగాల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్‌ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభ చివరిరోజు శుక్రవారం కేంద్ర కమిటీ ఎన్నిక జరిగింది. 23 రాష్ట్రాల నుంచి హాజరైన 697 మంది ప్రతినిధులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితోపాటు 19 మంది కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మొత్తం 83 మందితో కేంద్ర కమిటీ ఎన్నికైంది. జాతీయ ఉపాధ్యక్షులుగా నితిష్ నారాయణన్, ప్రతీకూర్ రహమాన్, టి నాగరాజు, అశోక్, సంగితాదాస్, కె అనుశ్రీ, సహాయ కార్యదర్శులుగా దినిత్ డెంటా, దిప్సితా ధర్, శ్రీజన్ భట్టాచార్య, పిఎం అర్షో, సందిపన్ దేవ్, ఆదర్శ్ ఎన్నికయ్యారు. కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా నిరుపన్, సుభాష్‌జక్కర్, అమిత్ ఠాగూర్, ఐషీ ఘోష్‌లను సభ ఎన్నుకుంది. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీ సభ్యులుగా ఆర్‌ఎల్ మూర్తి, ఎం పూజ, మమత, కె శివదుర్గారావు (హెచ్‌సియు), ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రసన్నకుమార్, బి నాగూర్, పావని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రసన్న

అశోక్

పావని

నాగూర్

జోడో యాత్ర - 100 రోజులు

- రాహుల్‌తో పాదయాత్రలో పాల్గొన్న హిమాచల్ సిఎం సుఖ్విందర్ సింగ్ సుఖు

లోపలి పేజీలో..

కామాంధుడికి జీవిత ఖైదు

- మరణించే వరకూ శిక్ష విధించిన గుంటూరు పోక్సో కోర్టు
- కూతురిపై అఘాయిత్యం, ఆత్మహత్యకు ప్రేరణ

లోపలి పేజీలో..

మూడోబ్లాక్‌లో కార్యాలయాలను పరిశీలిస్తున్న సిఎస్ జవహర్‌రెడ్డి

సచివాలయంలో సిఎస్ ఆకస్మిక తనిఖీ

ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత మూడోబ్లాక్‌లో సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఫైళ్లు పెద్దమొత్తంలో గుట్టలుగా ఉండటాన్ని గమనించి, క్లియర్ చేయడంతోపాటు వెంటనే రికార్డు రూముకు తరలించాలని ఆదేశించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు, వారి పనులపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఎన్ని ఫైళ్లు వస్తున్నాయి ఎన్ని పరిశీలిస్తున్నారు, ఎన్ని డిస్పోజ్ చేస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. పూర్తి వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగుల గ్రంథాలయం, క్యాంటీన్, డిస్పెన్సరీ, ఉద్యోగుల పిల్లల ప్లే స్కూలు, ఎస్‌బిఐ బ్రాంచిలను పరిశీలించారు. గ్రంథాలయానికి ఎంతమంది వస్తున్నారనే అంశాన్ని లైబ్రేరియన్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు భద్రపరిచే ర్యాక్‌లనూ తనిఖీ చేశారు.

ఎయిడెడ్, గ్రంథాలయ సిబ్బంది

రిటైర్మెంట్ వయసు 62కు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఎయిడెడ్ సిబ్బంది రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం పాఠశాల విద్యాశాఖముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉత్తర్వులు జారీచేశారు. అలాగే గ్రంథాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి 62 ఏళ్ల వరకూ రిటైర్మెంట్ వయసు పొడిగించారు.

హైకోర్టుకు డిఎఫ్ఒ హాజరు

ప్రజాశక్తి-అమరావతి

కోర్టులను బేఖాతరు చేస్తూ రొయ్యల చెరువులను ధ్వంసం చేశారనే కోర్టుధిక్కార కేసులో నెల్లూరు జిల్లా అటవీ అధికారి (గత) మంగమ్మ, రేంజ్ అధికారి మారుతి ప్రసాద్ వ్యక్తిగతంగా హైకోర్టుకు హాజరయ్యారు. కోర్టు ఉత్తర్వులు ఉండగా రొయ్యల చెరువులను ఎలా ధ్వంసం చేస్తారంటూ వారిపై హైకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. కోర్టులో ఏం జరుగుతోందో మీకు తెలియదా అని నిలదీసింది చెరువులు ధ్వంసం చేసే సమయానికి కోర్టు ఉత్తర్వుల గురించి డిఎఫ్ఒ, రేంజ్ ఆఫీసర్లకు తెలియదని వారి తరపున గవర్నమెంట్ స్పెషల్ ప్లీడర్ కాసా జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. కావాలని కోర్టు ఆదేశాలను వారు ఉల్లంఘించలేదని తెలిపారు. ఈ వివరాలను జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు నమోదు చేసుకుని తదుపరి విచారణకు వారు వ్యక్తిగతంగా హాజరుకానక్కల్లేదని చెప్పారు. విచారణను ఈ నెల 23కి వాయిదా వేశారు. కోడూరు గ్రామంలోని సర్వే నెంబర్ 1505లోని 20 ఎకరాల రొయ్యల చెరువును ధ్వంసం చేసేందుకు అటవీ రేంజ్ అధికారి ఇచ్చిన నోటీసును సవాలు చేస్తూ వీరబోయిన గంగాధర్ 2019లో హైకోర్టులో సవాల్‌చేశారు. చట్ట ప్రకారం నోటీసు జారీ చేసే అధికారం డిఎఫ్ఒకు మాత్రమే ఉందని, రేంజ్ అధికారి ఇచ్చే నోటీసు చెల్లదని అప్పుడే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించారని, అప్పటి డిఎఫ్ఒ మంగమ్మ, రేంజ్ అధికారి మారుతి ప్రసాద్ తన రొయ్యల చెరువును ధ్వంసం చేశారంటూ గంగాధర్ కోర్టు ధిక్కారణ కేసు దాఖలు చేశారు. ఈ కేసులో గత ఉత్తర్వులకు అనుగుణంగా ఇద్దరు అటవీ అధికారులు విచారణకు వ్యక్తిగతంగా హాజరయ్యారు.

రాష్ట్రంలో ముందస్తు ఆలోచన లేదు

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలంటూ ఊహాగానాలు చేస్తున్నారని, అలాంటి ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం సమీక్ష సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేలంతా ప్రతి ఇంటికీ తిరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్యేల పనితీరు బాగుంటే అది సర్వేల్లో ప్రతిబింబిస్తుందని చెప్పారు. సర్వేను శాస్త్రీయ పద్ధతిలో సిఎం ఫాలో అవుతున్నారని, రాష్ట్రంలో అన్ని సీట్లు గెలిచేలా మైక్రో లెవెల్‌లో ప్రణాళికలు తయారు చేశారని అన్నారు. ముందస్తు ఎన్నికల అంశంపై సమీక్షలో చర్చే జరగలేదన్నారు.

మార్గదర్శిలో సోదాలపై స్టే

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మార్గదర్శి చిట్‌ఫండ్ ఆఫీసుల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసుల సోదాలు నిర్వహించడంపై తెలంగాణ హైకోర్టు శుక్రవారం స్టే విధించింది. ఈ నెల 23వ తేదీన తిరిగి విచారిస్తామనీ, అప్పటి వరకు స్టే ఉత్తర్వులు అమల్లో ఉండాలని న్యాయమూర్తి జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సోదాలు నిర్వహించాలన్న ఎపి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులను సవాల్ చేస్తూ మార్గదర్శి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది.

జీతాలు బకాయి పెడితే ఎలా?

- ఎపి ఎన్‌జిఓ నేత బండి శ్రీనివాసరావు
- సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు పెండింగ్ పెడితే ఎలాగని, ప్రభుత్వం వచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయిందని ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాంధీనగర్లోని ఎపి ఎన్‌జిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదోగులకు జీతాలు ఇచ్చిన తరువాతే ఆలిండియా క్యాడర్ అధికారులకు ఇస్తామని ప్రభుత్వం మాట ఇచ్చిందని, ఆచరణలో అమలు జరగడం లేదని తెలిపారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం లేదని చెప్పారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ 62 ఏళ్ల రిటైర్మెంట్‌ను అమలు చేయాలని కోరారు. ఎపి ఎన్‌జిఒ సంఘాన్ని బలోపేతం చేసుకునే దిశగా చట్ట ప్రకారం నిర్వహించాల్సిన ఎన్నికలను జనవరి 31న నిర్వహిస్తామని, అదేరోజు ఫలితాలు ఉంటాయని చెప్పారు. విలేకరుల సమావేశంలో నాయకులు సాగర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

జెఎసి ఛైర్మన్ దయామణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని ఎపి ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయీస్ జెఎసి ఛైర్మన్ దయామణి కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ప్రతి నెలా ఒకటోతేదీన వేతనాలు చెల్లించేవారని, 16వ తేదీ వచ్చినా ఈ నెల చెల్లించలేదని తెలిపారు. దీనివల్ల కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, క్లాస్ ఫోర్, కంటింజెన్సీ వర్కర్ల కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని పేర్కొన్నారు. మూడు పూటలా ఎఫ్‌ఆర్‌ఎస్ వేయాలని చెప్పే అధికారులు ఉద్యోగులు ఒక్కపూటయినా తిండి తినే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో వేతనాలిస్తామని కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ తెలిపారని, వారం రోజులు అవుతున్నా ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. వెంటనే వేతనాలు చెల్లించడంతోపాటు, పెంపు ఉత్తర్వులు కూడా ఇవ్వాలని కోరారు.

ఆర్‌టిసి ప్రైవేటీకరణకు కుట్ర

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్
- సమస్యల పరిష్కారానికి 23న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు : లక్ష్మయ్య
- ముగిసిన ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న గఫూర్

ప్రజాశక్తి-నెల్లూరు

ఆర్‌టిసి సంస్థను ప్రైవేటీకరించేదుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, దీనిని కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్ కోరారు. నెల్లూరులోని జెట్టిశేషారెడ్డి భవన్ (జక్కావెంకయ్యనగర్) రెండు రోజుల పాటు జరిగిన ఎస్‌డబ్ల్యుఎఫ్ 12వ రాష్ట్ర మహాసభ శుక్రవారంతో ముగిసింది. మహాసభలో పాల్గొన్న గఫూర్ మాట్లాడుతూ.. ఐక్య పోరాటాలతోనే కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఏ సంఘానికి చెందిన కార్మికులైన న్యాయం కోసం పోరాటం చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అవుట్‌సోర్సింగ్ విధానంలో ఆర్‌టిసిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. వారితో యాజమాన్యం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్‌టిసి డిపోల్లో ఎస్‌డబ్ల్యుఎఫ్ విస్తరించే విధంగా నూతన కమిటీ కృషి చేయాలన్నారు. ఈ మహాసభలో రానున్న రెండు సంవత్సరాలకు కర్తవ్యాలను నిర్దేశించుకొని, కార్మిక, ఉద్యోగ హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాలని సూచించారు. కార్మిక ప్రయోజనాలు, సంస్థ పరిరక్షణే ధ్యేయంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు.ఎమ్మెల్సీ షేక్ సాబ్‌జాన్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదు ఆర్‌టిసి కార్మికుల కష్టాలు తప్ప అని అన్నారు. ఉద్యమాలకు ఆర్‌టిసి నెలవుగా ఉండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2004లో ఆర్‌టిసి కార్మికులు 24 రోజుల సమ్మె చేసి తమ సమస్యలను పరిష్కరించుకున్నారని తెలిపారు. పోరాడే హక్కు ఉంటేనే కార్మికులు ఏదైనా సాధించుకోగలరని తెలిపారు. కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా ఐక్య పోరాటాలు చేస్తే ఎంతటి సమస్యనైనా సులువుగా సాధించుకోగలమన్నారు. అటువంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈ మహాసభ మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ.. అందరి ఏకాభిప్రాయంతో ఏర్పడిన నూతన కమిటీ పిలుపు మేరకు ఈ నెల 23న ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంస్థ పరిరక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసి డిపోల ఎదుట ఒక్కరోజు నిరసన, ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మొత్తం 18 తీర్మానాలను ఆమోదించారు.వాటిలో లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి, ఆర్‌టిసిలో పనిచేస్తూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని, ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని, సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కనీస వసతులు కల్పించాలని, అద్దెబస్సులు రద్దు చేసి వాటి స్థానంలో ఆర్‌టిసి బస్సులు నడపాలని ఇలా18 తీర్మానాలు ప్రవేశపెట్టారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా సుందరయ్య, అయ్యప్పరెడ్డి

- 21 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నిక

సిహెచ్. సుందరయ్య

ఎం. అయ్యప్పరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు

ఎస్‌డబ్ల్యుఎఫ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్. సుందరయ్య, ఎం. అయ్యప్పరెడ్డి ఎన్నికయ్యారు. రెండు రోజుల పాటు నెల్లూరులోని జెట్టిశేషారెడ్డి భవన్‌లో జరిగిన 12వ రాష్ట్ర మహాసభ సందర్భంగా చివరిరోజు నూతన కమిటీ ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా షేక్ జిలానీబాషా, కోశాధికారిగా జె.దివాకర్, ఉప ప్రధాన కార్యదర్శిగా కట్టా సుబ్రహ్మణ్యం, ప్రచారకార్యదర్శిగా టిపిఆర్‌దొర, ఉపాధ్యక్షులుగా కె.పరుశురాం, ఎన్.రాజశేఖర్, వి.కృష్ణారావు, పి.వి.రామయ్య, జి.సుజాత, తిరుపతిరెడ్డి, రవిశంకర్‌ను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా హరిప్రసాద్, ఎం.అరుణకుమారి, ఎం.చిన్నప్పడు, సీతాలక్ష్మి, వి.రాములు ఎన్నికయ్యారు. మొత్తం 21 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నికైంది.

ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారిగా అశోక్‌బాబు

- పలువురి అభినందనలు
- క్యూబా తరహాలో వైద్యసేవలు : జూపూడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారిగా డాక్టర్ యాదల అశోక్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. సామాజిక న్యాయం సలహాదారు జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ క్యూబా తరహాలో రాష్ట్రంలో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. యుఎన్ఓ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా క్యూబా ఆరోగ్య రంగాన్ని అభినందిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా రాష్ట్ర ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారులు చల్లా మధుసూదనరెడ్డి, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ తదితరులు అశోక్‌బాబును అభినందించారు.

ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అశోక్‌బాబు

మామ, భర్తలే కడతేర్చారు

- వీడిన తోడికోడళ్ల హత్య మిస్టరీ

నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఐద్వా ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్, కలెక్టరేట్

సంతానం లేదని తోడికోడళ్లను మామ, వారి భర్తలే కడతేర్చారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో అనుమానాస్పద స్థితిలో తోడికోడళ్ల మృతి చెందిన మిస్టరీని పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను జిల్లా అడిషనల్ ఎస్‌పి శుక్రవారం మీడియాకు తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు కురువ వీధికి చెందిన కురువ పెద్దగోవర్ధన్ అలియాస్ గోగన్నకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. పెద్ద కొడుకు పెద్ద రామగోవిందుకు ఐదేళ్ల క్రితం కర్నూలు జిల్లా గూడూరు మండలం బూడిదపాడుకు చెందిన రామేశ్వరితో వివాహమైంది. చిన్న కుమారుడు చిన్న రామగోవిందుకు రెండేళ్ల క్రితం లక్ష్మీపురానికి చెందిన రేణుకతో వివాహమైంది. వీరివురికి సంతానం లేరు. గతంలో జరిగిన వివాదాల వల్ల కోడళ్లు ఇద్దరూ నాటుమందు పెట్టి హతమార్చాలనే పథకం వేశారని గోగన్నకు అనుమానం ఏర్పడింది. దీనికి తోడు వారసులు లేకపోవడంతో భవిష్యత్తులో ఆస్తితగాదాలు వస్తాయని.. కోడళ్లు ఇద్దరిని చంపేసి...కుమారులకు మళ్లీ పెళ్లి చేయాలని గోవింద్ పథకం రచించాడు. ఇందుకు తన ఇద్దరు కుమారులను ఒప్పించాడు. పథకం ప్రకారం ఈ నెల 14న ఇద్దరు తోడికోడళ్లను బైకుపై ఎక్కించుకుని నన్నూరు నుంచి తడకనపల్లెకు వెళ్లే దారిలో ఉన్న తమ కంది పొలం వద్ద పెద్దకుమారుడు వదిలాడు. ఆ పొలం సమీపంలోకి గోవర్ధన్, చిన్న రామగోవింద్ చేరుకున్నారు. కుమారులిద్దరూ పొలానికి అటువైపు, ఇటువైపు కాపలా ఉండగా తన వెంట తెచ్చుకున్న వేపకర్రతో కోడళ్ల ఇద్దరి ముఖం,తలపై గోవర్ధన్ దాడి చేశాడు. దీంతో వారు అక్కడికక్కడే మరణించారు. హత్య అనంతరం పరారవుతున్న సమయంలో కాలి చెప్పు అక్కడే పడిపోయింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. తండ్రి, కొడుకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు వినియోగించిన కర్రను, చెప్పును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురితో సహా నాటువైద్యురాలిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితులను శిక్షించాలని ఐద్వా ధర్నా

నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఐద్వా నాయకులు ధర్నా చేశారు. పిల్లలు పుట్టలేదనే కారణం, నాటుమందు పెట్టారన్న అనుమానంతో తోడికోడళ్లను కిరాతకంగా చంపడం దుర్మార్గమన్నారు. ధర్నాలో ఐద్వా కర్నూలు జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, నగర కార్యదర్శి బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఐఐపిఇ నిర్మాణాలకు తొలగిన అడ్డంకులు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ జిల్లా, సబ్బవరం మండలం, వంగలిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపిఇ) శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ప్రభుత్వం హైకోర్టులో జమ చేసిన రూ.6 కోట్ల నుంచి 29 మంది పిటిషనర్లు రూ.2.98 కోట్లను విత్ డ్రా చేసుకోవచ్చునని చెప్పింది. డబ్బు తీసుకున్న పిటిషనర్లు తర్వాత ఐఐపిఇ నిర్మాణానికి, భూసేకరణకు ఇబ్బందులు కలిగించరాదని చెప్పింది. ఈ మేరకు 29 మంది రైతులకు న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ తాళ్లప్రగఢ మల్లికార్జునరావు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చర్యల ఫలితంగా ఐఐపిఇ నిర్మాణాలు వేగవంతం అవుతాయని వ్యాఖ్యానించింది. 20 ఎకరాల భూమి వివాదం కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ వ్యవహారం హైకోర్టుకు వచ్చాక ప్రభుత్వం డివిజన్ బెంచ్ ఉత్తర్వులకు అనుగుణంగా రూ.6 కోట్లను హైకోర్టులో జమ చేసింది. నిర్మాణ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఐఐపిఇ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్ విచారణ సందర్భంగా 29 మంది రైతులు తాము డబ్బు తీసుకుంటామని, ఐఐపిఇ నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు కలిగించబోమని హామీ ఇచ్చారు. దీంతో రూ.6 కోట్లలో రూ.2.98 కోట్లను విత్‌డ్రా చేసుకునేందుకు 29 మంది రైతులకు హైకోర్టు అనుమతిచ్చింది. ఐఐపిఇ అప్పీల్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

ఇక సిబిఎస్ఇ సిలబస్

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. చరిత్రను వక్రీకరించే విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని, దీనిని రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం సరికాదన్నారు. సిబిఎస్ఇపై సమగ్ర చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌ల్లో బైజూస్ సిలబస్‌పై తాము అధికారులను వివరణ అడిగామని సమాధానం చెప్పకుండా దాటవేశారని చెప్పారు. బైజూస్ ట్యూషన్లు చెప్పుకునే సంస్థ అని, పాఠశాలల్లో ఎక్కడా కూడా బోధన చేయలేదని తెలిపారు. ఇది ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. బైజూస్ కంటెంట్‌కు, ఉపాధ్యాయులు బోధించే కంటెంట్‌కు తేడా ఉంటే విద్యార్థులు గందరగోళానికి గురవుతారని తెలిపారు. భవిష్యత్తులో బైజూస్ వల్ల ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు. 2021లో బదిలీ అయిన ఉపాధ్యాయులు మ్యాపింగ్, రేషనలైజేషన్ వల్ల మరలా బదిలీ అవుతున్నారని తెలిపారు. ఇ-ఉపాధ్యాయులకు పాయింట్లు ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. పాత స్టేషన్ పాయింట్లను కూడా ఇవ్వాలని కోరామని, రాష్ట్రప్రభుత్వం వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.

కామాంధుడికి జీవిత ఖైదు

- మరణించే వరకూ శిక్ష విధించిన కోర్టు
- కూతురిపై అఘాయిత్యం, ఆత్మహత్యకు ప్రేరణ

ప్రజాశక్తి - గుంటూరు లీగల్ (గుంటూరు జిల్లా)

కూతురిని గర్భవతి చేసి, ఆమెను ఆత్మహత్యకు పురిగొల్పిన కసాయి తండ్రికి కోర్టు జీవిత ఖైదీ విధించింది. గుంటూరుకు చెందిన నాగరాజు దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహమవ్వడంతో ఆమె అత్తగారి ఇంట్లో ఉంటోంది. 2016లో చిన్న కుమార్తెకు తల్లిదండ్రులు పెళ్లి చేశారు. కొనాళ్ళ తర్వాత ఆమె తన భర్తతో కలిసి అమ్మగారి ఇంటికి వచ్చింది. వ్యసనపరుడైన నాగరాజు చిన్న కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనుమానం వచ్చి ప్రశ్నించిన తన భార్యనూ బెదిరించాడు. మూడు నెలలపాటు లైంగిక దాడికి పాల్పడడంతో ఆమె అస్వస్థతకు గురయ్యారు. ఆస్పత్రికి తీసుకెళ్లగా గర్భవతి అని వైద్యులు నిర్ధారించారు. దీంతో తాను చేసిన తప్పు బయటపడుతుందని భావించిన నాగరాజు తన కుమార్తెను ఆత్మహత్యకు ప్రేరేపించాడు. తండ్రి వేధింపులను భరించలేని ఆమె 2017 మార్చి 23న ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మానసిక వేదనతో తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు నాగరాజు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు తొలుత మృతురాలి భర్తను అనుమానించారు. అసలు కాపురం చేయకుండానే ఆమె గర్భవతి ఎలాగైందని మృతురాలి భర్త తరపు బంధువులు ప్రశ్నించారు. దీంతో పోలీసులు ఈ కేసును మరో కోణంలో దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం సమయంలో మృతురాలి గర్భంలోని పిండం నుంచి డిఎన్ఎను సేకరించారు. మృతురాలి తండ్రి నాగరాజు డిఎన్ఎనూ సేకరించి పరీక్షించారు.

ఇద్దరి డిఎన్ఎలు సరిపోవడంతో నాగరాజును అరెస్టు చేశారు. కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేయడం, నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. మరణించే వరకూ నిందితుడికి జైలు శిక్షణ, రూ.రెండు వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు తీర్పునిచ్చారు. నష్టపరిహారం కింద రూ.75 వేలు చొప్పున మృతురాలి భర్త, ఆమె తల్లికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు ఎ'లా'నో తేల్చుతాం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘం (ఎపిహెచ్‌సిఎఎ) ఎన్నికలను ఏ బైలా ప్రకారం నిర్వహించాలో తాము ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. రాష్ట్ర బార్ కౌన్సిల్ నిర్దేశించిన బై లాస్ ప్రకారం నిర్వహించాలో లేక సంఘం పాత బైలాస్ ప్రకారం నిర్వహించాలో తేల్చుతామని చెప్పింది. వీటికి చెందిన వివరాలను తమకు అందజేయాలని చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ నైనాల జయసూర్య ధర్మాసనం ఇరుపక్షాలను ఆదేశించింది. సంఘం దాఖలు చేసిన అప్పీళ్లపై బెంచ్ విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

నిరుద్యోగుల పోరాటాలకు అండగా నిలవండి

- డివైఎఫ్ఐ రాష్ట్ర వర్క్‌షాప్‌లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని, నిరుద్యోగ సమస్యలపై డివైఎఫ్ఐ పోరాడుతూ వారికి అండగా నిలవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. మంగళగిరిలోని వడ్డేశ్వరంలో శుక్రవారం నిర్వహించిన డివైఎఫ్ఐ రాష్ట్ర వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పుడు ఉద్యోగ నియామకాలనే అటకెక్కించిందని అన్నారు. ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లను కూడా గందరగోళంగా మార్చిందని అన్నారు. పోలీసు, ఎస్ఐ అభ్యర్థుల వయోపరిమితి ఐదేళ్లకు పెంచాలన్న డివైఎఫ్ఐ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సరైందికాదన్నారు. ఈ నోటిఫికేషన్‌లో ఫైర్, జైలు వార్డెన్ పోస్టుల ప్రస్తావనే లేదన్నారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత పోలీస్ నోటిఫికేషన్ విడుదల చేసినందున వయోపరిమితి పెంచాలన్నారు. ఈ నోటిఫికేషన్‌ను సవరణ చేయకపోతే చాలామంది నిరుద్యోగులు అనర్హులుగా మారుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచనచేసి కానిస్టేబుల్ వయోపరిమితిని ఐదేళ్లకు పెంచడంతోపాటు సిలబస్‌కు తగ్గట్టు ప్రిపేర్ అయ్యేందుకు పరీక్షకు 90 రోజుల కాలపరిమితిని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై రాము, జి రామన్న, రాష్ట్ర నాయకులు ఎన్ నాగేశ్వరరావు, ఎంవి.రమణ, వి శివకుమార్, కె బాబు, వై నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్ష ప్రకటన ఆక్షేపణీయం

- ఎఆర్‌ఆర్ విచారణపై సిపిఎం నేత సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎఆర్‌ఆర్‌పై బహిరంగ విచారణ లేకుండా ఆన్‌లైన్‌లోనే అభిప్రాయాలు తెలపాలని ఎపిఇఆర్‌సి ఏకపక్షంగా ప్రకటన చేయటం ఆక్షేపణీయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తెలిపారు. గత సమావేశంలో బహిరంగ విచారణ జరపాలని సిపిఎం తరపున కోరామని పేర్కొన్నారు. జరుపుతామని ఇఆర్‌సి హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పి నిబంధనలు విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. విద్యుత్ భారాలపై ప్రజల నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపడి ప్రభుత్వం బహిరంగ విచారణకు సిద్ధం కావడం లేదా అని ప్రశ్నించారు. బహిరంగ విచారణ ప్రభుత్వ, ఇఆర్‌సి దయాదాక్షిణ్యం కాదని, ప్రజల, వినియోగదారుల హక్కని పేర్కొన్నారు. ఇఆర్‌సి కార్యాలయాన్ని హైదరాబాద్‌లోనే ఎందుకు కొనసాగిస్తున్నారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే కార్యాలయాన్ని రాష్ట్రానికి తరలించి బహిరంగ విచారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్ని జిల్లాల్లో బహిరంగ విచారణ జరపాలి పయ్యావుల కేశవ్

విద్యుత్ నియంత్రణ మండలి వీడియో కాన్ఫరెన్సు ద్వారా విచారణ చేపట్టాలని నిర్ణయించడం అప్రజాస్వామికమని, విద్యుత్ నియంత్రణ చట్టం స్ఫూర్తికి విరుద్ధమని టిడిపి ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) ఛైర్మన్ పయ్యావుల కేశవ్ తెలిపారు. ఈ మేరకు ఎపిఇఆర్‌సి ఛైర్మన్ సివి నాగార్జున రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు. బహిరంగ విచారణ అన్ని జిల్లాల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. మేజిస్ట్రేట్ నుంచి సుప్రీంకోర్టు వరకూ అన్ని విచారణలు బహిరంగంగా జరుగుతున్నాయని, సుప్రీంకోర్టు విచారణ ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న సమయంలో ఎపిఇఆర్‌సి వీడియో కాన్ఫరెన్స్‌కు పరిమితం కావడం వినియోగదారుల ప్రయోజనాలకు గండికొట్టడమేనని విమర్శించారు. ఇఆర్‌సి కార్యాలయాన్ని వెంటనే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తరలించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వినియోగదారులపై భారాలు మోపేందుకు ఇఆర్‌సి అనుమతించొద్దని కోరారు.

టిటిడి ఇఒకు ఊరట

- జైలు శిక్ష తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ధిక్కార వ్యవహారంలో తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణాధికారి ఎవి ధర్మారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. కోర్టు ధిక్కార కేసులో సింగిల్ జడ్జి విధించిన నెల రోజుల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధింపు అమలును నిలిపివేస్తూ స్టే ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సిహెచ్ ప్రవీణ్‌కుమార్, జస్టిస్ వి.రాధాకృష్ణ కృపాసాగర్‌ల డివిజన్ బెంచ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను ఫిబ్రవరి 13కి వాయిదా వేసింది. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్‌లో ప్రోగాం అసిస్టెంట్లుగా చేస్తున్న ముగ్గురి సర్వీసులను క్రమబద్ధీకరించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై రెండు రోజుల క్రితమే డివిజన్ బెంచ్ స్టే విధించింది.

'ఉక్కు' పరిరక్షణకు ఐక్య పోరాటాలు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఐక్య పోరాటాలతో అడ్డుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 673వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ డబ్ల్యుఆర్ఎం - 1, 2 విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు వై.మస్తానప్ప, పరంధామయ్య, మురళీకృష్ణ, గుమ్మడి నరేంద్ర మాట్లాడారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం అత్యంత దుర్మార్గమైనదని అన్నారు. ప్లాంట్ ప్రయివేటుపరమైతే రాష్ట్రం, విశాఖ అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని నాశనం చేసే విధానాల వల్ల నిరుద్యోగం పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని తరగతుల వారూ, రాజకీయ పార్టీలూ ఒక్కతాటిపైకి వచ్చి మోడీ సర్కారుపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు మురళి, బాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

తగలబడుతున్న కారు

మంటల్లో మాచర్ల

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు ఒక్కసారిగా రెచ్చిపోయారు.సొసైటీ కాలనీలో ఉన్న టిడిపి కార్యాలయం వైపునకు దూసుకెళ్లి దానిని తగులబెట్టారు. అక్కడి నుండి రింగురోడ్డు సెంటర్‌లో టిడిపి నాయకులు నివాసముండే పావని అపార్ట్‌మెంటుకు చేరుకున్నారు. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోని వాహనాలను ధ్వంసం చేశారు. అదే అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న టిడిపి నేతలు రాజబోయిన మధు, ఎర్రం పోలురెడ్డి ఇళ్లలోకి ప్రవేశించి వస్తువులను ధ్వంసం చేశారు.

గుంటూరు డిఐజికి చంద్రబాబు ఫోన్

మాచర ఘటనకు బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. గుంటూరు డిఐజికి ఆయన ఫోన్ చేశారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే పోలీసులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వైసిపి గూండాలకు పోలీసులు కుమ్మక్కాయడం దారుణమని, వారికి సహకరించిన పోలీస్ సిబ్బంది, అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

టిడిపి శ్రేణులపై వైసిపి గూండాలు దాడి చేశారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నేతల ఇళ్లు, పార్టీ కార్యాలయాలకు నిప్పుపెట్టిన ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దిగజారిన శాంతి భద్రతల పరిస్థితికి ఇది అద్దం పడుతుందని, ఇలాంటి చర్యలకు వైసిపి నేతలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. దాడి ఘటనను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మాజీ మంత్రులు నక్కా ఆనంద్ బాబు, కెఎస్ జవహర్, కొల్లు రవీంద్ర వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి చెందిన సంఘటన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కామక్కపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు (49) ప్రతిరోజు మాదిరిగానే తన పంటకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లారు. రాత్రి ఇంటికి రాకపోవడంతో పొలం వద్దనే నిద్రించారని కుటుంబ సభ్యులు భావించారు. శుక్రవారం ఉదయం రామాంజినేయులు భార్య మహాలక్ష్మి పొలం వద్దకు వెళ్లి చూడగా భర్త నిర్జీవంగా పడి ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా అప్పటికే రామాంజినేయులు మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని శరీరంపై ఎలాంటి రక్తపు గాయాలూ కనిపించకపోవడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్లకు నీటి మీటర్లు వద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- విజయవాడలో ప్లకార్డులతో నిరసన

విజయవాడ కృష్ణలంకలో ధర్నా చేస్తున్న బాబూరావు, కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ

నీటి మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన విజయవాడలోని కృష్ణలంక 21వ డివిజన్‌లో శుక్రవారం ధర్నా చేశారు. ప్లకార్డులు చేతబూని మీటర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంటింటికీ తిరిగి నీటి మీటర్ల ప్రమాదాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ.. పట్టణ సంస్కరణల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌర సదుపాయాలను వ్యాపార సరుకులుగా మారుస్తున్నాయని విమర్శించారు. మంచినీటి సరఫరా మొత్తాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే రహస్య ఎజెండాను అమలు చేస్తున్నాయన్నారు. వాణిజ్య సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు ఉన్న నీటి మీటర్లను వ్యక్తిగత గృహాలకు కూడా ఏర్పాటు చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. ప్రతి ఇంట్లో చుక్కచుక్కకూ లెక్కగట్టి ఛార్జీల వసూలుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నీటి వృధాను, లీకేజీలను అరికట్టడమనే సాకుతో మీటర్లు పెట్టడం మోసపూరితమన్నారు. విజయవాడ నగరంలో నీటి మీటర్ల ఏర్పాటు ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇప్పటికే పెట్టిన మీటర్లను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం, నగరపాలక సంస్థ ముందుకుసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలూ విజయవాడలో నీటిమీటర్లు పెట్టడానికి ప్రయత్నించగా, ప్రజలు ప్రతిఘటించారని గుర్తుచేశారు. ప్రజలు తిరస్కరించిన నీటి మీటర్లను వైసిపి ప్రభుత్వం మళ్లీ ముందుకు తీసుకురావడం సరికాదన్నారు. ధర్నాలో సిపిఎం జిల్లా, నగర నాయకులు పి.కష్ణ, కోరాడ రమణ, తాడి రమణ, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

విమాన ఇంధన తయారీపై పన్నులు తగ్గింపు

న్యూఢిల్లీ : విమానయాన కంపెనీలకు ఇంధన భారం తగ్గనుంది. దేశీయ రిఫైనరీలు, చమురు ఉత్పత్తి లాభాలపై విండ్‌ఫాల్ టాక్స్‌ను భారీగా తగ్గిస్తూ కేంద్రం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ఉత్పత్తి అయ్యే ముడి చమురుపై విండ్‌ఫాల్ ప్రాఫిట్ సెస్‌ను టన్నుకు రూ. 4,900 నుంచి రూ.1,700కు తగ్గించింది. అదే విధంగా ఏవియేషన్ టర్బైన్ ప్యూయల్ (ఎటిఎఫ్), డీజిల్ ఎగుమతులపై కూడా ఈ విండ్‌ఫాల్ టాక్స్‌కు కోత పెట్టింది. ఎటిఎఫ్‌పై విండ్‌ఫాల్ పన్నును మూడు రెట్లు తగ్గించి లీటరుకు రూ.5 నుండి రూ.1.5కు కోత పెట్టాగా.. డీజిల్ ఎగుమతిపై లీటర్‌కు సెస్‌ను రూ.8 నుండి రూ.5కు తగ్గించింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
సవరణ
ది. 05-12-2022 న ఈ దినపత్రికలో ప్రచురితమైన ఇ-వేలం అమ్మకం ప్రకటనలోని సీరియల్ నెం. 9: మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్ ప్రాపర్టీకి సంబంధించి ఆక్షన్‌ను నిలిపివేయడమైనది. మిగతా వివరములలో ఎలాంటి మార్పు లేదు. అధీకృత అధికారి

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నం. ET-SRDCM-E-BIKE-VZM, తేది. 13.12.2022
టెండరు టైటిల్ : విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద అన్ని రకాల ఎలక్ట్రికల్ / డీజిల్ / పెట్రోల్ బైకెలు / స్కూటర్లు, 3 వీలర్స్ & 4 వీలర్స్‌ల అద్దెల కొరకు ఇ-పార్కింగ్ జోన్
ప్రకటిత విలువ 01 సంవత్సరానికి : రూ. 1,68,889.00, బయానా (రూ): 10,200.00, టెండరు డాక్యుమెంట్ ధర (రూ.) : 2,360/-, పూర్తి చేయాల్సిన కాలం: 03 సంవత్సరాలు.
టెండరు ముగింపు తేది మరియు సమయం: 05.01.2023న 1100 గం.కు.
ఈ టెండరుపై మాన్యువల్ టెండర్లు అనుమతించబడవు, మరియు ఏదేని స్వీకరించబడినట్టి సదరు మాన్యువల్ ఆఫర్ పరిశీలించబడదు.
పై ఇ-టెండర్ల ఇ-టెండరు డాక్యుమెంట్లతో కలిపి పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభ్యమగును.
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ / వాల్తేరు
PR-810/N/22-23

ఉత్సవ విగ్రహాల్లా బిసి కార్పొరేషన్ చైర్మన్లు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో బిసి కార్పొరేషన్ చైర్మన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉత్సవ విగ్రహాల్లా చేశారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. రెండేళ్ల పదవీకాలంలో ఏ ఒక్కరికీ పైసా ప్రయోజనం చేయని విధంగా వ్యవస్థను నాశనం చేశారని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బిసి యువతకు స్వయం ఉపాధి కల్పించి, సొంత కాళ్లపై నిలబడేలా చేసే కార్పొరేషన్లకు రూపాయి కూడా బడ్జెట్ కేటాయించకుండా కాళ్లు విరిచేశారని మండిపడ్డారు. 56 మందిని చైర్మన్లుగా నియమించిన జగన్ వారికోసం ఎన్ని నిధులు కేటాయించారో చెప్పే సాహసం చేయగలరా అని ప్రశ్నించారు. బిసిలకు ఏం చేశారని ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలకు దిగుతున్నారని తెలిపారు. బిసి కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయించకపోగా 2018-19లో టిడిపి ప్రభుత్వం మంజూరుచేసిన రుణాలను రద్దు చేశారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం ఐదేళ్లకాలంలో ఆరువేల కోట్లు బడ్జెట్ ఖర్చు చేసిందని వివరించారు. బిసి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించినప్పుడే బిసిల స్వావలంభన సాధ్యమని టిడిపి నమ్మిందని, ఆచరించి అమలు చేసిందని పేర్కొన్నారు.

అమూల్ కోసమే సహకార డెయిరీల కబళింపు : నరేంద్ర

పారిశ్రామికవేత్తల మెడపై కత్తిపెట్టి వారి ఆస్తులను, సంస్థలను లాక్కుంటున్న జగన్, అమూల్ సంస్థ కోసం రాష్ట్ర సహకార డెయిరీలను కబళిస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, సంగం డెయిరీని హస్తగతం చేసుకోవడానికే తనపై తప్పుడు కేసులు పెట్టారని తెలిపారు. సొంత రాష్ట్రంలో సహకార డెయిరీలను మూసేస్తున్న జగన్ గుజరాత్ సంస్థ అమూల్‌పై ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. అమూల్ కోసం మూడువేల కోట్ల రూపాయలు వివిధ గ్రాంట్ల రూపంలో ప్రభుత్వం కేటాయిస్తోందని పేర్కొన్నారు. మూతపడిన చిత్తూరు డెయిరీని తెరిపిస్తామని ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. డెయిరీని తెరిపించకపోగా, దానికి చెందిన రూ.600 కోట్ల ఆస్తులను అమూల్‌కు కట్టబెట్టారని విమర్శించారు.

నిబంధనల ఉల్లంఘన

- ఐదో షెడ్యూల్ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు
- ఎర్రవరం ప్రాజెక్టు ప్రభావిత గిరిజన మండలాల్లో నేడు బంద్

ఎర్రవరం వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రతిపాదిత స్థలమిదే

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఐదో షెడ్యూల్ నిబంధనలను ఉల్లంఘించి గిరిజన ప్రాంతంలో పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఏజెన్సీలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఎర్రవరం వద్ద ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రభావిత మండలాల్లో శనివారం గిరిజన సంఘం బంద్‌కు పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(నెడ్‌క్యాప్)ను అడ్డంపెట్టుకొని ఏపి పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రమోషన్ పాలసీ-2022కి ఈ నెల 13న మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. చింతపల్లి మండలం ఎర్రవరం వద్ద రూ.5,404 కోట్ల విలువైన 1200 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటును కొంతకాలంగా గిరిజనులు వ్యతిరేకిస్తుంటే వారి అభిప్రాయాలు, ఆకాంక్షలతో నిమిత్తం లేకుండా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలం పెదకోట వద్ద హైడ్రోపవర్ ప్రాజెక్టు ఏర్పాటును అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు అప్పగించేందుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. పెదకోటలో వెయ్యి మెగావాట్లు, అనకాపల్లి జిల్లాలోని రైవాడ ప్రాజెక్టు పరిధిలో 600 మెగావాట్ల ప్రాజెక్టు ఏర్పాటును అదానీకి అప్పగించింది. ఏజెన్సీలోని జికె.వీధి మండలం సీలేరు వద్ద 1350 మెగావాట్ల సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

నేడు బంద్

గిరిజన చట్టాలు, హక్కులను ఉల్లంఘిస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొయ్యూరు, చింతపల్లి, జికె వీధి మండలాల్లో గిరిజన సంఘం శనివారం బంద్‌కు పిలుపునిచ్చింది. వైసిపి, బిజెపి, జనసేన మినహా సిపిఎం, సిపిఐ, టిడిపి, ఇతర రాజకీయ పార్టీలు బంద్‌కు మద్దతు తెలిపాయి.

రైతాంగంపై ప్రభుత్వ వైఖరి బాధాకరం

జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం నేటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి, కొల్లిపర మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పంట నష్టం వివరాలను రైతులు, కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా గత మూడేళ్లుగా నష్టపోతూనే ఉన్నామని, కోలుకునే పరిస్థితి లేదని పలువురు రైతులు ఆయన వద్ద వాపోయారు. వర్షానికి తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులు, కౌలు రైతుల వద్ద ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి కనీసం పరామర్శ కూడా లేకపోవడం విచారకరమన్నారు.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

ఏదైతే, **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా చెల్లింపులు/రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు, సదరు నోటీసుల్లో పేర్కొనబడినట్లుగా వారి సదరు పేరుకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను దానిపై వర్తించు రేట్లతో వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణ ఖాతా నం./ విక్రయిస్తున్న బ్యాంక్	సదరు తేదీ నాటికి బకాయి మొత్తాలు	స్వాధీనతా తేది & విధానం
1	శ్రీమతి పసుమర్తి బషిరున్ బి (మరణించారు) / శ్రీ షేక్ పసుమర్తి సిలార్ సాహెబ్ (చట్టబద్ధ ప్రతినిధి)/ శ్రీ షేక్ పసుమర్తి మస్తాన్ వలి (చట్టబద్ధ ప్రతినిధి) / శ్రీ షేక్ పసుమర్తి కరీముల్లా (చట్టబద్ధ ప్రతినిధి) / శ్రీమతి షేక్ మస్తాన్ బి (చట్టబద్ధ ప్రతినిధి) / శ్రీ షేక్ పసుమర్తి సిలార్ సాహెబ్ (హామీదారు)/ శ్రీ షేక్ పసుమర్తి మస్తాన్ వలి (హామీదారు) / 0802791000000067 / డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్	01-ఆగష్టు-2022 నాటికి రూ. 13,98,111/-	12-12-2022 & లాంఛనప్రాయ
	ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ, వినుకొండ పరిధిల్లో కుమ్మరి బజార్, వినుకొండ వద్దగల 126చ.అ.ల ప్లింత్ ఏరియాతో 28చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న సర్వే నం.390/1బి, డోర్ నం.4-99, 100, అసెస్మెంట్ నం.1131006876 తో ఆర్‌సిసి నివాసిత ఇంటి మొత్తం భాగం **మరియు సరిహద్దులు: తూర్పు:** బాజార్, **పడమర:** కుమ్మర ఆదెమ్మ సైటు, **ఉత్తరం:** గుమ్మనంపాడు సైక్ దమ్మల్ ఇల్లు, **దక్షిణం:** దిగువపాలెం పేద వాల్ల ఇల్లు. ఎస్ఆర్ఓ, వినుకొండ పరిధిల్లో కుమ్మరి బజార్, వినుకొండ వద్దగల 471.94చ.అ.ల ప్లింత్ ఏరియాతో 70.750చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న సర్వే నం.390/1బి, డోర్ నం.4-219, 220, అసెస్మెంట్ నం.1131006971 తో ఆర్‌సిసి నివాసిత ఇంటి మొత్తం భాగం **మరియు సరిహద్దులు: తూర్పు:** మోతాదు మస్తాన్ ఇల్లు, **పడమర:** బాజారు, **ఉత్తరం:** వింజమూరి మహబూబ్ సుభాని ఆస్తి, **దక్షిణం:** దరఖాస్తుదారు ఇల్లు.		

ఏదైతే, ఇందు పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి ఇందు పై పేర్కొనబడిన రుణగ్రహీతలుకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **ఆర్సిల్** యొక్క అధీకృత అధికారి, పై పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు పై వివరించిన ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌ను **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** ప్రత్యేకించి ఇందు పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, పై చెప్పిన ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులు/ సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట అననది, **ఆర్సిల్** కు చెల్లింపులుచేయుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రదేశం: విజయవాడ
తేది: 17.12.2022
సం/- అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
Arcil Premier ARC
రిజిష్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. **టెలి: +91 2266581300., www.arcil.co.in**
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్డు, సికింద్రాబాద్-03. **టెలి: 040-66028012/13/14.** సిఐఎన్- యు65999ఎంహెచ్2002పిఎల్‌సి134884

మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- పార్వతీపురం కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

ప్రజాశక్తి - పార్వతీపురం మన్యం కలెక్టరేట్

ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, మిల్లర్లు, మధ్యవర్తుల దోపిడీ నుంచి తమను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం, రైతు కూలీ సంఘం, గిరిజన సంఘం, వ్యవసాయ రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా చేశారు. తొలుత స్థానిక మార్కెట్ యార్డు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నానుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. అధిక పెట్టుబడులు పెట్టి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తామని అధికారులు గత రెండు నెలలుగా విస్తృత ప్రచారం చేసినా ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ధాన్యం అమ్ముకుందామంటే రైతు భరోసా కేంద్రాలు సగానికిపైగా తెరవలేదని, రైస్ మిల్లరు కోరిన మేరకు ధాన్యం పంపినా క్వింటాకు ఐదు కిలోల ధాన్యం అదనంగా లెక్కకట్టి రైతును దోచుకుంటున్నారని విమర్శించారు. ధాన్యం సేకరణకు వాహనాలను ప్రభుత్వం నేటికీ సమకూర్చ లేదని, రైతే వాహనాన్ని సమకూర్చుకొని ధాన్యాన్ని తరలించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైసు మిల్లుకు తీసుకువెళ్లాక ఆన్‌లైన్‌లో ఛార్జీలను సైతం అన్నదాత భరించాల్సి వస్తుందని తెలిపారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నాయకులు రెడ్డి లక్ష్మనాయుడు, బంటు దాసు, రైతు కూలీ సంఘం నాయకులు పి శ్రీను నాయుడు, రైతు సంఘం నాయకులు బి.అప్పల నాయుడు, గిరిజన సంఘం నాయకులు రంజిత్ కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నర్సింగరావు పాల్గొన్నారు.

అన్నమయ్య ఇంటిని పునర్ నిర్మించాలి

- కపిలతీర్థం నుంచి టిటిడి పరిపాలన భవనం వరకు ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమలలో అన్నమయ్య ఇంటిని, మండపాన్ని పునర్ నిర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకరస్వామి డిమాండ్ చేశారు. అన్నమయ్య గృహ సాధన సమితి, అన్నమయ్య కళాక్షేత్రం, జైభారత్, చినుకు కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి కపిలతీర్థం నుంచి అన్నారావు సర్కిల్ మీదుగా టిటిడి పరిపాలనా భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ శంకరస్వామి మాట్లాడుతూ.. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తిరుమల కొండపైన ఉన్న అన్నమయ్య మండపాన్ని, ఇంటిని 2003లో కూల్చేశారని, ఘోరమైన అపచారానికి టిటిడి పాల్పడిందన్నారు. కోట్లాదిమంది తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఈ దారుణాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ 2003 జూన్ 28న అన్నమయ్య గృహ సాధన సమితి ఏర్పాటైందని తెలిపారు. అన్నమయ్య ఇంటి సాధన కోసం ఉమ్మడి రాష్ట్రంలో సేకరించిన 11.5 లక్షల సంతకాలను టిటిడి జెఇఒ వీరబ్రహ్మానికి అందజేశారు. ఈ సమావేశంలో అన్నమయ్య గృహ సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి త్రిమూర్తులు, వీరబ్రహ్మేంద్రస్వామి మునిమనవళ్లు వీరభట్లయ్య, కోవిదా సహోదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనూహ్యారెడ్డి, చినుకు కల్చర్ సొసైటీ వ్యవస్థాపకులు పిఎన్ మూర్తి పాల్గొన్నారు.

మున్సిపల్ ఫెడరేషన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకూ మూడురోజులపాటు జరగనున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు కోరారు. విజయవాడలోని ఎంబివికెలో ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మహాసభ పోస్టర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డేవిడ్, వి.మార్తమ్మ, కోశాధికారి ఎస్ జ్యోతిబసుతో కలసి ఉమామహేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నరేళ్ల కాలంలో మునిసిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం ఫెడరేషన్ రాజీలేని పోరాటం నిర్వహించిందని అన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. కోవిడ్ సమయంలో వందలాదిమంది మునిసిపల్ కార్మికులు మృతి చెందినా ప్రభుత్వం ఫ్రంట్‌లైన్ వారియర్స్ అని బిరుదులు ఇవ్వడం తప్ప వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోలేదని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లను నిలువుదోపిడి చేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలపై ఈ నెల 20, 21, 22 తేదీల్లో జరిగే ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు

విశాఖ కోర్టు వద్ద కెఎ పాల్ హల్‌చల్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (ఎంవిపి.కాలనీ): విశాఖపట్నం నాలుగో అడిషనల్ సెషన్ జడ్జి కోర్టు వద్ద ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్ శుక్రవారం కాసేపు హల్‌చల్ చేశారు. తన ఆస్తులపై ఉన్న కేసుకు సంబంధించి సత్వర చర్యలు చేపట్టాలని కోరేందుకు నేరుగా న్యాయమూర్తితోనే మాట్లాడతానంటూ పట్టుబట్టారు. అక్కడ ఉన్న న్యాయవా దులు, పోలీసులు ఆయన్ను అడ్డగించారు. చివరకు పోలీసుల సూచన మేరకు కోర్టు నుంచి బయటకొచ్చిన పాల్ మీడియాతో మాట్లాడారు. భారతదేశంలో ఉన్నంత అవినీతి మరే దేశంలో లేదని మండిపడ్డారు. 2007 సెప్టెంబర్ నుంచి తనకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తోందని, 2014లోనే ఆ కేసును హైకోర్టు డిస్మిస్ చేయమన్నప్పటికీ ఇప్పటికీ కేసు ఎందుకు నడుస్తుందో తనకు అర్థం కావడం లేదని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లపై సందిగ్ధం

- తేమశాతంతో రైతులకు సమస్యలు
- డ్రయ్యర్లు కొనాలని మిల్లర్లకు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాండూస్ తుఫాన్‌తో ధాన్యం కల్లాల్లో పూర్తిగా తడిసిపోయింది. పంట పొలాల్లోనే నాని పోవడంతో ధాన్యం మొలకెత్తింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతాంగం రోడ్డెక్కి ఆందోళనలు చేస్తోంది. ప్రభుత్వం ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు ఎటువంటి నష్టమూ లేకుండా చేస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. దీంతో ధాన్యం కొనుగోళ్లపై సందిగ్ధత నెలకొంది. తేమశాతం రైతాంగానికి సమస్యగా మారడంతో మిల్లర్లు తప్పనిసరిగా డ్రయ్యర్స్ వాడాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా 1500 మంది మిల్లర్లు ధాన్యం సేకరించేందుకు ముందుకు రాగా వీరిలో 1000 మిల్లర్ల వద్దే డ్రయ్యర్స్ అందుబాటులో ఉన్నట్లు పౌరసరఫరాలశాఖ అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన 500 మిల్లర్లు డ్రయ్యర్స్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. గత ఏడాది రబీలో సేకరించిన ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం నేటికీ సుమారు రూ.1200 కోట్ల వరకు మిల్లర్లకు బకాయిలు పెండింగ్‌లో ఉండగా, తాజాగా రూ.200 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేయగా మరో వెయ్యి కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో పాత బకాయిలు పూర్తిగా చెల్లింపులు కాక ఇబ్బందులు పడుతుంటే తాజాగా డ్రయ్యర్స్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడం తమకు తలకు మించిన భారంగా మారిందనే అభిప్రాయం రైస్ మిల్లర్స్ యజమానులు వ్యక్తం చేస్తున్నారు.

13 మిల్లులు బ్లాక్

రైతు భరోసా కేంద్రం ద్వారా మిల్లర్లకు తరలించిన ధాన్యంలో తేమశాతంలో తేడాలు చూపిస్తున్న 13 మిల్లులను బ్లాక్ చేయడం జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండి వీరపాండియన్ తెలిపారు. ఏదైనా సమస్య వస్తే ఆర్‌బికె సిబ్బందితో మాట్లాడుకుని సరిచేసుకోవాలన్నారు. మిషన్‌లో తేడాలొస్తే లీగల్‌మెట్రాలజీ అధికారులును పంపి చెక్ చేయిస్తామన్నారు. తేమశాతం ఎంత ఉన్నప్పటికీ ఆర్‌బికె ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు ఓటి, అలవెన్స్

- ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు అక్టోబరు నుంచి కొత్త పిఆర్‌సి అమలవుతున్నా ఓటిలు, అలవెన్సులను ఇవ్వడం లేదని తక్షణం బకాయిలతోపాటు నెలనెలా ఓటి, అలవెన్స్‌లను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎపిపిటిడి (ఆర్‌టిసి) ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. ఈ మేరకు శుక్రవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వైవి రావు, పలిశెట్టి దామోదరరావు వినతిపత్రం సమర్పించారు. ఆర్‌టిసిలో ఎన్నో ఏళ్లుగా అమలులో వున్న ఓడిలు, ఓవర్ టైం అలవెన్సులు, అలాగే నైట్‌హాల్టు, డే అవుట్ అలవెన్సులు, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది అలవెన్స్‌లు, సిక్ లీవ్‌లను నిలుపుదల చేయడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వేతనాలతోపాటు ఇస్తే కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఉద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన నెలకొందని, తక్షణం వాటిని విడుదల చేయాలని కోరారు. పలు దఫాలుగా ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోనందుకు నిరసనగా ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టిసి ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలను ధరించి విధులకు హాజరవుతామని తెలిపారు.

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ (CIN:U65923DL2006PLC150632)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HLLAVJW00299195** లో తేదీ **15.01.2020** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 1,04,79,673/- (ఒక కోటి నాలుగు లక్షల డెబ్భై తొమ్మిది వేల ఆరు వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **భీమాశెట్టి పిచేశ్వర రావు ప్రొప్రైటర్ శ్రీ విగ్నేశ్వర ఏజెన్సీస్, భీమాశెట్టి నాగలక్ష్మి మరియు భీమాశెట్టి నిర్మల** లను కోరుతూ తేదీ **16.01.2020** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **13.12.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **15.01.2020** నాటికి **ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్**కి **రూ. 1,04,79,673/- (ఒక కోటి నాలుగు లక్షల డెబ్భై తొమ్మిది వేల ఆరు వందల డెబ్భై మూడు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్ నిర్మాణం 505 చదరపు గజాలు 2 ఐటెమ్స్‌తో పొడిగించబడింది, ఆర్.ఎస్.నం.304/ఏ పార్ట్ ఇన్ వార్డ్ నం.8, పంచాయత్ డోర్ నం.8-7, పాత ఎంపిఎల్ అసిస్టెంట్‌నం.39307, ప్రస్తుత అసెస్మెంట్ నం.291490 డోర్ నం. 51-5-42ఏ రామాలయం వీధి, గుండాల, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు ఎస్.ఆర్.ఫ గుండాల, విజయవాడ (ఈస్ట్) కృష్ణ జిల్లాలో ఉన్నది, దీని సరిహద్దులు :

ఐటెం నం. 1: 252.6 చదరపు గజాలు లేదా 211.55 చదరపు మీటర్లు ఆర్.ఎస్.నం. 304/ఏ పార్ట్ 2 ప్రథిస్‌కు చెందినది, శ్రీమతి భీమాశెట్టి నిర్మల, దుర్గా రావు భార్య, రిజిస్టర్డ్ డీల్ డీడ్ ద్వారా డాకెట్ నం. 3860/1986 తేదీ 06.09.1986

1 వ ప్రతి : 212.5 చదరపు గజాలు లేదా 177.67 చదరపు మీటర్లు
తూర్పు : భూమి మరియు ఇల్లు యలమంచిలి పిచ్చేశ్వర రావుకు చెందినవి
పశ్చిమం : పంచాయత్ బజార్
ఉత్తరం : ఆస్తి యలమంచిలి పూర్ణచంద్రరావుకు చెందినది
దక్షిణం : పి/ఓ యలమంచిలి నాగయ్య ఆస్థి యొక్కసరిహద్దు గోడ

2 వ ప్రతి : 1/4 వంతు విభజింపబడని వాటా 160.0 చదరపు గజాల నుండి 40.0 చదరపు గజాలు జాయింట్ పాసేజ్
తూర్పు : పంచాయత్ బజార్
పశ్చిమం : 1 వ ప్రతి
ఉత్తరం : భూమి యలమంచిలి సుబ్బయ్య చంద్రయ్య పున్నయ్యకు చెందినది
దక్షిణం : తోట శోభనాద్రి, తోటకుర గోపాలం, యలమంచిలి పిచ్చయ్ ఆస్తి

ఐటెం నం. 2: 252.5 చదరపు గజాలు లేదా 211.55 చదరపు మీటర్లు ఆర్.ఎస్.నం.304/ఏ, పార్ట్ ఉన్నది 2 ప్రతికు చెందిన శ్రీమతి భీమాశెట్టి నిర్మల, దుర్గా రావు భార్య ద్వారా సేల్ డీడ్ డాకెట్ నం,3688/1986 తేదీ 12.09.1986

1 వ ప్రతి : 212.5 చదరపు గజాలు లేదా 177.67 చదరపు మీటర్లు
తూర్పు : యలమంచిలి పిచ్చయ్యకి చెందిన భూమి మరియు ఇల్లు , 2 వ ప్రతి
పశ్చిమం : పంచాయత్ బజార్
ఉత్తరం : యలమంచిలి కోటేశ్వర రావుకు చెందిన ఇల్లు
దక్షిణం : యలమంచిలి వెంకటేశ్వర రావు

2 వ ప్రతి : 1/4 వంతు విభజింపబడని వాటా 160.0 చదరపు గజాల నుండి 40.0 చదరపు గజాలు జాయింట్ పాసేజ్
తూర్పు : పంచాయత్ బజార్
పశ్చిమం : 1 వ ప్రతి మరియు పి/ఓ యలమంచిలి పిచ్చయ్య
ఉత్తరం : భూమి యలమంచిలి సుబ్బయ్య, రామ చంద్రయ్య పన్నయ్య
దక్షిణం : తోట శోభనాద్రి, తోటకుర గోపాలం, యలమంచిలి పిచ్ఛయ్ ఆస్తి

తేదీ : 13.12.2022
స్థలం : కృష్ణ
అధికృత అధికారి
ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్

సంపాదకీయం

జమిలి జుమ్లా

భారత సమాఖ్య స్ఫూర్తికి సమాధి కట్టే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించే వివాదస్పద జమిలి ఎన్నికల అంశాన్ని బిజెపి ప్రభుత్వం మరోమారు తెరపైకి తెచ్చింది. పార్లమెంటుకూ, రాష్ట్రాల శాసనసభలకూ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం తమ విధానమని రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు బదులిచ్చారు. పాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని లా కమిషన్ 170వ నివేదికలో పేర్కొన్నట్లు ఆయన సెలవిచ్చారు. కానీ రాజ్యాంగం నిర్దేశిస్తున్న 'సమాఖ్య' వ్యవస్థలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని కూడా ఇదే లా కమిషన్ నివేదిక కుండబద్దలు కొట్టిన విషయాన్ని అమాత్యులవారు కావాలనే తొక్కిపెట్టారు. పాలనలో స్థిరత్వం కోరుకునే చిత్తశుద్ధి మోడీ సర్కార్ నిజంగానే ఉంటే పార్టీ ఫిరాయింపులు చట్టం మరింత పటిష్టంగా మార్చి బలోపేతం చేయాలని దేశవ్యాప్తంగా నినదిస్తుంటే అబ్బే అది సాధ్యపడదని నిసిగ్గుగా ప్రకటించింది. జమిలి ఎన్నికల వల్ల వ్యయం భారీగా తగ్గిపోతుందని, ఆ మేరకు ప్రభుత్వ ఖజానాకు లబ్ధి చేకూరుతుందనేది మోడీ సర్కార్ ముందుకు తెస్తున్న వాదన. కానీ అసలు కుట్ర వేరే ఉంది. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దానిది 'ఒంటెత్తు పోకడే'! 'ఒకే దేశం - ఒకే విధానం' అంటూ దేశాన్ని క్రమక్రమంగా కేంద్రీకృతం వైపు లాక్కెళ్లుతున్న సంగతి విదితమే. భౌగోళికంగానూ, ప్రజల జీవన విధానంలోనూ అడుగడుగునా భిన్నత్వంతో తొణికిసలాడుతూ ఏకత్వాన్ని చాటే విశిష్టమైన లక్షణం భారత్ సొంతం. సంఘ్ పరివార్‌కు మొదటి నుంచి కంటగింపు కలిగిస్తున్నదీ ఇదే. అందుకనే బిజెపికి అధికారంలోకి వచ్చిననాటి నంచి ఈ భిన్నత్వ వైశిష్ట్యాన్ని దెబ్బతీసే కుట్రలు సాగుతున్నాయి. సువిశాల భూభాగంలో విస్తరించి 140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో ప్రతి విషయంలోనూ ఒకే విధానాన్ని అనుసరిస్తూ పోతే అది ప్రభుత్వ పాలనాధికారులు కేంద్రీకృతం కావడానికి దోహదం చేస్తుందే తప్ప వివిధ ప్రాంతాల పురోగతికి కానీ, ప్రజల సంక్షేమానికి కానీ ఏ కోశానా తోడ్పడదు.

ఒకే భాష, ఒకే కట్టుబొట్టు, ఒకే తిండి, ఒకే విద్య..ఇలా దేశమంతా ఒకే విధానం ఉండాలని సంఘ్ పరివార్ పేరాశ. జమిలి ఎన్నికలు కూడా ఈ కోవలో రుద్దాలనే దాని ఉబలాటం. ప్రజల సంపదను లూటీ చేసి కార్పొరేట్ కంపెనీలు కుమ్మరిస్తున్న కోట్లాది సొమ్ముతో ఆపరేషన్ కమల్ చేపట్టి రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చివేస్తూ ఇప్పటికే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేస్తోంది. ఇక దేశమంతటా ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే అది పార్లమెంటరీ వ్యవస్థకు పెను విఘాతంగా మారుతుంది, సమాఖ్య స్ఫూర్తిని ప్రమాదంలోకి నెట్టేస్తుంది. జమిలి ఎన్నికలు జరపాలంటే దేశంలోని అన్ని శాసనసభలనూ ఒకేసారి రద్దు చేయాలి. లేదా కొన్ని శాసనసభలను ముందస్తు ఎన్నికలకు ఒప్పించాలి..మరికొన్నింటికి పదవీకాలం పొడిగించాలి..ఇంత కసరత్తు చేస్తే తప్ప 'జమిలి' సాధ్యపడదు. రాజ్యాంగపరంగానూ సవరణలు చేయాల్సి ఉంటుంది. ఇంత కసరత్తులో న్యాయపరమైన చిక్కుముడులతో రాజ్యాంగ సంక్షోభాలతో పాలనావ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా మారితే ఆ వ్యయ భారాన్ని మోసేదెవరు?

భారతదేశం..రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగ చాలా స్పష్టంగా నిర్దేశిస్తోంది. ఒకవేళ బిజెపి కోరుకున్నట్లు జమిలి జరిగితే రాష్ట్రాల ఉనికికే ప్రమాదం వాటిల్లక తప్పదు. దేశవ్యాప్త ప్రచారాల్లో ప్రాంతాలవారీ సమస్యలు కొట్టుకుపోతాయి. ప్రాంతీయ పార్టీలు ఉనికి కోల్పోయి.. క్రమంగా కొన్ని పార్టీలే మిగిలి, బహుళ పార్టీ వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదముంది. సరిహద్దు ఘర్షణలనో, మైనార్టీలనో బూచిగా చూపెట్టి ప్రజలను మతాల పరంగా, ప్రాంతాల పరంగా చీలికలు పేలికలు చేసి ప్రజా సమస్యలను తొక్కిపెట్టేస్తారు. గుజరాత్ మినహా.. ఢిల్లీ పుర సమరంలోనూ, హిమాచల్ ప్రదేశ్‌లోనూ, ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాషాయ విధానాలను ఛీకొట్టిన నేపథ్యంలోనే బిజెపి మళ్లీ 'జమిలి' రాగాలు తీస్తోందన్నది స్పష్టం. రూపాయి అంతకంతకూ దిగజారిపోవడం, వడ్డీరేట్లు పెరిగిపోవడం, ద్రవ్యోల్బణ ధరాఘాతం, నిరుద్యోగం అంతకంతకూ పెరిగిపోతుండటంతో వాటిని పరిష్కరించే చేవ లేక బిజెపి తెరలేపుతున్న ఈ నాటకాలు దేశ ప్రయోజనాలకు, ప్రజా ప్రయోజనాలకు ప్రమాదకరం.

మహనీయుల మాట

కన్నీళ్లు కారిస్తే కాదు...
చెమట చుక్కను చిందిస్తేనే
చరిత్రను రాయగలవని
తెలుసుకో....
-శ్రీ శ్రీ

సహకార సంఘాలను కబ్జా చేసేందుకే బిల్లు

కామెంట్

కేంద్రీకృత పరిపాలన, అధికారాలను చెలాయించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ వ్యవస్థను బలహీనపరచడం హాల్‌మార్క్ విధానంగా మార్చుకుంటున్నది. రాష్ట్రాల రాజ్యాంగబద్ధమైన అధికారాలను ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన ముఖ్యమైన మార్గాల్లో ఒకటి.. సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, దానికి అమిత్ షాను మంత్రిగా చేయడం. మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన వెంటనే, భారత సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇస్తూ, బిజెపి ప్రభుత్వ సాహసయాత్రను కొంతమేరకు పరిమితం చేసింది. 2011లో 97వ రాజ్యాంగ సవరణ పార్ట్ 9బిని రాజ్యాంగంలో పొందుపరిచింది. సహకార సంఘాలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి చట్టాల కోసం అనేక షరతులను నిర్దేశించింది. 2022 అక్టోబరులో... 97వ సవరణ స్థానిక సహకార సంఘాలకు వర్తించదు కానీ, కేవలం బహుళ రాష్ట్ర సహకార సంఘాలకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు రూలింగ్ ఇచ్చింది. రాష్ట్ర సహకార చట్టాల కింద నమోదైన స్థానిక సహకార సంఘాల్లోకి చొరబడేందుకు 2011 సవరణను ఉపయోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వానికి ఈ తీర్పు పెద్ద ఎదురు దెబ్బ. ఇక అప్పుడు రాష్ట్రాల్లో జోక్యం చేసుకోవడానికి బహుళ రాష్ట్రాల సహకార సంఘ మార్గాన్ని ఉపయోగించుకోవాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. అదే 2011 రాజ్యాంగ సవరణను ఉపయోగించి, బహుళ రాష్ట్రాల సహకార సంఘాల చట్టం-2002ను సవరించేందుకు బహుళ రాష్ట్రాల సహకార సంఘాల (సవరణ) బిల్లు-2022ని ప్రవేశపెట్టింది.

ప్రతిపాదిత 2022 బిల్లు చాలా ప్రమాదకరమైనది. రాష్ట్రాల చట్టాల పరిధి కింద పనిచేస్తున్న సహకార సంఘాలపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను రుద్దేందుకు చేస్తున్న దారుణమైన ప్రయత్నంగా వుంది. సవరించిన 6వ క్లాజు ప్రకారం.. సొసైటీ జనరల్ సమావేశానికి హాజరై, ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల్లో మూడింట రెండు వంతుల మందికి తగ్గకుండా మెజారిటీతో ఆమోదించిన తీర్మానం కల్పించే అధికారాల మేరకు ఏ సహకార సంఘమైనా ప్రస్తుతమున్న బహుళ రాష్ట్రాల సహకార సంఘంలో విలీనమయేందుకు నిర్ణయం తీసుకోవచ్చు. సవరించిన 13వ క్లాజు ప్రకారం, కేంద్ర ఆమోదం లేకుండా బహుళ రాష్ట్రాల సహకార సంఘాల్లో వాటాలను తీసుకోరాదు. 17వ క్లాజు ప్రకారం.. కేంద్ర ఎన్నికల అథారిటీని కేంద్ర ప్రభుత్వమే నియమించాలి. 45వ క్లాజు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం డైరెక్టర్ల బోర్డును కాదని అడ్మినిస్ట్రేటర్‌ను నియమించవచ్చు.

రాష్ట్రాల సహకార వ్యవస్థల్లోకి బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను చొప్పించేందుకు ఈ సవరణలన్నీ స్పష్టంగా చెపుతున్నాయి. స్థానిక సహకార సంస్థలపై ఒత్తిడి తెచ్చి వాటిని ఇరుకున పెట్టేందుకు, అలాగే శిక్షా చర్యలు, విలీనాలు, బోర్డును స్వాధీనం చేసుకోవడాలు, ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం వంటి చర్యల ద్వారా రాష్ట్రాల మొత్తం సహకార వ్యవస్థపై నియంత్రణను తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఇవి అనుమతిస్తాయి.

> రాష్ట్రాల సహకార వ్యవస్థల్లోకి బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను చొప్పించేందుకు ఈ సవరణలన్నీ స్పష్టంగా చెపుతున్నాయి. స్థానిక సహకార సంస్థలపై ఒత్తిడి తెచ్చి వాటిని ఇరుకున పెట్టేందుకు, అలాగే శిక్షా చర్యలు, విలీనాలు, బోర్డును స్వాధీనం చేసుకోవడాలు, ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం వంటి చర్యల ద్వారా రాష్ట్రాల మొత్తం సహకార వ్యవస్థపై నియంత్రణను తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఇవి అనుమతిస్తాయి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు సహకార సంఘాల్లో వ్యాపారాన్ని మెరుగుపరిచేందుకే 2002 చట్టాన్ని సవరిస్తున్నామంటూ లాజిక్ చెప్పారు. అయితే ..ఈ లాజిక్ అనేది పూర్తి అసహేతుకంగా వుంది. రాష్ట్ర నియంత్రణ నుండి కేంద్ర నియంత్రణకు సహకార సంఘం బదిలీ అయినట్లైతే దాని పారదర్శకత, జవాబుదారీతనం, పనితీరు మెరుగుపడతాయని చెప్పడానికి ఎలాంటి హామీ లేదు. వాస్తవానికి దేశవ్యాప్తంగా బహుళ రాష్ట్రాల సహకార సంఘాలు సంక్షోభంలో వున్నాయి. 2021 డిసెంబరులో, అమిత్ షా పార్లమెంట్‌లో మాట్లాడుతూ, ఆర్థిక నిర్వహణాలోపం లేదా అసమర్థత కారణంగా 9 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 44 బహుళ రాష్ట్రాల సహకార సంఘాలు దెబ్బతిన్నాయని చెప్పారు. అయితే...కేరళ సహా కొన్ని రాష్ట్ర స్థాయి సహకార సంఘాలు అత్యంత సమర్థవంతంగా, లాభదాయకంగా పనిచేస్తున్నాయి, ఇతర బహుళ రాష్ట్రాల సహకార సంఘాల కన్నా ఇవి మెరుగ్గా పనిచేస్తున్నాయనడానికీ ఆధారాలు కనిపిస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక బహుళ రాష్ట్రాల సహకార సంఘంగా ఏర్పడేందుకు ఎఎంయుఎల్ స్థానిక ఐదు సహకార సంఘాలతో చేతులు కలుపుతోంది లేదా విలీనమవుతోంది. ఈ సొసైటీ 'సహజసిద్ధమైన వ్యవసాయం', పాల ఎగుమతుల ఉత్పత్తులను ధృవీకరించడంలో నిమగ్నమై వుంటుంది. ఇటువంటి రాజకీయ ప్రేరేపిత చర్యల వల్ల రాష్ట్ర స్థాయి డెయిరీ సహకార సంఘాలు, అలాగే ఎఎంయుఎల్ వంటి వృత్తిపరంగా నడిచే సహకార సంఘాలు బలహీనపడతాయి. తన ఉద్దేశ్యాలను మరింత స్పష్టంగా వెల్లడి చేసేలా.. మోడీ ప్రభుత్వం గుజరాత్, మహారాష్ట్రల్లోని బహుళ రాష్ట్రాల సహకార సంఘాల్లోకి మరింత నగదును చొప్పిస్తోంది. కేరళ వంటి సుదూర రాష్ట్రాల్లో కూడా కొత్త స్థావరాలను ఏర్పాటు చేసేందుకు వాటిని పంపిస్తోంది. కేరళలో స్థానిక సహకార సంఘాల కార్యకలాపాలను బలహీనపరిచి వాటి వ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకోవాలనుకోవడం ఆ రాష్ట్రంలో బిజెపి రాజకీయ పెట్టుబడుల కోసం విస్తరించడం వారి ఉద్దేశ్యంగా వుంది.

భారతదేశంలో సహకారం స్ఫూర్తి, ప్రాంతీయ వైవిధ్యంపై ఆధారపడి వుంది. బ్యాంకింగ్ రంగంలో నయా ఉదారవాద విధానాలు ప్రజలను దెబ్బతీశాయి అలాగే రాష్ట్రాల్లోని సహకార సంఘాలను సంక్షోభంలోకి నెట్టివేశాయి. ప్రతిపాదిత 2022 బిల్లులో ప్రయత్నించినట్లుగా, కేంద్రీకరణతో వాటిని దెబ్బతీయడం, నాశనం చేయడమే లక్ష్యంగా వున్నట్లు కనిపిస్తోంది. రాజకీయంగా, చట్టపరంగా రాష్ట్రాలు చేతులు కలిపి ఈ రాజ్యాంగ విరుద్ధమైన చర్యను తిప్పికొట్టాలి.

(పీపుల్స్ డెమోక్రసీ సంపాదకీయం)

స్వగతం

అమ్మో..అయ్యో..అబ్బో... ఒకటో తారీఖు..!?

కిషోర్ కుమార్ పాట దిన్ హై సుహన ఆజ్ పెహలీ తారీఖ్ హై చిన్నప్పటినుండీ రేడియో లో విన్నారు చాలామంది. చాలా సంవత్సరాలు ఆ పాట శ్రీలంక రేడియో కేంద్రంలో ఒకటో తారీఖున పెట్టేవారట. అది పెద్ద రికార్డు. ఇప్పటి రికార్డులేమిటి అన్న విషయం ఎవరికి వారు మనసులో అనుకొండి. ఒకటో తారీఖున పెద్దోళ్ళ మందుల లిస్టు, భార్య సినిమాకు పోదామనడం, పిల్లలు బొమ్మలు అడగడం, అప్పులవాళ్ళకు సంభందించిన విషయాలన్నీ ఆ పాటలో వస్తాయి. వినని వాళ్ళు వినమని మనవి.

ఒకానొక కాలంలో ఒకటో తారీఖంటే ఇంట్లో పండగే. ఇంటికి ఒక్కరే ఉద్యోగస్తులు ఉన్న రోజులవి. ఇప్పుడు ఇంటినిండా ఉద్యోగులున్నా ఒక్కొక్కరికి ఈ ఒకటో తారీఖు ఒక్కో విధంగా ఉంటుంది. అసలు కొంతమందికి ఆ ఒకటో తారీఖు రాకుండానే టేబుల్ పై పింక్ లెటర్ పెట్టే సున్నితమైన రోజులు. ఐనిస్టీన్ మహనీయుడు సాపేక్ష సిద్ధాంతం ఎప్పుడు ఎందుకు చెప్పాడో కాని అందులో చాలా విషయం ఉంది. ఆ ఒకటో తారీఖు జీతం తీసుకునేవాళ్ళకు, ఇచ్చేవాళ్ళకు, ఇంకా ఇతరత్రా దాని అవసరం ఉన్నవాళ్ళకు అంటే ఇ.ఎం.ఐలు వసూలు చేసుకునేవాళ్ళకు ఇలా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా కనిపిస్తుంది. జీతమొస్తే దాన్ని ఎలా సర్దాలని కొందరు, అసలు జీతమివ్వడానికి ఎలా సర్దుబాటు చేయాలని కొందరికి ఇలా ఈ నవ ప్రపంచీకరణ, నవ నాగరిక, నవ రాజకీయ యుగంలో ఎన్నో ప్రశ్నలు. అందుకే అమ్మో అని కొందరు, అయ్యో, అబ్బో అని కొందరు అనుకుంటారని సెలవిచ్చింది.



క్యాలెండర్ కనిపెట్టినవారిని తిట్టుకునే రోజు కూడా వస్తుందేమో. అసలు ఒకటి లేకుండా క్యాలెండరు రెండో తారీఖు నుండి మొదలైతే ఎంత బాగుణ్ణు అని కొందరనుకోవచ్చు. అందుకే మహాకవి తారీఖులు దస్తావేదులు ప్రామాణికం కాదని చెప్పాడు. కాబట్టి ఆ ఒకటో తారీఖు ఎప్పుడొచ్చినా ఆస్వాదిస్తున్నారు జనాలు. వచ్చే ఒకటో తారీఖైనా సరిగ్గా ఒకటో తేదీనే వస్తుందని ఆశిద్దాం. క్యాలెండరులో వస్తుంది కాని జేబుకు, సెల్లులో వచ్చే బ్యాంకు తీపి వార్తకు ఒకటే మంచిదని అందరూ కోరుతున్నారు.

ఉద్యోగస్తులకు జీతాలివ్వడానికి ఎలాగైతే ఒక తేదీ ఉందో, అలాగే అందుకోసం అప్పులిచ్చే వాళ్ళూ జీతాలరోజుకు ముందు రోజు ఇవ్వాలని డిమాండు పెట్టొచ్చు. మరీ రెండుమూడు రోజులు ముందుగా అప్పు చేతికందితే అవి పక్కదారి పడతాయని విజ్ఞులు అంటుండగా విన్నట్టు మా మిత్రుడు చెప్పాడు. చివరికి మేము ఫలానా తేదీన జీతాలిస్తున్నాం అని సగర్వంగా చెప్పుకోవడం కూడా జరుగుతుందేమో? ఒకటో తారీఖుననే జీతాలిస్తామని ఎన్నికల మేనిఫెస్టోల్లో పెడతారేమో? అమ్మో నిజంగానే ఒకటో తారీఖు అంటే తమాషా కాదు సుమండీ....

జై ఒకటో తారీఖు.

జంధ్యాల రఘుబాబు
9849753298

మహిళల హక్కులూ... మానవ హక్కులే

ఆందోళన

అనేకమంది సంఘ సంస్కర్తల ప్రభావం వల్ల జాతీయ ఉద్యమాల్లోనూ, రాజకీయ ఉద్యమాల్లోనూ పాల్గొని మహిళా శక్తిని నిరూపించారు. ఆనాటి స్వాతంత్రోద్యమంలో అసమానమైన తెగువ చూపించారు. స్త్రీలకు ఓటుహక్కు కావాలంటూ చేసిన పోరాటాలు చారిత్రికంగా చెప్పుకోదగినవి. స్త్రీల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మించారు. వివాహం, విడాకులు, ఆస్తి హక్కుల కోసం, 22 గంటలు ఫ్యాక్టరీలో పనిచేసిన దుర్మార్గపు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి పని గంటలు తగ్గించుకున్నారు. ఆయా దేశాల్లో అణచివేతకు లోనైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా మానవ హక్కులను ఆయా దేశాలు రాజ్యాంగబద్ధంగా రూపొందించాయి.

కె. విజయగౌరి

భారత దేశపు మహిళల్లో ఇప్పుడు విద్య సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రసార మాధ్యమం, కళా, సాంస్కృతిక, సేవా విభాగాలలోనూ, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక తదితర కార్యకలాపాలన్నింటా జోక్యం పెరిగింది. భారతీయ మహిళలందరికీ సమానత్వం, వివక్ష లేకుండడం, సమానావకాశాలు కల్పించడం, సమాన పనికి సమాన వేతనం, పిల్లలకు ప్రత్యేక నిబంధనలు అనుమతించటం, మహిళల గౌరవానికి కలిగించే ఆచారాలను లేకుండా చేయడం, పనిలో న్యాయపరమైన పరిస్థితుల్లో రక్షణ కల్పించటం, ప్రసూతి సమయంలో ఉపశమనానికి, మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సదుపాయాలను అనుమతించటం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది.

1970 తరువాత మహిళా ఉద్యమాలు విస్తృతంగా పుంజుకున్నాయి. ఆనాడు మధురలో జరిగిన అత్యాచార జాతీయస్థాయిలోనే మొట్టమొదటి అంశంగా ముందుకు వచ్చింది. బాలికపై అత్యాచారం చేసిన పోలీసులను నిర్దోషులుగా విడిచిపెట్టిన వారిని ముద్దాయిలుగా నిలబెట్టడానికి 1979-80 సంవత్సరాల్లో చేపట్టిన నిరసనలు జాతీయ స్థాయిలో బహుళ వ్యాప్తి చెందాయి. దీనితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో నేర విచారణ స్మృతి, భారత శిక్షా స్మృతిలో గల సాక్ష్యం చట్టానికి సవరణలు చేయడం, పోలీసుల ఆధీనంలో అత్యాచారమనేది కూడా ఒక శ్రేణిగా ప్రవేశపెట్టడం జరిగింది.

ఆడశిశువుల హత్యలు, లింగ వివక్ష, స్త్రీ ఆరోగ్యం, ఆడ శిశువుల హత్యలు, లింగ వివక్ష స్త్రీ ఆరోగ్యం, మహిళా అక్షరాస్యత వంటి అంశాల్లో మహిళా ఉద్యమాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. స్త్రీలపై తరచుగా జరిగే

ఆశా వర్కర్ల ఆందోళన (ఫైల్ ఫోటో)

హింసాత్మక ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ,హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఒరిస్సా, మధ్యప్రదేశ్ ...ఇలా మరికొన్ని రాష్ట్రాల్లో మద్య వ్యతిరేక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. మహిళా హక్కులకోసం ఉద్యమాలు విస్తృతమైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2009లో సాధికారత సంవత్సరంగా ప్రకటించి ..అప్పటినుండి ప్రతి ఏటా అమలు చేస్తున్నారు. వృద్ధులకు పెన్షన్, 2005లో గృహ హింస నిరోధక చట్టం వంటివి మహిళా ఉద్యమాలు సాధించాయి. సమస్య ఏమంటే... భారత రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన కల్పించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవడం లేదు. వాటి గురించి తెలియని మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి హక్కులను కాలరాస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

ప్రధానంగా 12 హక్కులు చెప్పుకోదగినవి

1. వారసత్వంలో సమాన వాటా హక్కు(హిందూ వారసత్వ చట్టం 1995)
2. భ్రూణ హత్యల నిరోధక హక్కు (లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994
3. గృహ హింస నిరోధక హక్కు (గృహ హింస నిరోధక చట్టం 2005)
4. ప్రసూతి ప్రయోజనాల హక్కు(ప్రసూతి ప్రయోజనాల హక్కు 1961)
5. న్యాయ సహాయ హక్కు (లీగల్ సర్వీస్ అథారిటీ 1987 సెక్షన్ 12)
6. గోప్యత హక్కు (సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 12)
7. ఆన్లైన్లో ఫిర్యాదుల హక్కు (జీరో ఎఫ్ ఐ ఆర్)
8. అరెస్టు కాకుండా (సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 46)
9. పోలీసు స్టేషన్ కి వెళ్లకుండా (సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 160)
10.సమాన వేతన హక్కు (ఈక్వల్ రెమ్యునరేషన్ చట్టం 1976)
11. పని ప్రదేశాల్లో వేధింపుల అడ్డుకట్ట (లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013)
12. పేరు చెప్పకుండా వుండే హక్కు (సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 228 ఎ)

ఇన్ని హక్కులు రాజ్యాంగం కల్పించినా సమాజంలో స్త్రీల పరిస్థితులు అధ్వానంగానే ఉన్నాయి.

మహిళా సాధికారత ఎక్కడ? : మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి పాలకులకు ఏ మాత్రమూ ఇష్టం లేదు. పురుషులకు సీట్ల సంఖ్య తగ్గిపోతుందని. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. 545 స్థానాలున్న లోక్‌సభలో 60 మంది మాత్రమే మహిళలున్నారు. 33 శాతం రిజర్వేషన్ అమలుకు తూట్లు పొడుస్తున్నారు.

తగ్గుతున్న మహిళల సంఖ్య : యునైటెడ్ నేషన్ పాపులేషన్ ఫండ్, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 2020 నివేదిక ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కనుమరుగైన వారు మొత్తం సంఖ్యలో 2/3 వ వంతు కాగా, 2013 -17 మధ్య మనదేశంలో ప్రసవ సమయానికి 4 లక్షల 60 వేల మంది బాలికలు అంతరించారు. 2055 నాటికి ఇది గరిష్ట స్థాయిలో ఉంటుందని, ఈ అసమానత తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. జీవించే ప్రాథమిక హక్కును వారు కోల్పోతున్నారు.

అమలుకాని కనీస చట్టం : అసంఘటిత రంగంలో దాదాపుగా 94 శాతం మహిళలు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం గానీ, సమాన పనికి సమాన వేతనం గానీ అమలు జరగడం లేదు. మహిళలే పోషిస్తున్న కుటుంబాలు 2.69 కోట్లు దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అయితే 30 లక్షలకు పైగా ఉన్నాయి. కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల పోషకాహారం సరిగ్గా అందక 48 శాతం శ్రామిక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రతి ఏటా లక్షల మంది మరణిస్తున్నారు. ఈ దుర్భర జీవనానికి కారణమైన విధానాలు హక్కులను హరిస్తున్నాయి.

విద్యా హక్కును కోల్పోతున్న బాలికలు : రాజ్యాంగంలో విద్యా హక్కును కల్పించారు. అయితే ఆ హక్కులు కూడా నూతన విద్యా విధానం పేరుతో తెచ్చిన సంస్కరణలతో ఈరోజు కోల్పోయే స్థితిలో ఉన్నారు. ఇది బాలల పాలిట శాపంగా మారింది. పాఠశాలల మూసివేత, దూర ప్రాంతాల నుండి బడికి వెళ్లవలసి రావడంతో డ్రాప్‌ఔట్స్ పెరుగుతారు. విలువలు లేని శ్రామికులుగా బాలికలుగా మారతారు. ఈవిధంగా విద్యా హక్కును కోల్పోతారు. నిరక్షరాస్యత తిరిగి పెరుగుతుంది. చైతన్యానికి దూరమవుతారు.

ఈ విధంగా మానవహక్కుల్లో భాగంగా అనేక ఉద్యమాల నేపథ్యంలో సాధించుకున్న మహిళా హక్కులపై దాడి జరుగుతోంది. ప్రస్తుత పాలకులు మనువాద అంశాలను పాఠ్యాంశాల్లో పొందుపరుస్తున్నారు. మహిళల వస్త్ర ధారణలపై, ఆహారపు అలవాట్లపై, అనుచిత వ్యాఖ్యలు ప్రభుత్వంలో వుండే పెద్దలే చేస్తున్నారంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను విస్మరించడమే. సమాజంలో అభ్యుదయ భావాలు గల రచయితలను హత్యలు చేయిస్తున్నారు. ప్రశ్నించే హక్కును హరిస్తున్నారు.

అయితే మహిళల సమస్యలు కేవలం వారికి సంబంధించినవి మాత్రమేకావు. మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసేవి. కనుక మనలో ప్రతిఘటన, పోరాటాలు పెరగాలి. ఉద్యమాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలు నిర్వీర్యం కాకుండా వుండాలంటే రాజ్యాంగ పరమైన హక్కుల రక్షణకు పోరాడాలి. అందువల్లే....మహిళల హక్కులూ- మానవ హక్కులే.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,
ఎన్. ఎఫ్.డబ్ల్యు. టి స్టేట్ కన్వీనర్
89853 83255

జనవాక్యం

మానవీయ కోణం ఎక్కడ?

పని ఒత్తిడి, అధికారుల వేధింపులు, జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పోలీసు శాఖతో సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాల తరబడి ఖాళీలు భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై పని భారం పెరిగింది. వీటికి తోడు మంత్రుల వ్యంగ్య వ్యాఖ్యలు కూడా ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి.చర్చలకు పిలవడం, ఆపైన అవసరమైతే కాళ్లు పట్టుకోవాలని బెదిరింపు ధోరణితో మంత్రులు మాట్లాడటం ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా చిత్తశుద్ధి, నిజాయితీ కొరవడటం పరిస్థితిని మరింత జటిలం చేసింది.ఇప్పటికైనా ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీలను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి.

జి.రామకృష్ణ, ముస్తాబాద,
కృష్ణా జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

బిజెపిది మతోన్మాద విషం

- కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని అజెండా అమలు
- కార్పొరేట్లకు ఊడిగం
- ఎఐకెఎస్ బహిరంగ సభలో పినరయి విజయన్

మహాసభ ముగింపు సందర్భంగా త్రిసూర్ లో నిర్వహించిన భారీ ర్యాలీ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధావలే, విజు కృష్ణన్‌ను అభినందిస్తున్న పినరయి విజయన్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కొడియేరి బాలకృష్ణన్ నగర్ (త్రిసూర్)

బిజెపి, సంఘ్ పరివారం కలిసి కేంద్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని మతోన్మాద విషాన్ని వెళ్లగక్కుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు మతవిద్వేషాలతో ప్రజలను చీలుస్తోందని విమర్శించారు. తమ అజెండాకు అనుగుణంగా విద్యా విధానాన్ని తయారు చేసి భావి తరాల మెదళ్లను కలుషితం చేసే కుట్ర పన్నిందన్నారు. ఈ నెల 13 నుంచి ఇక్కడ జరుగుతున్న 35వ ఎఐకెఎస్ మహాసభల చివరి రోజు శుక్రవారం త్రిసూర్ నగరంలో భారీ కర్షక ర్యాలీ, బహిరంగసభ నిర్వహించారు. ప్రదర్శకులు ఎర్ర జెండాలు చేతబూని రహదారులపై కదంతొక్కారు. నగరంలోని రోడ్లన్నీ ఎర్రబారాయి. కళాకారులు కేరళ సంప్రదాయ కళలు ప్రదర్శించారు. సభను విజయన్ ప్రారంభిస్తూ మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్లకు అప్పగించే అన్ని చర్యలూ చేపట్టిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని చెప్పారు. లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, రాజ్యాంగం అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేస్తోందని చెప్పారు. కాగా బిజెపి మతతత్వ, కార్పొరేట్ విధానాలను ఎదిరించే స్థితిలో కాంగ్రెస్ లేదన్నారు. కేరళ ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలు చేపట్టి ప్రజానుకూలంగా వ్యవహరిస్తోందని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్‌ధావలే మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దు కోసం రైతులు నిర్వహించిన పోరాటానికి కేరళ కర్షకులు మద్దతిచ్చారని, బంద్‌లు, రాస్తారోకోలలో పాల్గొని ఉద్యమ జయప్రదానికి సహకరించారన్నారు. కేరళ నుంచి బస్సుల్లో వెయ్యిమంది రైతులు ఢిల్లీ సరిహద్దులకు చేరుకొని సంఘీభావం తెలిపారన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ కేరళ వామపక్ష ప్రభుత్వం మొదటగా అసెంబ్లీలో తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఎస్‌కెఎం భవిష్యత్తులో ఇచ్చే అన్ని పిలుపులనూ విజయవంతం చేయాలని ఎఐకెఎస్ మహాసభ నిర్ణయించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వాన్ని, బిజెపిని ఓడించాలంటే కర్షక-కార్మిక ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ప్రసంగిస్తూ రైతులెదర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలన్నారు. ఉద్యమంతోనే వ్యవసాయ చట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, రైతులు తమ డిమాండ్ల సాధన కోసం ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హన్నన్ మొల్లా మాట్లాడుతూ ఏప్రిల్ 5న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్‌కు లక్షలాదిగా కదిలిరావాలన్నారు. వేదికపై ఎఐకెఎస్ నాయకులు పి కృష్ణప్రసాద్, ఇకె జయరాజన్, రాధాకృష్ణన్, కేరళ మంత్రి బాలగోపాల్ ఆసీనులయ్యారు.

ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రతినిధులు

ఏఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ ధావలే, విజూ కృష్ణన్

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటుకు సంబంధించి ఎఐకెఎస్ నిబంధనావళి (కనిస్ట్యూషన్)కి సవరణలను మహాసభ ముందుంచి ఆమోదం తీసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విజూ కృష్ణన్ ప్రసంగిస్తూ రాబోయే రోజుల్లో బహుళ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఏప్రిల్ 5న కార్మికులు, కర్షకులతో నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్‌లో పది లక్షల మంది పాల్గొనాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ముందు పీఠిన నిలిచి జయప్రదం చేయాలన్నారు. అధ్యక్షుడు అశోక్ ధావలే మహాసభ ముగింపు ఉపన్యాసం చేస్తూ త్వరలో రాజస్థాన్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అసెంబ్లీ, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, మతతత్వ, మనువాద బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. హన్నన్‌మొల్లా మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ పోరాట స్ఫూర్తితో మోడీ ప్రభుత్వంలో దడ పుట్టించాలని చెప్పారు.

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HLAPVJW00411737** లో తేదీ **10.05.2021** నాటికి నోటీసులో పేర్కొన్న రూ. **82,74,548.34/- (ఎనభై రెండు లక్షల డెభై నాలుగు వేల అయిదు వందల నలభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **సాయి బాలాజి కమర్షియల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, హేమ లత పుట్టి డైరెక్టర్ సాయి బాలాజి కమర్షియల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనివాస రావు పుట్టి ప్రొప్రైటర్ సాయి బాలాజి ఫుడ్ కార్పొరేషన్ మరియు పుట్టి ధన లక్ష్మి డైరెక్టర్ సాయి బాలాజి కమర్షియల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్** లను కోరుతూ తేదీ **13.05.2021** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **13.12.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **10.05.2021** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. 82,74,548.34/- (ఎనభై రెండు లక్షల డెభై నాలుగు వేల అయిదు వందల నలభై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్ నిర్మాణం 132 చదరపు గజాలు లేదా 110.37 చదరపు మీటర్లు పొడిగించబడింది, డోర్ నం, 61-8/9-18, కొత్త డోర్ నం, 61-8/9-4 ఏ1, ఆర్.ఎస్ నం. 35/2, మునిసిపల్ వార్డ్ నం,32బి, పాత అసెస్మెంట్ నం. 33700ఏ/74/3, కొత్త అస్సెస్మెంట్ నం. 255044, సత్యనరయణ నగర్, 1 వ వీధి, కృష్ణ లంక, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ కృష్ణజిల్లా

తూర్పు : రోడ్ 24.0 అడుగులు | పశ్చిమం : కనక దుర్గ మాణ్యం 24.0 అడుగులు
ఉత్తరం : జి లక్ష్మి కాంతం ఆస్థి 49.0 అడుగులు | దక్షిణం : పి అంజమ్మ ఆస్థి 50.0 అడుగులు

తేదీ : 13.12.2022
స్థలం : విజయవాడ

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పుతిన్‌తో ఫోన్‌లో మోడీ చర్చలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో టెలిఫోన్‌లో మాట్లాడారు. ఎస్‌సిఓ సదస్సు నేపథ్యంలో సమర్‌ఖండ్‌లో జరిగిన సమావేశం తర్వాత ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు. ఇంధన సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రతా సహకారం, ఇతర అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రష్యా-ఉక్రెయిన్ ఘర్షణను ప్రస్తావిస్తూ, చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారమవుతుందని మోడీ పునరుద్ఘాటించారు. జి-20 అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన భారత్‌కు గల కీలక ప్రాధాన్యతలను ఈ సందర్భంగా ప్రధాని, పుతిన్‌కు వివరించారు. ఎస్‌సిఓకు భారత్ అధ్యక్షత వహించిన సమయంలో ఇరు పక్షాలు కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇరువురు క్రమం తప్పకుండా మాట్లాడుకుంటూ వుండాలని మోడీ, పుతిన్ అంగీకరించారు.

రాజౌరిలో కాల్పులు

- ఇద్దరు పౌరులు మృతి

జమ్మూ : జమ్మూలోని రాజౌరి పట్టణంలో సైనిక స్థావరం గేటుకు సమీపంలో శుక్రవారం జరిగిన కాల్పుల్లో ఇద్దరు పౌరులు మరణించగా, మరొకరు గాయపడ్డారు. కాగా సామాన్యులు మరణించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ స్థానికులు వందలాదిమంది అక్కడ గుమిగూడి నిరసన తెలియచేశారు. ఈ సంఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గేటు దగ్గర వున్న సెంట్రీ పొరపాటున ఈ కాల్పులు జరిపాడని స్థానికులు చెబుతున్నారు. కానీ సైన్యం మాత్రం దీన్ని వ్యతిరేకిస్తోంది. గుర్తు తెలియని తీవ్రవాదులు జరిపిన కాల్పులని ట్విట్టర్‌లో భారత సైన్యం ఒక ప్రకటన జారీ చేసింది. కాగా మరణించిన ఇద్దరిని రాజౌరిలోని ఫాల్యానా ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. వారు ఆర్మీలో పోర్టర్లుగా పనిచేస్తున్నారు.

ఉక్రెయిన్‌లో రష్యా దాడులు

కీవ్ : ఉక్రెయిన్‌లోని పలు నగరాల్లో శుక్రవారం తెల్లవారుజామున తాజాగా రష్యా తీవ్రమైన దాడులు .జరిపిందని అధికారులు తెలిపారు. రాజధాని కీవ్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు జరిగాయన్నారు. డెస్న్యాన్ జిల్లాలో పేలుళ్లు వినిపించాయని కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో తెలిపారు. స్థానికులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరించారు. రష్యా దాడులతో నగరంలో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడిందని తూర్పు ఖార్కివ్ రీజన్ గవర్నర్ తెలిపారు.

కోర్టుల్లో 5,819 జడ్జిల పోస్టులు ఖాళీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో సుప్రీం కోర్టు నుంచి కింది స్థాయి కోర్టు వరకు 5,819 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. శుక్రవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 డిసెంబర్ 12 నాటికి సుప్రీం కోర్టు, హైకోర్టు, జిల్లా కోర్టు, సబార్డినేట్ కోర్టుల్లో 25,011 జడ్జిల పోస్టులు ఉండాల్సి ఉండగా, 19,192 జడ్జిల ఉన్నారని తెలిపారు. 5,819 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

ధాన్యం సేకరణలో 8వ స్థానంలో ఏపి

ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు ధాన్యం సేకరణలో దేశంలోని ఎనిమిదో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. రాజ్యసభలో వైసిపి ఎంపి పరిమల్ నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఏపిలో 2022 డిసెంబర్ 11 వరకు 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. తెలంగాణలో 24.89 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో నాలుగో స్థానంలో నిలిచింది. పంజాబ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ధాన్యం సేకరణలో ఏపి కంటే ముందు ఉన్నాయి.

నేడు ఢిల్లీలో అమరావతి రైతుల ధర్మ పోరాటం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజధానిని అమరావతిలోనే కొనసాగించాలని గత మూడేళ్లగా ఆందోళన చేస్తున్నఅమరావతి రైతుల ధర్మా పోరాటం నేడు జంతర్ మంతర్‌లో జరగనుంది. ఈ మేరకు రైతులు శుక్రవారమే ఢిల్లీకి చేరుకున్నారు. అలాగే ఈ ధర్నాలో పాల్గొనాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తో పాటు ఇతర పార్టీల నేతలను కూడా అమరావతి రైతులు కలిశారు. ఎల్‌జెఎస్‌పి అధ్యక్షుడు, ఎంపి చిరాగ్ పాశ్వాన్‌ను ఫోన్‌లో సంప్రదించి, ధర్నాకు రావాలని కోరారు. అమరావతి రాజధాని వికేంద్రీకరణ చేయొద్దని, ఒకే రాజధాని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. భూ సమీకరణ కోసం 28,518 మంది రైతులు 34,385 వేల ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారని, కానీ రైతుల త్యాగాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రస్తుత ప్రభుత్వం మూడు రాజధానుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చిందని రైతులు విమర్శిస్తున్నారు.

ఏచూరిని కలిసిన అమరావతి రైతు సంఘాల నాయకులు

హారిక, సూరిబాబుకు ఎస్‌ఎఫ్‌ఐ మహాసభ అభినందన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎస్‌ఎఫ్‌ఐ 17వ జాతీయ మహాసభల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అరుదైన గౌరవం లభించింది. మహాసభల చివరి రోజు శుక్రవారం ఠాగూర్ ఆడిటోరియంలో ప్రధాన వేదికపై అఖిల భారత ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వారిని సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని (16) హారిక మహాసభకు డెలిగేట్‌గా హాజరైంది. మొత్తం 697 మంది డెలిగేట్లలో హారిక పిన్న వయస్కురాలు. చిన్న వయస్సులోనే మహాసభకు హాజరై ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని మహాసభను హారిక గౌరవించింది. ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ కన్వీనర్ దీప్సితా ధర్ హారికకు పుస్తకం అందజేసి అభివాదం చేశారు. విద్యారంగాన్ని నిర్వీర్యంచేసే ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమంలో పాల్గొని 38 రోజులు జైలులో గడిపిన కాకినాడ జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి సూరిబాబును గౌరవించింది.

వేతన పెంపు కోరుతూ బ్రిటన్‌లో నర్సుల సమ్మె

106 ఏళ్ల యూనియన్ చరిత్రలోనే తొలిసారి

లండన్ : బ్రిటన్ నర్సింగ్ యూనియన్ 106ఏళ్ల చరిత్రలోనే మొదటిసారిగా బ్రిటన్‌వ్యాప్తంగా నర్సులు సమ్మెకు దిగారు. మరింత మెరుగైన వేతనాలు చెల్లించాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా వుంది. ఇంగ్లండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్‌ల్లో నర్సులు తమ విధులను బహిష్కరించారని రాయల్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ (ఆర్‌సిఎన్) ప్రధాన కార్యదర్శి పాట్ కాలెన్ చెప్పారు. కాగా స్కాట్లాండ్‌లో మాత్రం సమ్మె జరగలేదు. నేషనల్ హెల్త్ సర్వీసెస్ (ఎన్‌హెచ్‌ఎస్)కి ఇదొక దుర్దినమని వ్యాఖ్యానించారు. అయితే తమ సమ్మెకు ప్రజల నుండి పూర్తి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సులు ఈనాడు ఎందుకు ఇలా చేస్తున్నారో వారికి అవగాహన వుందని అన్నారు. ఆరోగ్య మంత్రి తీసుకున్న వైఖరి కారణంగా ఈనాడు ఇలా చలిలో ఉదయం పూట నిలుచోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ శీతాకాలంలో బ్రిటన్‌వ్యాప్తంగా పెద్ద ఎత్తున పారిశ్రామిక నిరసన కార్యాచరణ జరుగుతోంది. అందులో తాజాగా నర్సులు చేశారు. పోస్టల్, రైల్వే కార్మికులతో పాటు ఇతర రంగాలకు చెందిన వారు కూడా సమ్మెలో వున్నారు. 19 శాతం వేతనాలు పెంచాలని ఆర్‌సిఎన్ కోరుతోంది. ద్రవ్యోల్బణం 5శాతానికి పైగా వున్నందున ఈ పెంపు సమంజసమని పేర్కొంటోంది. అయితే ప్రభుత్వం మాత్రం ఇందుకు పూర్తి వ్యతిరేకంగా వుంది. ఆరోగ్య శాఖ మంత్రితో జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్నివ్వలేదని కాలెన్ చెప్పారు. చాలా ఆశాభావంతోనే చర్చలకు వెళ్లామని, కానీ వేతన పెంపు పట్ల వారు ఎలాంటి ఆసక్తి చూపలేదని విమర్శించారు. సమావేశంలో చర్చలు జరుగుతుండగా, మంత్రి పుస్తకాలు మూసేసి లేచి వెళ్లిపోయారని ఆమె విమర్శించారు.

RELIANCE
RELIANCE HOME FINANCE LIMITED
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ ఫ్లోర్, ధృవ్ ఆర్కేడ్, బేరింగ్ నెం. 6-3-248/బి/1, నవీన్ నగర్, రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. కార్పొరేట్, రిజిస్టర్డ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రూబీ టవర్, 11వ ఫ్లోర్, నార్త్‌వెస్ట్ వింగ్, ప్లాట్ నెం.29, జెకె సావంత్ మార్గ్, దాదర్, ముంబయి-400028

డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/సహరుణగ్రహీత/హామీదారు/తనఖాదారులు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం పొంది, అసలు, వడ్డీ, వాయిదా సొమ్మును సకాలంలో చెల్లించటంలో విఫలమయ్యారు. దీనితో నేషనల్ హౌసింగ్ బ్యాంక్, మార్గదర్శకాల మేరకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 3 ప్రకారం రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన అధీకృత అధికారి వారి రుణఖాతాలను నిరర్ధక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరిస్తూ ఆదేశాలు జారీచేశారు. దీనితో పాటు పై చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల మేరకు నోటీసులో పేర్కొన్న రుణబకాయి మొత్తంతో పాటు తదుపరి చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతోకలిపి నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా కోరుతూ దిగువ పేర్కొనబడిన తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే చివరిగా తెలిసిన వారి చిరునామాకు పంపిన ఈ నోటీసులు వారికి అందక తిరిగి రావటంతో ఆ సమాచారాన్ని ఈ బహిరంగ ప్రకటనద్వారా వారికి తెలియచేయటమైనది.

రుణగ్రహీత పేరు/చిరునామా: 1 చాగంటి వెంకటరెడ్డి, ఫ్లాట్ నెం.406, శ్రీనిలయం అపార్ట్‌మెంట్స్, అరవింద బైపాస్ ఎదురుగా, అరవింద బైపాస్, తాడేపల్లి, గుంటూరు 522501.
సహ రుణగ్రహీత పేరు/చిరునామా: 2 చాగంటి శ్రీకాంత్ రెడ్డి, డోర్ నెం.76-1-8/1, ఎపిహెచ్‌బి హౌస్ నెం.2-180, అసెస్మెంట్ నెం.380, డి నెం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా 522501.

ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం	రుణం మొత్తం
11.12.2022	15.12.2022	RS.17,12,020/-	Rs.18,53,880/-

తనఖాఆస్తుల చిరునామా: ఎపిహెచ్‌బి హౌస్ నెం.2-180, అసెస్మెంట్ నెం.380, డి నెం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా 522501.

పైన పేర్కొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ నోటీసు ప్రచురితమైన చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి 60 రోజుల్లోగా వడ్డీతో సహా బకాయి మొత్తం పూర్తిగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు, సహరుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారు(వర్తించే చోట)లకు సూచించటమైనది. లేనియెడల 60 రోజుల గడువు ముగిసిన తరువాత పైన పేర్కొన్న చట్టం లోని సెక్షన్13(4) ప్రకారం తనఖా ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన పేర్కొన్న సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసులో పేర్కొన్న తనఖా ఆస్తులపై సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క లిఖితపూర్వకమైన ముందస్తు అనుమతి లేకుండా విక్రయం, లీజు వంటి ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని గమనించగలరు.

తేదీ: 16-11-2022
స్థలం: గుంటూరు

సం.అధీకృత అధికారి,
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మలేసియాలో కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి

- మరో 15 మంది గల్లంతు

కౌలాలంపూర్ : మలేసియాలోని కేంప్ గ్రౌండ్‌లో శుక్రవారం పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడడంతో 21 మంది మృతి చెందారు. మరో 15 మంది ఆచూకీ తెలియకుండా పోయింది. సహాయక బలగాలు గల్లంతైనవారి కోసం పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. ఆర్గానిక్ పొలంలో 90 మందికి పైగా నిద్రిస్తుండగా, దాదాపు 30 మీటర్ల (వంద అడుగులు) దూరంలో గల రోడ్డుపై నుండి ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడి దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణాన్ని కప్పేశాయి. ఆ మట్టి కింద చిక్కుకుపోయిన వారి కోసం సహాయక కార్యకర్తలు గాలిస్తున్నారు. కాగా కేంప్‌గ్రౌండ్‌ను నిర్వహించేందుకు ఆ భూ యజమానులకు లైసెన్స్ లేదని అధికారులు స్థానిక మీడియాకు తెలిపారు. ఈ సంఘటనలో ఏడుగురు ఆస్పత్రి పాలవగా, డజన్ల సంఖ్యలో ప్రజలను కాపాడగలిగినట్లు జిల్లా పోలీసు చీఫ్ సుఫిన్ అబ్దుల్లా తెలిపారు. రాజధాని కౌలాలంపూర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

జోడో యాత్ర @100 రోజులు

దౌసా (రాజస్థాన్) : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో యాత్ర శుక్రవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. దౌసాలోని మీనా హైకోర్టు నుండి శుక్రవారం ఉదయం రాహుల్ యాత్రను ప్రారంభించారు. ఆయన వెంటన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ సిఎం సచిన్ పైలట్, ఇతర సీనియర్ నేతలు వున్నారు. ఈ యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా సామాన్యులు ఎదుర్కొనే సమస్యలనే ప్రముఖంగా ప్రస్తావించినందున భారత్ జోడో యాత్ర ఘన విజయం సాధించిందని వేణుగోపాల్ మీడియాతో వ్యాఖ్యానించారు. జనవరి 26 నుండి పార్టీ చేపట్టబోయే తదుపరి కార్యాచరణ ద్వారా ఈ యాత్ర సందేశం విస్తృతమవుతుందని చెప్పారు. కన్యాకుమారిలో సెప్టెంబరు 7న ప్రారంభమైన ఈ యాత్ర శుక్రవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. 8 రాష్ట్రాల్లో పర్యటించింది. 2800కిలోమీటర్లుకు పైగా సాగింది. రాహుల్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్, డిప్యూటీ సిఎం ముకేష్ అగ్నిహోత్రి, కాంగ్రెస్ చీఫ్ ప్రతిభా సింగ్‌లు పాల్గొన్నారు. ఈ నెల 24న ఢిల్లీలోకి యాత్ర ప్రవేశిస్తుంది. ఆ తర్వాత మళ్ళీ యుపి, హర్యానా, పంజాబ్‌ల్లో పర్యటిస్తుంది. చివరగా జమ్మూ కాశ్మీర్‌తో ముగుస్తుంది.

15 రోజుల్లోనే బ్రిటన్ వీసాలు !

- హై కమిషనర్ వెల్లడి

న్యూఢిల్లీ : భారతీయులకు బ్రిటన్ వీసాలు రావడంలో జరుగుతున్న జాప్యానికి ఇక ముగింపు పలుకుతున్నట్లు బ్రిటీష్ హై కమిషనర్ ఎలిస్ శుక్రవారం చెప్పారు. ఇకపై 15రోజుల్లోగానే భారతీయులకు బ్రిటన్ టూరిస్ట్ వీసాలు వస్తాయని ఆయన ప్రకటించారు. "భారత్ నుండి వచ్చి బ్రిటన్‌లో పర్యటించాలనుకునే వారికి పర్యాటక వీసాలు వచ్చే సమయాన్ని ఈ ఏడాది చివరిలోగా 15 పని దినాలకు కుదించాలన్నది రెండు మాసాల క్రితం మా లక్ష్యంగా వుంది. ఢిల్లీలో, మొత్తంగా వీసా నెట్‌వర్క్ వ్యాప్తంగా చేసిన అద్భుతమైన కృషి వల్ల ఈ లక్ష్యాన్ని సాధించాం." అని హై కమిషనర్ తెలిపారు. ట్విట్టర్ ద్వారా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే వీసా కోసం దరఖాస్తు చేసే సమయంలో సరైన సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా విద్యార్థులతో సహా ప్రతి ఒక్కరికీ ఆయన విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది జనవరి నుండి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.

భారత్..హిందూత్వ దేశంగా మారే ప్రమాదం

- మానవ హక్కుల కార్యకర్త ఆండీ లెవిన్

వాషింగ్టన్ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లౌకికవాద ప్రజాస్వామ్యంగా వుండడానికి బదులుగా హిందూత్వ దేశంగా మారే ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని మానవ హక్కుల కార్యకర్త, అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు ఆండీ లెవిన్ గురువారం వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో మానవ హక్కుల పరిస్థితులు దయనీయంగా వున్నాయన్నారు. 'హిందూ మతాన్ని ప్రేమిస్తా, జైనమతాన్ని ప్రేమిస్తా, భారత్‌లో పుట్టిన బౌద్ధమతం, ఇతర మతాలన్నింటినీ ప్రేమిస్తా, కానీ, అక్కడున్న ప్రజల మానవ హక్కులను రక్షించాల్సిన అవసరం వుంది. వారు ముస్లింలైనా, హిందువులైనా, బౌద్ధులైనా, యూదులైనా, క్రైస్తవులైనా, జైనులైనా అందరి హక్కులు కాపాడాల్సిందే.'నని లెవిన్ పేర్కొన్నారు. వేలాదిమంది రాజకీయ ఖైదీలు జైళ్ళలో మగ్గుతున్న ఈజిప్ట్‌తో సహా మరికొన్ని దేశాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈనాడు నరేంద్ర మోడీ ప్రధానిగా వున్న భారతదేశం నేను ప్రేమిస్తున్న భారత్ కాదని ఆయన వ్యాఖ్యానించారు. నేను ఇంతలా ప్రేమించే దేశాన్ని ఎందుకు బహిరంగంగా ఇంతగా విమర్శిస్తున్నాను? అంటే నేను భారతదేశాన్ని ప్రేమిస్తున్నా కాబట్టి ఆ దేశ ప్రజలపై దాడులు ఆగాలని కోరుకుంటానని అన్నారు. రాబోయే తరాల్లో కూడా అక్కడ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని కోరుకుంటున్నానని అన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు

రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
www.hindujahousingfinance.com
రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008 www.hindujahousingfinance.com

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు. మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఏఎన్/లోన్ మొత్తం/శాఖ	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	**శ్రీమతి. రజని కరక్కాయల, భర్త. శ్రీ. చంద్రశేఖర్ కరక్కాయల, 2. శ్రీ. చంద్రశేఖర్ కరక్కాయల, తండ్రి. కృష్ణారావు, ఎల్ఏఎన్ నెం.AP/VWD/BENZ/A000000051,** రూ. 37,00,000/- (ముప్పై ఏడు లక్షల రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నెం. 74-6/7-1/2, ఫ్లాట్ నం.334, గ్రౌండ్ ఫ్లోర్, అయ్యప్ప నగర్, నేతాజీ రోడ్డు, కనకదుర్గా అపార్ట్‌మెంట్ ప్రక్కన, పటమట, విజయవాడ, ఎ.పి.	28-Feb-20	30.11.2022 రూ॥ 51,73,031/- (యాభై ఒక లక్షా డెభై మూడు వేల ముప్పై ఒక రూపాయలు మాత్రమే) 30.11.2022 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ, ఎస్ఆర్ఓ పటమట, కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.185, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, డో.నం.18-369, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్1 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 280 చ.గజాలు. బయటకు 36 చ.గజాలు (యుడిఎస్ స్థలం) యొక్క 920 చ.అడుగుల. ప్లింత్ ఏరియా మరియు 160 చ.అడుగుల. కామన్ ఏరియా మరియు 70 చ.అడుగుల కార్ పార్కింగ్ కూడా కృష్ణాజిల్లా యొక్క ఎస్ఆర్ఓ పటమట పరిధిలో ఉన్న దీని హద్దులు: షెడ్యూల్-1: తూర్పు: వీరమంచనేని దుర్గా శివరామ ప్రసాద్ యొక్క ఆస్తి, దక్షిణం: కోనేరు లక్ష్మి అన్నపూర్ణ యొక్క ఆస్తి, పడమర: కంచర్ల వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు పంచాయతీ రోడ్డు. షెడ్యూల్-2: తూర్పు: బాల్కనీ, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్ బి/డబ్ల్యు ఈ ఫ్లాట్ మరియు ఎస్ఎఫ్-2.		
2	1) శ్రీ. నహేమ్య విరూపాక్షం, తండ్రి. శ్రీ విరూపాక్షం రామమూర్తి, 2) శ్రీమతి. నస్రీన్ విరూపాక్షం, భర్త. నహేమ్య విరూపాక్షం, **ఎల్ఏఎన్ నెం.AP/VWD/BENZ/A000000154** రూ. 29,00,000/- (ఇరవై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నం.6/77, ముదినేపల్లి, గుడివాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.	28-Feb-20	30.11.2022 రూ. 42,71,805/- (నలభై రెండు లక్షల డెభై ఒక వేల ఎనిమిది వందల ఐదు రూపాయలు మాత్రమే) 30.11.2022 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ (తూర్పు), గుణదల ఎస్ఆర్ఓ పరిధిలోని నిడమానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్.ఎస్.నం. 190/10లో "నాగసాయి రెసిడెన్సీ" పేరు మరియు శైలితో నిర్మించబడిన గ్రూప్ హౌసింగ్‌లో డో.నం.7-145 వద్ద, ఫ్లాట్ నం.1, 26.0 చ.గజాలు. లేదా 21.73 చ.మీటర్లు. మొత్తం నిర్మాణం విస్తీర్ణం 209.4 చ.గజాలు. లేదా 175.0 చ.మీటర్లు. ఉన్న దీని హద్దులు: తూర్పు: బత్తుల కోటేశ్వరరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఎర్రు బేబీ సరోజిని యొక్క ఆస్తి, పడమర: కొండేటి హరిబాబు మరియు ఇతరులు పంచాయతీకి బహుమతిగా ఇచ్చిన పాసేజ్ సైట్, ఉత్తరం: షేక్ రహిమాన్ యొక్క ఆస్తి. షెడ్యూల్-2: "నాగసాయి రెసిడెన్సీ"లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.1 కొలిచే ప్లింత్ ఏరియా యొక్క 645 చ.అడుగులు. తో పాటు 90 చ.అడుగుల కామన్ ఏరియా మరియు 80 చ.అడుగుల కార్ పార్కింగ్‌తో పాటు పై షెడ్యూల్ ఆస్తి లోఅన్నీ ఇతర ఉమ్మడి సౌలభ్య హక్కులు. తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం.2.		
3	శ్రీ. యోగేష్ కుమార్ అవస్తి, తండ్రి. శ్రీ. విజయ్‌కుమార్, శ్రీ. విజయ్‌కుమార్ అవస్తి, తండ్రి. లభాశంకర్, **ఎల్ఏఎన్ నెం. AP/VWD/VJDA/A000000023** రూ.65,00,000/- (అరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నం.24-10-25, రాయ్ బహదూర్ భవనం, ఆర్ అగ్రహారం, గుంటూరు జిల్లా, ఎ.పి.	28-Feb-20	30.11.2022 రూ. 89,12,612/- (ఎనభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) 30.11.2022 నాటికి దానిపై వడ్డీతో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: గుంటూరు జిల్లా, త్రిపురమల్లు వీధి, బ్లాక్ నం.4 లో ఉన్న మొత్తం ఆ ఆర్‌సిసి రూఫ్డ్ భవనంతో గ్రౌండ్+ 2 పై అంతస్తులు నిర్మాణ విస్తీర్ణం 120.0 చ.గజాలు (62 చ.గజాలు.+58 చ.గజాలు.) లేదా 100.33 చ.మీటర్లు. బేరింగ్ డో.నం.16-19-71, టౌన్ సర్వే నం.381, పాత పన్ను నం.22453, ప్రస్తుత పన్ను నం.:1021078411 ఉన్న దీని హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ గల్లీ బజార్, దక్షిణం: గల్లీ బజార్, పడమర: జి. వెంకట రత్నం యొక్క గోడ, ఉత్తరం: టి. వెంకట రమణమ్మ యొక్క ఆస్తి.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 17.12.2022, ప్రదేశం: విజయవాడ. **సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

వ్యవసాయ కనెక్షన్లలో అలసత్వం వద్దు

- పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి
- విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉచిత వ్యవసాయ విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు కనెక్షన్లు ఇవ్వడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను హెచ్చరించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఈ నెలాఖరు నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్‌స్టేషన్ల నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను మంత్రి నిలదీశారు. నిర్మాణాలకు ముందుగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్న తరువాతే టెండర్లు పిలవాలని, మూడు నెలల వ్యవధిలో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు, కండక్టర్లు వంటి పరికరాల విషయంలో భద్రతా ప్రమాణాలు పరిశీలించేందుకు నిర్వహించిన పోల్ టు పోల్ సర్వేపై నివేదిక సమర్పించాలని కోరారు. ప్రజలకు హాని జరిగే పరిస్థితులు పునరావృతం కాకుండా డిస్కమ్‌ల స్థాయిలో చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఇందుకోసం డిస్కమ్‌ల సిఎండిలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. డిస్కమ్‌ల పరిధిలో జరిగే ప్రతి కొనుగోలుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. ఇష్టారాజ్యంగా పరికరాలను కొనుగోలు చేసి వాటిని వినియోగించని పరిస్థితి ఉన్నట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా కమర్షియల్, ఇండస్ట్రియల్ కనెక్షన్లకు సంబంధించి రావాల్సిన బకాయిలు పెద్దఎత్తున ఉన్నాయని, వీటిని వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టు సంబంధిత వ్యాజ్యాల వల్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిపై న్యాయపోరాటం చేసి బకాయిలను వసూలు చేసుకోవాలని సూచించారు. ఈ సమా వేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిప్యూటీ సెక్రటరీ కుమార్ రెడ్డి, డిస్కమ్‌ల సిఎండిలు పద్మా జనార్ధన్‌రెడ్డి, కె సంతోషరావు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 25 వేల పరిహారం

- రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాండూస్ తుపాను వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఈ నేపథ్యంలో పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, ఎం.హరిబాబు శుక్రవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. పంట చేతికి వస్తుందనుకున్న సమయంలో తుపాను కోలుకోలేని దెబ్బతీసిందని తెలిపారు. వరుస తుపానులతో నీటి వనరులు కూడా దెబ్బతిన్నాయని, గండ్లు సకాలంలో పూడ్చకపోవడంతో పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరిందని తెలిపారు. కూరగాయల, పండ్ల తోటలూ దెబ్బతిన్నాయని, పత్తి, మొక్కజొన్న, పసుపు, కంద, మిరప, తమలపాకు, వరి అన్ని రకాల పంటలూ దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం నూర్పిడి చేసినా ప్రభుత్వం సకాలంలో చేర్చకపోవడం, ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో తుపానుకు ఎక్కడి ధాన్యం అక్కడే తడిసిపోయిందని పేర్కొన్నారు. అటువంటి ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. ఎన్యూమరేషన్ టీమ్స్‌లో అధికారులతో రైతు, కౌలు రైతులను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. పంటలను సాగుచేసిన రైతులు, లేదా కౌలు రైతుల పేర్లను నమోదు చేసి నష్టం వివరాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలని కోరారు. తప్పులు జరిగితే సరిచేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, పరిహారం వాస్తవ సాగు ఖర్చు ఆధారంగా పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోతలు కోసిన పొలాలకు పంటల బీమా వర్తింపజేయాలని కోరారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల (నంద్యాల)

అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. చింతాలాయిపల్లి గ్రామానికి చెందిన రైతు కొప్పుల నాగేశ్వర్‌రెడ్డి (39)కి నాలుగు ఎకరాల సొంత పొలం ఉంది. ఇందులో శనగ పంట సాగు చేశారు. ఇందు కోసం సుమారు రూ.12 లక్షలు అప్పు చేశారు. ఇటీవల కురిసిన మాండూస్ తుపాన్‌తో పంట మొత్తం దెబ్బతిన్నది. గతంలో చేసిన అప్పులకు వడ్డీలు పెరగడం, పంట చేతికందకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యేవారు. ఈ క్రమంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య సులోచన, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఖజానా విలవిల

- లెక్కలు 'సరి'చేస్తున్న ఆర్థికశాఖ
- ఆదాయ, వ్యయాలు సమానమేనట.. అయినా భారీలోటు
- మొత్తం రుణాలు రూ.53,440 కోట్లు
- అక్టోబర్ నాటికి అదే ద్రవ్య లోటుగా ఎజి ప్రకటన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఏడు నెలల ఆర్థిక గణాంకాలు అధ్యయనం చేస్తే రాష్ట్ర ఖజానా కష్టాల్లో ఉన్నట్లు తేటతెల్లమౌతోంది. తాజాగా అకౌంటెంట్ జనరల్ కార్యాలయం అక్టోబర్ వరకు ఆర్థిక పరిస్థితిపై విడుదల చేసిన లెక్కల మేరకు భారీగా లోటు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర ఆర్థికశాఖ నుంచి అందిన సమాచారం మేరకే ఈ లెక్కలు విడుదల చేయగా.. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉన్నట్లు నివేదికలో చూపించడం విశేషం. అక్టోబర్ వరకు 1,37,368 కోట్ల రూపాయల ఆదాయం లభించినట్లు పేర్కొనగా.. ఖర్చును కూడా అంతే మొత్తంగా చూపించడం విశేషం. ఆదాయంలో పన్నుల రూపేణా రూ.60,814 కోట్లు రాగా.. పన్నేతర ఆదాయం రూ.2,287 కోట్లు వచ్చింది. కేంద్రం నుంచి గ్రాంట్లు రూపేణా రూ.20,809 కోట్లు వచ్చింది. వ్యయానికి సంబంధించి రూ.1,37,368 కోట్లు వచ్చినట్లు చూపించగా.. అందులో రెవెన్యూ వ్యయమే రూ.1,29,981కోట్లుగా గుర్తించారు. పెట్టుబడి వ్యయంగా రూ.5,876 కోట్లు పేర్కొన్నారు. ఆదాయ, వ్యయాలను సమానంగానే చూపించినప్పటికీ లోటు మాత్రం భారీగా నమోదు కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏడు నెలల్లో రెవెన్యూ లోటు రూ.46,071 కోట్లు రికార్డయ్యింది. ఇతర వ్యయం కోసం రూ.53,441 కోట్లు రుణంగా తీసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇదే మొత్తాన్ని ద్రవ్యలోటుగా కూడా నమోదు చేశారు.

అప్పులు భారీగానే..

ఏడు నెలల కాలంలో రూ.53,441 కోట్లను రుణంగా తీసుకున్నట్లు ఏజీ కార్యాలయం వెల్లడించింది. ఇందులో పబ్లిక్ రుణాల ద్వారా రూ.40,245 కోట్లు సేకరించగా.. ఇతర రుణాల ద్వారా మిగిలిన నగదు సేకరించినట్లు నివేదికగా తేల్చారు. ఈ ఏడాదికి మొత్తం రుణ పరిమితి రూ.48 వేల కోట్ల వరకు ఖరారు చేయగా, ఏడు నెలల కాలంలోనే రూ.53 వేల కోట్లు దాటిపోవడం గమనార్హం.

బడ్జెట్‌లో పెట్టినది, వాస్తవ ఆదాయ వ్యయాలు (రూ. కోట్లలో)

విభాగం	అక్టోబర్‌లో	అక్టోబర్ వరకు
పన్నుల ద్వారా	8,916.61	60,813.86
పన్నేతర ద్వారా	220.81	2,286.69
గ్రాంట్లు	1,813.89	20,809.37
రెవెన్యూ ఆదాయం	10,951.89	83,909.92
రుణాలు	4,177.24	53,440.60
పెట్టుబడి ఆదాయం	4,179.38	53,458.25
మొత్తం ఆదాయం	15,130.69	1,37,368.17
రెవెన్యూ వ్యయం	16,058.71	1,28,980.97
పెట్టుబడి వ్యయం	-953.95	5,875.88
మొత్తం ఖర్చులు	15,130.69	1,37,368.17
రెవెన్యూ లోటు	5,107.40	46,071.05
ద్రవ్య లోటు	3,177.24	53,440.60

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

సత్యమేవ జయతే

కాంపిటెంట్ అధారిటి (భూ.సే) జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయం, కడప

Ref.No.NH-67/2349/2020 తేది : 04.12.2022

బహిరంగ ప్రకటన

1956 జాతీయ రహదారులు చట్టం 3-జి విభాగం క్రింద

ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లోని భూములు కట్టడములు మరియు చెట్లు వగైరాతో సహా వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో బద్వేలు - నెల్లూరు సెక్షన్ నందు కి.మీ. 630.960 నుంచి కి.మీ. 642.916 వరకు విస్తరించిన భూమి జాతీయ రహదారి -67 వెడల్పుచేయుట కొరకు 1956 జాతీయ రహదారుల చట్టం విభాగం 3-D(1) పరిధిలో అన్ని ఎంకంబ్రెంసెస్ రహితంగా భారత కేంద్ర ప్రభుత్వం భావించి నోటిఫికేషన్ నెంబరు S.O నెం.5111(E), ఇండియా గెజిట్‌లో అసాధారణ, పార్ట్-11, సెక్షన్-3, ఉప-సెక్షన్ (II) తేదీ 02.11.2022 నందు ప్రచురించబడినది. సదరు భూములుకు సంబంధించి ఎవరికైనను ఆసక్తి ఉన్నచో తమ భూములుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు డాక్యుమెంట్ల జిరాక్సు కాపీలు అనగా అడంగల్, RSR, PPB, టైటిల్ డీడ్, E.C, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, లింకు డాక్యుమెంట్లుతో పాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు వగైరాతో స్వయంగా లేదా ఏజెంటు ద్వారా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా **కాంపిటెంట్ అధారిటి (భూ.సే) & జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయం, వై.ఎస్.ఆర్ కడప** వారి సమక్షంనకు ఈ దిగువ తెలిపిన తేదీలలో హాజరు కావలెను మరియు అట్టి భూములు పైన తమ సంబంధిత ఆసక్తి స్వరూపం వివరించాలి.

క్ర.సం	మండలం పేరు	గ్రామం పేరు	తేది & సమయం	వేదిక (ప్రదేశం)
1	గోపవరం	గోపవరం	21.12.2022 ఉ.గం.11.00	రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, బద్వేల్

రాష్ట్రం : ఆంధ్ర ప్రదేశ్ జిల్లా : వై.ఎస్.ఆర్ కడప

క్ర సం	ఎల్.ఎ. సర్వే నెంబరు	భూమి రకం	భూమి స్వభావం	ఎల్.ఎ.విస్తీర్ణం ఏరియా ఎకరాలలో	సేకరించదలచిన ఏరియా (చ.మీ)	అనుభవదారుని పేరు & చిరునామా	ఎల్.ఎ.విస్తీర్ణం ఏరియా ఎకరాలలో	సేకరించదలచిన ఏరియా (చ.మీ)	కట్టడములు/ చెట్లు వగైరా	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9	10	11
మండలం పేరు : గోపవరం										గ్రామం పేరు : గోపవరం
1	65/4	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.010	40.47	ప్రభుత్వ భూమి	0.010	40.47	-	-
2	119A/9B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.100	404.69	APSRTCకి ఎలినేషన్	0.100	404.69	RC స్ట్రక్చర్	
3	119A/9A2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.700	2832.83	యర్రంరెడ్డి ఓబులమ్మ భర్త సుబ్బరాయుడు	0.030	121.41	RC స్ట్రక్చర్	
						బంకావెంకటసుబ్బమ్మ భర్త కాశి రెడ్డి	0.030	121.41	RC స్ట్రక్చర్	
						ప్రభుత్వ భూమి	0.640	2590.02		
4	119A/10B2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.140	566.57	APSRTCకి ఎలినేషన్	0.140	566.57	RC స్ట్రక్చర్	
5	119A/10A2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.170	687.97	ప్రభుత్వ భూమి	0.170	687.97		ఖాళీస్థలం
6	119A/21	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.050	202.35	వాగు పోరంబోకు	0.050	202.35		
7	119A/22	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.150	607.04	కొప్పరపు లలిత	0.030	121.41 1	RC స్ట్రక్చర్	
						ప్రభుత్వ రోడ్డు	0.120	485.63	గ్రామపంచాయతీ బోర్	
8	119A/ 13A1B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.040	161.88	ప్రభుత్వ భూమి	0.040	161.88	ప్రభుత్వ భూమి	
9	119A/ 13A2B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.220	890.32	బెస్తమల్ల సుబ్బారావు తండ్రి శంకరయ్య, వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటసుబ్బయ్య తండ్రి చెంచయ్య, తులసి బాల నరసింహులు తండ్రి చిన్నసుబ్బయ్య	0.220	890.32	GI షీట్ స్ట్రక్చర్	జాయింట్ హోల్డర్స్
10	119A/ 15A1B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.10	404.69	ఒంగోలు చిన్నసుబ్బారెడ్డి తండ్రి వెంకటచలమారెడ్డి	0.015	60.70	RC హౌస్	
						ఒంగోలు పద్మావతి భర్త చిన్న సుబ్బారెడ్డి	0.015	60.70	ఖాళీ స్థలం	
						మాదల వెంకట సుబ్బయ్య తండ్రి సుబ్బరాయుడు	0.015	60.70	ఖాళీ స్థలం	
						కామిరెడ్డి సంపూర్ణ భర్త శ్రీనివాసుల రెడ్డి	0.015	60.70	ఖాళీ స్థలం	
						జల కృష్ణ భాస్కర్ తండ్రి పెద్దగురవయ్య	0.015	60.70	ఖాళీ స్థలం	
						కొప్పరపు సురేష్ కుమార్ తండ్రి వెంకటసుబ్బయ్య	0.015	60.70	ఖాళీ స్థలం	
						రోడ్డు	0.010	40.47	రోడ్డు	
11	119A/ 15A2B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వ రహదారి పోరంబోకు	0.030	121.41		
12	119A/ 15A3B	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.16	647.504	కొలిశెట్టి లక్ష్మణ్ గుప్త తండ్రి నారయ్య గారి సుబ్బరాయుడు	0.040	161.88	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ, GI షీట్ స్ట్రక్చర్	
						పతి వెంకటసుబ్బయ్య తండ్రి సుబ్బయ్య	0.040	161.88		
						కొలిశెట్టి ఆదినారాయణ తండ్రి సుబ్బరాయుడు	0.040	161.88		
						కొలిశెట్టి సత్యనారాయణ తండ్రి సుబ్బరాయుడు	0.040	161.88		
13	120/1B	ప్రైవేట్	పుంజ	0.1	404.69	కొలిశెట్టి లక్ష్మణ్ గుప్త తండ్రి నారయ్య గారి సుబ్బరాయుడు	0.025	101.17	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ, GI షీట్ స్ట్రక్చర్	
						పతి వెంకటసుబ్బయ్య తండ్రి సుబ్బయ్య	0.025	101.17	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ, GI షీట్ స్ట్రక్చర్	
						కొలిశెట్టి ఆదినారాయణ తండ్రి సుబ్బరాయుడు	0.025	101.17	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ, GI షీట్ స్ట్రక్చర్	
						కొలిశెట్టి సత్యనారాయణ తండ్రి సుబ్బరాయుడు	0.025	101.17	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ, GI షీట్ స్ట్రక్చర్	
14	120/2B	ప్రైవేట్	పుంజ	0.44	1780.636	తక్కోలునరసింహరెడ్డి తండ్రి నరసింహరెడ్డి	0.070	283.28	GI షీట్ హౌస్	
						సింగనమల కుమారి భర్త రామచంద్రారెడ్డి	0.035	141.64		
						గుబ్బా వెంకట సుబ్బయ్య తండ్రి సుబ్బరాయుడు	0.035	141.64		
						చిన్ని చెంచు రత్నం తండ్రి చెంచయ్య	0.018	70.82		
						చిన్ని నరసింహులు తండ్రి సుబ్బయ్య	0.018	70.82		
						రామకృష్ణరాజు	0.035	141.64		
						బృంగి మహేష్ తండ్రి మహానంది	0.035	141.64		
						ఏరువ వెంకట రెడ్డి	0.035	141.64	RC హౌస్	
						సింగనమల సుధాకర్	0.035	141.64		
						సింగనమల రామ సుశీల	0.035	141.64		
						రోడ్డు	0.055	222.58		
						రామసుబ్బారెడ్డి	0.035	141.64		
15	120/3B	ప్రైవేట్	పుంజ	0.24	971.256	షేక్ నజీర్ అహ్మద్	0.120	485.63	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ	
						షేక్ మస్తాన్	0.120	485.63	RC స్ట్రక్చర్, కాంపౌండ్ గోడ	
16	122/3	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.290	1173.60	ప్రభుత్వ భూమి	0.290	1173.60	AW	
17	122/2B	ప్రైవేట్	పుంజ	0.005	20.23	కొలిశెట్టి లక్ష్మణగుప్త తండ్రి సుబ్బరాయుడు	0.005	20.23	GI షీట్ స్ట్రక్చర్	
18	123/1A2	ప్రైవేట్	పుంజ	0.640	2590.02	దారపునేనిజయరామ నాయుడు తండ్రి చెన్నయ్య	0.640	2590.02	GI షీట్ స్ట్రక్చర్ పెట్రోల్ బంక్	
19	123/1B2	ప్రైవేట్	పుంజ	0.100	404.69	దారపునేనిజయరామ నాయుడు తండ్రి చెన్నయ్య	0.100	404.69		
20	123/1C2	ప్రైవేట్	పుంజ	0.230	930.79	దారపునేనిజయరామ నాయుడు తండ్రి చెన్నయ్య	0.230	930.79		
21	123/2B	ప్రైవేట్	పుంజ	0.440	1780.64	కనుమర్లపూటి గురునాథం తండ్రి సుబ్బరాయుడు ఇమ్మడిశెట్టిచంద్రశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు, చిన్ని స్రవంతి భర్త లేటు చిన్ని సురేష్‌బాబు, కొలిశెట్టి జయమాధవి లత భర్త లేటు సత్యనారాయణ, కొలిశెట్టి వెంకట సుబ్బయ్య తండ్రి వెంకటయ్య	0.440	1780.64	RC స్ట్రక్చర్, (దాల్ మిల్లులు) కాంపౌండ్ వాల్	జాయింట్ హోల్డర్స్
22	125/1B	ప్రైవేట్	పుంజ	0.240	971.26	జాయింట్ హోల్డర్స్ ఆఫ్ మద్దాలజోతిర్మయి భర్త గోపాల్ రెడ్డి, గోపవరం సునీత, మూలం భాస్కర్, ముత్తుకూరు చదివే చంద్రమ్మ మరియు కాలవ కిరణ్, మరియు మాలేపాటి వెంకట సునీల్ కుమార్, వెంకట సురేంద్ర కుమార్ సురేష్‌కుమార్ తండ్రి వెంకట సుబ్బారావు	0.240	971.26		ఫీల్డ్ జాయింట్ ఏర్పాటుపై
23	125/2B	ప్రైవేట్	పుంజ	0.170	687.97	షేక్ కరీముల్లా బాషా	0.170	687.97	ఆర్చ్ మరియు కాంపౌండ్ వాల్	
24	125/3B	ప్రైవేట్	పుంజ	0.130	526.10	మద్దాల జోతిర్మయి భర్త గోపాల్ రెడ్డి, గోపవరం సునీత, మూలం భాస్కర్, ముత్తుకూరు చదివే చంద్రమ్మ మరియు కాలవ కిరణ్	0.130	526.10		జాయింట్ హోల్డర్స్
25	126/3	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.070	283.28	శ్రీ షణ్ముఖ గ్రీన్ సిటీ	0.070	283.28	అసైన్‌మెంట్ ఆర్డీఓ రాజంపేట ఆదేశానుసారం Ref No B1/134 /2011 తేది:10-06-2011 S.No.126 విస్తీర్ణం12.70 ఎకరాలులో మరియు 127/1 విస్తీర్ణం 11.09 ఎకరాలు అసైన్‌మెంట్ భూములప్రభుత్వ జాబితా నుండి తొలగించబడింది (RSR విలీనం చేయబడింది)	
26	126/4	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.100	404.69	ఈగ వెంకట రమణారెడ్డి, కుంచాల నాగసుబ్బారెడ్డి, పోరెడ్డి రమణా రెడ్డి, పోతిరెడ్డి రెడ్డెమ్మ	0.100	404.69		
27	127/2B	ప్రైవేట్	పుంజ	0.17	687.973	గోపవరం దివ్య	0.065	263.05		
						గోపవరం గోపాల కృష్ణా రెడ్డి	0.035	141.64		
						చంద్రకాంతం కోటేశ్వరమ్మ	0.035	141.64		
						గోపవరం లలిత గోపాల్ రెడ్డి	0.035	141.64		
28	128/15	ప్రభుత్వ	పుంజ	0.010	40.47	V D రామి రెడ్డి	0.010	40.47		RSR ప్రకారం చుక్కల భూమి ప్రకారం3D ప్రైవేట్ భూమి
29	128/16	ప్రభుత్వ	పుంజ	0.020	80.94	దాసరి నరిగండ్ల బాల ఓబయ్య తండ్రి కొండయ్య	0.020	80.94		
30	128/17	ప్రభుత్వ	పుంజ	0.020	80.94	దాసరి నరిగండ్ల బాల ఓబయ్య తండ్రి కొండయ్య	0.020	80.94		
31	129/4B	ప్రైవేట్	పుంజ	0.060	242.81	కొలిశెట్టి లక్ష్మణ గుప్త తండ్రి సుబ్బరాయుడు	0.060	242.81		
32	131/1B	ప్రైవేట్	పుంజ	0.030	121.41	రాచమల్లు మురళీమోహన్ రెడ్డి	0.030	121.41		
33	132/2B	ప్రైవేట్	పుంజ	0.030	121.41	రాచమల్లు మురళీమోహన్ రెడ్డి	0.030	121.41		
34	133/2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.120	485.63	గుడిమెల శోభారాణి	0.120	485.63		
35	134/2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.350	1416.42	రాచపూడి సాయి దిలీప్ గుప్తా తండ్రి నాగభూషణం	0.350	1416.42		
36	135/2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వ భూమి	0.030	121.41		
37	1563/A-2	ప్రభుత్వ	పుంజ	0.800	3237.52	ప్రభుత్వ భూమి	0.800	3237.52		3Aలో పోరంబోకు
38	1564/A-4	ప్రభుత్వ	పోరంబోకు	0.300	1214.07	మల్లు యల్లమ్మ భర్త రమణా రెడ్డి	0.300	1214.07		
39	1564/A-5	ప్రభుత్వ	పోరంబోకు	1.03	4168.307	ఎ. వెంకటేశ్వరరెడ్డి	0.030	121.41	GI షీట్ హౌస్	
						ప్రభుత్వ భూమి	0.030	121.41	CC రోడ్డు	
						బొడ్డుబోయినజయమ్మ భర్త వెంగయ్య	0.030	121.41	1.బోర్ RCహౌస్ స్ట్రక్చర్	
						పంచాయతీ రహదారి	0.020	80.94	CC రోడ్డు & పంచాయతీ బోర్	
						చర్చి	0.050	202.35	GI షీట్ స్ట్రక్చర్ & కాంపౌండ్ వాల్	
						పంచాయతీ రోడ్డు	0.020	80.94	CC రోడ్డు	
						పొదిలి పెద్ద సుబ్బమ్మ భర్త పెద్ద గంగమ్మ	0.100	404.69	RC స్ట్రక్చర్ & కాంపౌండ్ వాల్	
						మునగాల అయ్యవరమ్మ	0.100	404.69	RC స్ట్రక్చర్	
						కాసిబోయన నరసింహారావు	0.020	80.94	RC స్ట్రక్చర్	
						సీటివేటి హుస్సేనయ్య	0.020	80.94	GI షీట్ హౌస్ & RC హౌస్	
						పొదిలి గంగమ్మ	0.020	80.94	RC & కాంపౌండ్ వాల్	
						పొదిలి పిచ్చెమ్మ	0.020	80.94	RC & కాంపౌండ్ వాల్	
						ప్రభుత్వ భూమి	0.480	1942.51	ఖాళీ స్థలం	
						పొదిలి తిరుపతమ్మ	0.030	121.41	RC హౌస్	
						పొదిలి నారాయణమ్మ	0.030	121.41	RC ఇల్లు	
						సంసాని ఓబయ్య	0.030	121.41	GI షీట్ హౌస్	
40	1565-4	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.290	1173.60	మల్లు రమణా రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి	0.290	1173.60		
41	1565-5	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.120	485.63	మల్లు వెంకటేశ్వరరెడ్డి తండ్రి వెంకట రెడ్డి	0.120	485.63		
42	1565-6	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.010	40.47	ప్రభుత్వ భూమి	0.010	40.47		
43	1608-1A	ప్రైవేట్	పుంజ	0.030	121.41	డి భూపాల్ రెడ్డి & చల్లా నరసింహ రెడ్డి	0.030	121.41		
44	1608-3	ప్రభుత్వ	రోడ్డు పోరంబోకు	1.550	6272.70	రోడ్డు పోరంబోకు	1.550	6272.70		
45	1611-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.010	40.47	యర్రవబోయిన సుబ్బమ్మ భర్త రాజా	0.010	40.47		
46	119B/1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	1.26	5099.094	చేకూరి సుబ్బయ్య తండ్రి వెంకటస్వామి	0.030	121.41	GI షీట్ హౌస్ & బోర్	
						రావూరి హనుమంతు	0.020	80.94	RC స్ట్రక్చర్	
						కారుమంచిఆదిలక్షుమ్మ	0.030	121.41	GI షీట్ స్ట్రక్చర్	
						రహదారి	0.030	121.41	రహదారి	
						మాదల దొరసానమ్మ భర్త వెంకటేశ్వర్లు	0.030	121.41	GI షీట్ స్ట్రక్చర్ & RC స్ట్రక్చర్	
						నలపునేని రాధ భర్త నాగయ్య	0.030	121.41	RC స్ట్రక్చర్	
						ఉండ్రా సాలమ్మా భర్త లేటు నరసయ్య	0.030	121.41	RC స్ట్రక్చర్ & బోర్	
						గుడిమె సరోజనమ్మ	0.030	121.41	RC స్ట్రక్చర్&బోర్	
						ఒంగోలు పద్మావతి భర్త చిన్న సుబ్బారెడ్డి	0.030	121.41	కాంపౌండ్ గోడ	
						రహదారి	0.030	121.41	రహదారి	
						బెస్తమల్ల భానమ్మ భర్త వెంకటేశ్వర్లు	0.030	121.41	బేస్మెంట్	
						తిప్పిరెడ్డి సుబ్బారెడ్డి, తిప్పిరెడ్డి శేఖర్‌రెడ్డి తండ్రివెంకటస్వామిరెడ్డి	0.030	121.41	GI షీట్ స్ట్రక్చర్ & RC స్ట్రక్చర్	
						రోడ్డు	0.020	80.94	రోడ్డు	
						ఒంగోలు చలమారెడ్డి తండ్రి రామి రెడ్డి	0.020	80.94	RC స్ట్రక్చర్ & బోర్	
						ఎల్లాల రామ్మోహన్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	0.020	80.94	బేస్మెంట్ & బోర్	
						రాచపూడి సాయి దిలీప్ గుప్తా	0.120	485.63	కాంపౌండ్‌వాల్ & 2 GI షీట్ నిర్మాణాలు&బోర్	
						తహశీల్దార్‌కార్యాలయం	0.300	1214.07	కాంపౌండ్ వాల్	
						ప్రభుత్వ రోడ్డు పోరంబోకు	0.430	1740.17	రోడ్డు	
47	1850/1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.050	202.35	కర్నాటి నాగమ్మ భర్త కర్నాటి చిన్నరామయ్య	0.030	121.41	ఖాళీ స్థలం	
						రోడ్డు	0.020	80.94	రోడ్డు	

తరువాయి 7లో

(6వ పేజి తరువాయి)

48	231-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.3	1214.07	యేసుతోక వెంకటేశ్వర్లు	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్, వేప చెట్టు	
						యేసుతోక మహేంద్ర	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్, వేప చెట్టు	
						యేసుతోక లక్ష్మి దేవి భర్త రమణయ్య	0.020	80.94	GI షీట్ రూమ్, RC స్ట్రక్చర్, బోర్	
						యేసుతోక లక్ష్మి దేవి భర్త వెంకటయ్య	0.020	80.94	GI షీట్ రూమ్,	
						నాగమ్మ	0.020	80.94		
						బచ్చు సుబ్బారావు	0.040	161.88	కాంపౌండ్ వాల్, GI షీట్ స్ట్రక్చర్	
						ప్రభుత్వ భూమి	0.160	647.50	రోడ్	
49	230-1	ప్రభుత్వ	రోడ్డు పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వ రహదారి పోరంబోకు	0.030	121.41		
50	228-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.35	1416.415	నక్కల రమణమ్మ భర్త వెంకటేష్	0.025	101.17	RC స్ట్రక్చర్, కాంపౌండ్ వాల్, బోర్	
						యేసుతోక వెంకట సుబ్బయ్య	0.025	101.17	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						యేసుతోక వెంకటేశ్వర్లు	0.025	101.17	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						సంద్ర చిన్నమునయ్య	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						దబ్బుగుంట్ల సుబ్బరాయుడు	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						దబ్బుగుంట్ల వెంకటేశ్వర్లు	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						దబ్బుగుంట్ల శ్రీను తండ్రి వెంగయ్య	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						దబ్బుగుంట్లరమణయ్య తండ్రి వెంగయ్య	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						9. దబ్బుగుంట్ల సావిత్రమ్మ భర్త రమణయ్య	0.020	80.94	GI షీట్ రూమ్, కాంపౌండ్ వాల్, బోర్‌పాయింట్-1	
						10. పోలేరమ్మ దేవాలయం	0.030	121.41	RC స్ట్రక్చర్	
						ప్రభుత్వ భూమి	0.125	505.86		
51	171-1	ప్రైవేట్	పుంజ	0.010	40.47	దరిసా జయమ్మ భర్త నాగేశ్వర్‌రావు	0.010	40.47		
52	169-1	ప్రైవేట్	పుంజ	0.003	10.12	పల్లా గిరిజమ్మ భర్త పెద్ద సుబ్బరాయుడు	0.003	10.12		
53	164-2A	ప్రైవేట్	పుంజ	0.010	40.47	మద్దాల జోతిర్మయి భర్త గోపాల్ రెడ్డి	0.010	40.47		
54	163-6A	ప్రైవేట్	పుంజ	0.040	161.88	రమణబోయిన మురళి తండ్రి పుల్లయ్య	0.040	161.88		
55	1638-1A	ప్రైవేట్	పుంజ	0.09	364.221	అవుల శ్రీనివాసులు	0.030	121.41		
						వేమన వెంకటయ్య	0.020	80.94		
						ఆవులవెంకటసుబ్బమ్మ	0.020	80.94		
						వేమనవెంకటసుబ్బయ్య	0.020	80.94		
56	1638-3A	ప్రైవేట్	పుంజ	0.030	121.41	గుమ్మళ్ల సత్యవతమ్మ	0.030	121.41		
57	188-1	ప్రభుత్వ	పోరంబోకు	0.700	2832.83	చెరువు పోరంబోకు	0.700	2832.83		
58	611-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.13	526.097	పాలెం శివయ్య తండ్రి చిన్న ఎరికలయ్య	0.055	222.58		అసైన్డ్‌భూమి
						బుచ్చిగండ్ల ఓబుల కొండమ్మ భర్త రూబిన్	0.055	222.58		అసైన్డ్‌భూమి
						మన్నెం రవీంద్ర తండ్రి బాల సుందరం	0.020	80.94		అసైన్డ్‌భూమి
59	1750-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.21	849.849	మన్నెం రవీంద్ర తండ్రి బాలసుందరం	0.040	161.88		అసైన్డ్‌భూమి
						సిద్దు నరసయ్య తండ్రి పెంచలయ్య	0.065	263.05		అసైన్డ్‌భూమి
						ముళ్లపూడి మనోహర్	0.105	424.92		అసైన్డ్‌భూమి
60	1750-3	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.15	607.035	బాసెద్దుల అచ్చెమ్మ భర్త బాల స్వామి	0.130	526.10		అసైన్డ్‌భూమి
						అనకర్ల బాలమ్మ భర్త దేవ దానం	0.020	80.94		అసైన్డ్‌భూమి
61	1750-4	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.13	526.097	చెన్నూరి బాలమ్మ భర్త భీమయ్య	0.100	404.69		అసైన్డ్‌భూమి
						కర్రేటి భాగ్యమ్మ భర్త చంద్ర శేఖర్	0.030	121.41		అసైన్డ్‌భూమి
62	1750-5	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.13	526.097	చెన్నూరి బాలమ్మ భర్త భీమయ్య	0.065	263.05		అసైన్డ్‌భూమి
						చెన్నూరి గుర్రయ్య తండ్రి పెద్ద గుర్రయ్య	0.065	263.05		అసైన్డ్‌భూమి
63	1750-6	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.030	121.41	చెన్నూరి గుర్రయ్య తండ్రి పెద్ద గుర్రయ్య	0.030	121.41		అసైన్డ్‌భూమి
64	1750-7	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.22	890.318	నల్లిపోగు చెన్నయ్య తండ్రి చెన్నయ్య	0.150	607.04		అసైన్డ్‌భూమి
						సిద్దు పెంచల నరసింహులు	0.070	283.28		అసైన్డ్‌భూమి
65	1750-8	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.26	1052.194	1. సిద్దు పెంచల నరసింహులు (0.11)	0.110	445.16		అసైన్డ్‌భూమి
						2. ఓబులం రాంమోహన్ తండ్రి ఆంజనేయులు	0.120	485.63		అసైన్డ్‌భూమి
						3.మాతంగి ఓబులేసు తండ్రి బాల ఓబయ్య	0.030	121.41		అసైన్డ్‌భూమి
66	1750-9	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.060	242.81	ఓబులం రాంమోహన్ తండ్రి ఆంజనేయులు	0.060	242.81		అసైన్డ్‌భూమి
67	1751-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.71	2873.299	మాతంగి ఓబులేసు తండ్రి బాల ఓబయ్య	0.100	404.69		అసైన్డ్‌భూమి
						కడియాల ఓబులేసు తండ్రి ఓబులేసు	0.110	445.16		అసైన్డ్‌భూమి
						యమ్మని ఇస్మాయాలు తండ్రి లూకయ్య	0.080	323.75		అసైన్డ్‌భూమి
						పాలెం వెంకటేష్ తండ్రి రమణయ్య	0.070	283.28		అసైన్డ్‌భూమి
						ఇరకతోట అచ్చెమ్మ భర్త సర్వేషు	0.070	283.28		అసైన్డ్‌భూమి
						పాలెం లక్ష్మీదేవి భర్త వెంకటయ్య	0.060	242.81		అసైన్డ్‌భూమి
						అనకర్ల లక్ష్మీనరసయ్య తండ్రి నరసయ్య	0.060	242.81		అసైన్డ్‌భూమి
						ప్రభుత్వ భూమి	0.160	647.50		
68	1751-3	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.23	930.787	అనకర్ల గోవిందయ్య తండ్రి నారాయణ	0.050	202.35	1. RC హౌస్, GI షీట్ షీడ్, బోర్ వెల్	
						ప్రభుత్వ భూమి	0.180	728.44		
69	1752-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.12	485.628	నాలి ఓబయ్య తండ్రి వెంకటయ్య	0.100	404.69		అసైన్డ్‌భూమి
						ప్రభుత్వ భూమి	0.020	80.94		
70	1754-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.10	404.69	నాలి ఓబయ్య తండ్రి వెంకటయ్య	0.090	364.22		అసైన్డ్‌భూమి
						కాటిగండ్ల చలపతి తండ్రి వెంగయ్య	0.010	40.47		
71	1764-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.22	890.318	కాటిగండ్ల చలపతి తండ్రి వెంగయ్య	0.200	809.38		అసైన్డ్‌భూమి
						తాంబూలూరిఅబ్రహం తండ్రి రామయ్య	0.020	80.94		అసైన్డ్‌భూమి
72	1764-3	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.64	2590.016	పెనుగొండ పెంచలయ్య తండ్రి రంగయ్య	0.145	586.80		అసైన్డ్‌భూమి
						పాలెం వెంకటమ్మ భర్త శాంతయ్య	0.155	627.27		అసైన్డ్‌భూమి
						పెనగలూరి నరసమ్మ భర్త లూర్జన్	0.145	586.80		అసైన్డ్‌భూమి
						తాంబూలూరి అబ్రహం తండ్రి రామయ్య	0.195	789.15		అసైన్డ్‌భూమి
73	1703-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.150	607.04	ప్రభుత్వం	0.150	607.04		
74	1703-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.030	121.41	ప్రభుత్వం	0.030	121.41		
75	1703-5	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.040	161.88	ప్రభుత్వం	0.040	161.88		
76	1703-6	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.300	1214.07	ప్రభుత్వం	0.300	1214.07		
77	1772-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వం	0.030	121.41		
78	1773-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.300	1214.07	ప్రభుత్వం	0.300	1214.07		
79	1774-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.050	202.35	ప్రభుత్వం	0.050	202.35		
80	1788-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వం	0.030	121.41		
81	1788-2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.040	161.88	ప్రభుత్వం	0.040	161.88		
82	1788-3	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.120	485.63	ప్రభుత్వం	0.120	485.63		
83	1789-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.190	768.91	ప్రభుత్వం	0.190	768.91		
84	1791-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.180	728.44	ప్రభుత్వం	0.180	728.44		
85	1792-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.040	161.88	ప్రభుత్వం	0.040	161.88		
86	1792-2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.060	242.81	ప్రభుత్వం	0.060	242.81		
87	1793-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.050	202.35	ప్రభుత్వం	0.050	202.35		
88	1793-2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.070	283.28	ప్రభుత్వం	0.070	283.28		
89	1794-1	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.070	283.28	ప్రభుత్వం	0.070	283.28		
90	1794-2	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.110	445.16	ప్రభుత్వం	0.110	445.16		
91	1794-3	ప్రభుత్వ	కొండ పోరంబోకు	0.030	121.41	ప్రభుత్వం	0.030	121.41		
92	1557-1	ప్రభుత్వ	పోరంబోకు	0.120	485.63	ప్రభుత్వ POB	0.120	485.63		
93	1606-3	ప్రభుత్వ	పోరంబోకు	0.130	526.10	రోడ్ పోరంబోకు	0.130	526.10		
94	1606-2A	ప్రైవేట్	పుంజ	0.02	80.938	సోమసుల నాగమ్మ	0.005	20.23	GI షీట్ హౌస్	
						యర్రాని సరోజ	0.005	20.23	GI షీట్ హౌస్	
						పొదిలి పెంచలయ్య	0.005	20.23	RC హౌస్	
						ఇమ్మడిశెట్టి నాగేశ్వరి	0.005	20.23	RC హౌస్	
95	1604-1	ప్రైవేట్	పుంజ	0.01	40.469	ఇమ్మడిశెట్టి నాగేశ్వరి భర్త పెద్ద పెంచలయ్య	0.008	30.35	RC హౌస్	
						సోమసుల పార్వతి	0.003	10.12	RC హౌస్	
96	1612-1	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.09	364.221	మెంటా సుబ్రమణ్యం	0.005	20.23	RC హౌస్	
						పాలెం రాజమ్మ	0.003	10.12	RC హౌస్	
						బొమ్మిడాల వెంకట రమణయ్య	0.010	40.47	RC హౌస్	
						చింత బోయిన సుభద్ర	0.005	20.23	RC హౌస్	
						గ్రామ పంచాయత్ నిర్మాణం	0.005	20.23		
						షేక్ అజ్జీస్ తండ్రి షేక్ నబీ సాబ్	0.005	20.23	RC హౌస్	
						యర్రాని సరోజ	0.005	20.23	RC హౌస్	
						సోమసుల పార్వతి	0.005	20.23	RC హౌస్	
						గొర్ల ప్రభాకర్	0.005	20.23	RC హౌస్	
						ప్రభుత్వ భూమి	0.043	171.99	RC హౌస్	
97	1612-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.34	1375.946	అరిషా రామయ్య	0.005	20.23	RC హౌస్	
						పసుపులేటి రంగనాయకులు	0.015	60.70	RC హౌస్	
						కనిసెట్టి మల్లిక	0.015	60.70	RC హౌస్	
						పీడపోలు బాల ఓబులేసు	0.015	60.70	RC హౌస్	
						మంచికంటి లక్ష్మీప్రసన్న	0.010	40.47	RC హౌస్	
						మంచికంటి వెంకట సుబ్బమ్మ	0.010	40.47	RC హౌస్	
						కూకట్లపల్లి వెంకటమ్మ	0.010	40.47	RC హౌస్	
						పాలెం లక్షుమ్మ	0.010	40.47	RC హౌస్	
						పాలెం లక్షుమ్మ	0.015	60.70	RC హౌస్	
						తోట గౌరీ	0.015	60.70	RC హౌస్	
						ఇమ్మడిశెట్టి బుజ్జమ్మ భర్త పెంచలయ్య	0.015	60.70	RC హౌస్	
						మంకు రమణయ్య తండ్రి వెంకటయ్య, బుచ్చనపల్లి	0.015	60.70	RC హౌస్	
						పాలెం నారాయణ తండ్రి శాంతయ్య పిపి కుంట	0.015	60.70	RC హౌస్	
						మంకు వెంకట సుబ్బయ్య తండ్రి వెంకటయ్య	0.015	60.70	RC హౌస్	
						మంకు నరసింహ తండ్రి వెంకటయ్య	0.015	60.70	RC హౌస్	
						మెంట విజయ లక్ష్మి భర్త సుబ్రమణ్యం	0.015	60.70	RC హౌస్	
						మెంట అమ్మాణి తండ్రి రామయ్య	0.015	60.70	RC హౌస్	
						దాసరి విజయకుమారి	0.010	40.47	RC హౌస్	
						సిద్దు దేవి ప్రియా భర్త పెంచలయ్య	0.005	20.23	RC హౌస్	
						రోడ్డు	0.100	404.69		
98	1739-1	ప్రభుత్వ	పోరంబోకు	0.82	3318.458	వరికూటి రామమోహన్ రెడ్డి	0.030	121.41	GI స్ట్రక్చర్-1, బోర్	
						సి సిద్ధ లింగయ్య	0.020	80.94		
						సోగల గంగమ్మ	0.030	121.41		
						షేక్ మస్తాన్ వలి	0.080	323.75	2 RC హౌస్, బోర్, GI షీట్	
						సరోజమ్మ కనిసెట్టి	0.020	80.94		
						ఓబులం వెంకటయ్య తండ్రి పోలయ్య	0.015	60.70	GI స్ట్రక్చర్-1, బోర్	
						మాచుపల్లి నరేష్	0.030	121.41		
						రాచబోయిన నాగేశ్వరి	0.020	80.94		
						చింతకాయలయల్లయ్య	0.020	80.94		
						ప్రభుత్వ భూమి	0.555	2246.03		
99	1619-2	ప్రైవేట్	పుంజ	2	8093.8	బొడ్డుబోయిన వెంగయ్య	0.750	3035.18	1.పెట్రోల్ బంక్, GI షీట్-3స్ట్రక్చర్ బోర్‌వెల్-2	
						గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి	0.270	1092.66	GI షీట్ స్ట్రక్చర్	
						బీరం చంద్రశేఖర్‌రెడ్డి	0.270	1092.66		
						కమ్మోళ్ల ప్రభాకర్	0.420	1699.70		
						వెంకయ్య స్వామి ఆలయం	0.210	849.85	కాంపౌండ్ వాల్, GI షీట్ స్ట్రక్చర్	
						అరవ ఈశ్వరమ్మ	0.040	161.88		
						అరవవెంకటసుబ్బారెడ్డి	0.040	161.88		
100	1974-7	ప్రభుత్వ	పోరంబోకు	0.320	1295.01	ఇండ్ల పద్మజ భర్త పోలయ్య	0.005	20.23		
101	1991-2	ప్రభుత్వ	పోరంబోకు	0.980	3965.96	రెడ్డి చెర్ల నాగరాజు తండ్రి సీతారామయ్య	0.005	20.23		
102	1621-2	ప్రభుత్వ	చుక్కల పుంజ	0.690	2792.36	ప్రభుత్వ భూమి	0.005	20.23		
103	1728-2	ప్రభుత్వ	పోరంబోకు	0.210	849.85	ప్రభుత్వ భూమి(రోడ్డు)	0.005	20.23		
104	1622-2	ప్రభుత్వ	పోరంబోకు	1.45	5868.005	అంకర్ల గుర్రమ్మ	0.480	1942.51		
						గోవిందునివిజయలక్ష్మి	0.400	1618.76		
						ప్రభుత్వ రోడ్డు	0.570	2306.73		
105	1622-4	ప్రభుత్వ	పోరంబోకు	1.670	6758.32	ప్రభుత్వ భూమి రోడ్డు	1.670	6758.32		
106	2041	ప్రభుత్వ	పోరంబోకు	6.700	27114.23	ఉండ్రా అనురాధ భర్త నరసింహులు	0.030	121.41		1624నుండి విభజన
						ఉండ్రా నరసింహులు తండ్రి పెద్దపెంచలయ్య	0.030	121.41		
						ఉండ్రా సుబ్బమ్మా భర్త పెద్ద పెంచలయ్య	0.030	121.41		
						యలకంటి వెంకట సుబ్బమ్మ భర్త వెంకట సుబ్బయ్య	0.030	121.41		
						సయ్యద్ మౌలాలి తండ్రి సయ్యద్ జమాల్ సాబ్	0.060	242.81		
						నన్నపనేని ధనమ్మ భర్త నాగయ్య	0.030	121.41		
						చల్లా రమణమ్మా భర్త నరసింహులు	0.030	121.41		
						దూళ్ల వెంకటసుబ్బయ్య తండ్రి బాలసుబ్బయ్య	0.030	121.41		
						ప్రభుత్వ భూమి	6.430	26021.57		
		మొత్తం		**33.698**	**136370.410**		**31.518**	**127548.170**		

సం/- కాంపిటెంట్ అథారిటీ (ఎల్.ఎ) &
జాయింట్ కలెక్టర్, వైఎస్ఆర్ కడప జిల్లా

గోకరాజు మనవడి వివాహ వేడుకకు హాజరైన సిఎం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మాజీ ఎంపి గోకరాజు గంగరాజు మనవడి వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన వేడుకకు సిఎం హాజరై నూతన వధువరులు సాయి సంజన, ఆదిత్య వర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

సృజనాత్మక రంగంలో అగ్రగామిగా కేరళ

డిజైన్ విధానాన్ని రూపొందిస్తాం : విజయన్

కోచి : చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న సృజనాత్మక రంగంలో కేరళను అంతర్జాతీయ కేంద్రంగా చేసేందుకు డిజైన్ విధానాన్ని రూపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం చెప్పారు. కేరళ స్టార్టప్ మిషన్ (కెఎస్‌యుఎం) నిర్వహిస్తున్న రెండు రోజుల కోచి డిజైన్ వీక్ (కెడిడబ్ల్యు) ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కెడిడబ్ల్యు నుండి వచ్చే ఆలోచనలు ప్రతిపాదిత డిజైన్ విధానానికి ఉపకరణాలుగా ఉపయోగపడతాయన్నారు. ఆర్థికాభివృద్ధిని పెంపొందించే మార్గంగా డిజైన్‌ను ప్రమోట్ చేసేందుకు దృష్టి కేంద్రీకరించాల్సిన రంగాలను గుర్తించేందుకు నిపుణులతో విస్తృతంగా చర్చలు జరుపుతున్నట్లు విజయన్ తెలిపారు. డిజైన్‌లో ముందడుగులు పడేందుకు పరిశోధనాత్మకత, విమర్శనాత్మకమైన ఆలోచనా విధానం ఈ రెండు కీలకమైన అంశాలని విజయన్ పేర్కొన్నారు. ఇప్పటికే తెయ్యామ్, కథాకళి ఈ రెండు కళా రూపాలు కేరళకు డిజైన్ రంగంలో బ్రహ్మాండమైన స్థానాన్ని ఇచ్చాయన్నారు. కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ (కె-ఎఫ్ఒఎన్), పటిష్టమైన ఇంటర్‌నెట్ అనుసంధానత వంటి సౌకర్యాలు అందించడం వల్ల ఏర్పడిన వినూత్నమైన పరిస్థితులతో పాటూ పాలనాపరమైన ప్రేరణలతో ఈ శతాబ్దంలో ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ, పరిశ్రమల శాఖ మంత్రి కాయిర్ పి.రాజీవి మాట్లాడుతూ, 'మేడ్ ఇన్ కేరళ' ను త్వరలో ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. కొబ్బరి నూనె, జీడిపప్పు, కొబ్బరి పీచు వంటి ఉత్పత్తులను వీటి కిందకు తీసుకువచ్చి ఒక బ్రాండ్‌గా మార్చాలని భావిస్తున్నామన్నారు. ఇందుకు ఇ-కామర్స్ వేదికను కూడా ఉపయోగించుకుంటామని ఆయన తెలిపారు.

విభజన ఆస్తుల పంపకంపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని షెడ్యూలు 9, 10 సంస్థలతోపాటు మరో 12 సంస్థలకు చెందిన ఆస్తులు, అప్పుల విభజనపై విచారణ సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది కెసి విశ్వనాథన్ వాదనలు వినిపిస్తూ విభజన చట్టం 2014 జూన్ 2న అమలులోకి వచ్చిందని, ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అని తెలిపారు. సంస్థల్ని 58:42గా విభజించారని పేర్కొన్నారు. ఇదే అంశానికి సంబంధించి మరికొన్ని పిటిషన్లు ఉన్నాయిగా అని ధర్మాసనం ప్రశ్నించింది. అవన్నీ వ్యక్తిగత పిటిషన్లు అని, ఇది ఒక అసాధారణ పరిస్థితి అని ధర్మాసనానికి వివరించారు. అడ్వాన్స్ కాపీలను ప్రతివాదులకు అందజేయాలని సూచించిన ధర్మాసనం తదుపరి విచారణ జనవరి రెండో వారానికి వాయిదా వేసింది.

రేపటి నుండి సుప్రీంకోర్టుకి శీతాకాలం సెలవులు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుకి శీతాకాలం సెలవులను ప్రకటించారు. డిసెంబర్ 17 వ తేదీ నుండి జనవరి 1 వరకు సుప్రీంకోర్టు ధర్మాసనం అందుబాటులో ఉండదని సిజెఐ డి.వై. చంద్రచూడ్ శుక్రవారం ప్రకటించారు. శుక్రవారం సుప్రీంకోర్టుకి చివరి వర్కింగ్ డే కానుంది. సెలవుల సమయంలో ప్రత్యేకంగా వెకేషన్ బెంచ్‌లను ఏర్పాటు చేసేవారు. ఈ సారి జనవరి 1 వరకు ఏ బెంచ్‌లు ఉండబోవని సిజెఐ చంద్రచూడ్.. నేడు న్యాయమూర్తులకు వెల్లడించారు. జనవరి 2న సాధారణ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయని అన్నారు.

వ్యవసాయ కార్మికుల వేతనం కేరళలోనే అధికం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో వ్యవసాయ కూలీల రోజు వారి వేతనం కేరళలోనే అత్యధికంగా ఉంది. బిజెపి పాలిత మధ్యప్రదేశ్, గుజరాత్‌లో అత్యల్పంగా ఉంది. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేరళలో వ్యవసాయ కూలీ రోజు వారి వేతనం రూ.736.31 ఉందని, ఆ స్థాయిలో ఏ రాష్ట్రంలో కూడా లేదని తెలిపారు. రెండో స్థానంలో జమ్ముకాశ్మీర్‌లో రూ.532.03 ఉందని, హిమచల్‌ప్రదేశ్‌లో రూ.470.56, తమిళనాడులో రూ.450.69, హర్యానాలో రూ.400.88, పంజాబ్‌లో రూ.378.41, రాజస్థాన్‌లో రూ.359.28, ఆంధ్రప్రదేశ్‌లో రూ.349.32 ఉందని తెలిపారు. మిగతా రాష్ట్రాలన్ని ఆ తరువాతే ఉన్నాయి. ఉపాధి హామీ వేతనాలకు సంబంధించి కూడా హర్యానాలో రోజుకు రూ.331, గోవాలో రోజుకు రూ.315, కేరళలో రోజుకు రూ.311 వేతన నోటిఫై చేశారని తెలిపారు. ఏపి, తెలంగాణల్లో రూ.257 నోటిఫై చేసినట్లు చెప్పారు.

కుటుంబమంతా కష్టపడినా రూ.10 వేలే !

ఆంధ్రప్రదేశ్‌లో రైతు కుటుంబం నెలవారీ ఆదాయం రూ. 10,480, తెలంగాణలో 9,403 ఉందని కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో రైతు కుటుంబం నెలవారీ ఆదాయం రూ.10,218 ఉందని పేర్కొన్నారు. మేఘాలయంలో రూ.29,348, పంజాబ్‌లో రూ.26,701, హర్యానాలో రూ.22,841, అరుణాచల్ ప్రదేశ్‌లో రూ.19,225, జమ్ముకాశ్మీర్‌లో రూ.18,918, మిజోరంలో రూ.17,918, కేరళలో రూ.17,915 రైతు కుటుంబం నెలవారీ ఆదాయం ఉందని తెలిపారు.

రైతులకు పరిహారమా! ఆ సమాచారం లేదు

రైతు ఉద్యమంలో మరణించిన రైతులకు పరిహారానికి సంబంధించిన సమాచారం కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ వద్ద లేదని ఆ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. రాజ్యసభలో సిపిఎం ఎంపి వి. శివదాసన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కనీస మద్దతు ధరకు సంబంధించి 2022 జూలైలో కమిటీ వేశామని తెలిపారు.

రైతు భరోసా కేంద్రాలతో సేవలన్నీ ఒకే చోట

రైతుల అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికెలు) వన్-స్టాప్ సొల్యూషన్‌గా పని చేస్తున్నాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. రాజ్యసభలో వైసిపి ఎంపి వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ముందుగా పరీక్షించిన వ్యవసాయ ఉత్పాదనల సరఫరా నుంచి వివిధ సేవలు, సామర్థ్యం పెంపు చర్యలు, సాగుకు సంబంధించిన పరిజ్ఞానం ప్రచారం వంటి రైతాంగ అవసరాలన్నింటికి రైతు భరోసా కేంద్రాలు వన్-స్టాప్ సొల్యూషన్‌లా పని చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాలు అమలు చేసే పథకాలు, విధానాలను పరిగణలోకి తీసుకుంటూ వాటి ఆధారంగా పథకాల రూపకల్పన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి వివరించారు.

ఏపిలోనే అత్యధిక కోర్టు ధిక్కారణ కేసులు

ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక కోర్టు ధిక్కారణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. శుక్రవారం లోక్‌సభలో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో 2022 డిసెంబర్ 14 వరకు 28,469 కోర్టు ధిక్కారణ కేసులు పెండింగ్‌లో ఉంటే, ఒక్క ఏపిలోనే 11,348 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రెండో స్థానంలో పాట్నా హైకోర్టులో 6,554 కేసులు పెండింగ్‌లో ఉండగా, తెలంగాణలో 6,236 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏపిలో ఎన్నికలకు సంబంధించి 23 కేసులు, రిట్ పిటిషన్లు 110 పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణలో 39 ఎన్నికలకు సంబంధించిన కేసులు, 1,44,038 రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 16,42,371 రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికలకు సంబంధించి 959 పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా, కార్మికులకు సంబంధించి పిటిషన్లు 1,240 పెండింగ్‌లో ఉన్నాయి.

ఏపిలో 1,740 గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్

ఆంధ్రప్రదేశ్‌లో 1,740 గ్రామాల్లో భారత్ నెట్ కింద బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం అమలులో ఉందని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవుసిన్ చౌహాన్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో 13,420 గ్రామాలకు గాను, భారత్ నెట్ పథకం కింద 4,281 గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం కల్పించామని తెలిపారు. 9,139 గ్రామాలకు భారత్ నెట్ కనెక్టివిటీ ఇంకా అందించలేదని తెలిపారు. 2022 డిసెంబర్ 13 నాటికి 1,740 గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం అమలులో ఉందని తెలిపారు.



మీకోసం

తలుపులు, గోడల మీద అంటించిన స్టిక్కర్ల మరకలను యూకలిప్టస్ ఆయిల్‌తో రుద్ది శుభ్రపరిస్తే త్వరగా వదులుతాయి.

జీవన సౌరభం

మూర్ఖుడు తనకు నచ్చిన పనిని మాత్రమే చేయగలడు.. వివేకి ప్రతి పనినీ తనకు నచ్చేవిధంగా మలచుకోగలడు.

స్నేహితులు

ఒక ఊరిలో రాము, రాజు అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. రాజు చెడ్డ వారితో స్నేహం చేస్తూ, చదువుకోక చెడు వ్యసనాలకు బానిసగా మారాడు. పెరిగి పెద్దయ్యాక రాముపై మంచి కొలువు సంపాదించి భార్య పిల్లలతో సంతోషంగా జీవించసాగాడు. రాజు చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ జీవనం కొనసాగించాడు. 'ఇది మంచిది కాదు. ఎప్పటికైనా నీకు, నీ కుటుంబానికి ప్రమాదం' అని రాము ఎంత చెప్పినా రాజు వినలేదు. ఒక రోజు దొంగతనం చేస్తూ రాజు పట్టుపడ్డాడు. పోలీసులు అతన్ని జైల్లో వేస్తారు. రాజుతో తిరిగిన స్నేహితులు ఎవరూ కూడా పట్టించుకోలేదు. ఈ విషయం తెలుసుకున్న రాము, రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం చేశాడు. జామీను ఇచ్చి రాజును విడిపించాడు. ఆపదలో ఉన్న తనని ఆదుకున్న రామునే అసలైన స్నేహితుడని రాజు తెలుసుకున్నాడు. తన మంచి కోసం చెప్పిన మాటలు గుర్తుతెచ్చుకున్నాడు. తన తప్పు తెలుసుకుని క్షమించమని కోరాడు. తరువాత చెడు తిరుగుళ్లు మానేసి, కష్టపడి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ సంతోషంగా జీవనం సాగించాడు.

- కె.శివాంజలి, 8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా.

బొమ్మ గీయండి!

చిన్నారులూ , ఈ రోజు మీకు ఎంతో ఇష్టమైన బుల్లి స్పైడర్ మ్యాన్ బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెల ఆధారంగా బొమ్మ గీయండి.



నేను గీసిన బొమ్మ

- ఎ. జయరాం,
8వ తరగతి,
కె.సి. హైస్కూలు, విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బిడ్డ కోసం రైతుగా మారి ...

అమ్మలు తమ బిడ్డల సంరక్షణ కోసం ఏదైనా చేస్తారు. సుభాశ్రీ కూడా ఆ కోవకే చెందుతారు. ఆమెది వ్యవసాయ కుటుంబం కాదు. అయినా రైతుగా మారి చిరుధాన్యాలు, కూరగాయలు పండిస్తున్నారు. తన బిడ్డ ఆరోగ్యం కోసం మొదలుపెట్టిన సేంద్రియ వ్యవసాయంలోనే తన ఉపాధినీ వెతుక్కున్నారు.

మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన సుభాశ్రీ ఐటీ సంస్థలో ఉద్యోగం చేస్తూ మంచి జీతం పొందేవారు. సత్యను పెళ్లి చేసుకున్న ఆమె ముంబైకి నివాసం మార్చారు. అక్కడ ఇద్దరూ ఉద్యోగం చేస్తూ మంచి జీవితాన్ని గడిపారు. సంవత్సరం తర్వాత కూతురు పుట్టింది. పాపను ఇంట్లో పెద్దవాళ్లకు అప్పగించి ఉద్యోగానికి వెళ్లేవారు. మూడేళ్ల క్రితం రెండో కాన్పులో ఒక బాబు పుట్టాడు. పుట్టుకతోనే గుండె సమస్య ఉంది. గుండె కర్ణికలో రంధ్రాలు ఉన్నాయని, శస్త్రచికిత్స చేయాలని డాక్టర్లు చెప్పారు. బిడ్డ పుట్టాడన్న ఆనందంలో ఉన్న దంపతులకు ఈ వార్త షాక్ కలిగించింది. మానసికంగా నలిగిపోయారు. ఐదు నెలల పసికందు కత్తిగాటుకు గురికావడం ఇరువురు కుటుంబాలనూ కలవరపరిచింది.

ఏడు గంటల పాటు జరిగిన సుదీర్ఘ శస్త్రచికిత్స అనంతరం ప్రాణాలతో బయటపడిన బిడ్డను చూసి సంతోషడ్డారు. అప్పుడే సుభాశ్రీ, సత్యలకు బాబు ఆరోగ్యానికి సంబంధించి వైద్యులు కొన్ని సూచనలు చేశారు. రసాయన రహిత ఆహారాన్ని పెట్టమని సలహా ఇచ్చారు. కల్తీ లేని ఆహారంతోనే బాబు త్వరగా కోలుకుంటారని చెప్పారు. రసాయన మందులు ఆర్గాన్స్‌పై ఏ విధంగా ప్రభావం చూపుతాయో తెలియజేశారు. దాంతో భార్యాభర్తలు సేంద్రియ ఉత్పత్తులను వండి బిడ్డకు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాల్కనీలో మొదలై ...

కాని మార్కెట్లో అటువంటి చిరుధాన్యాలుగానీ, పప్పులు, ఆకుకూరలుగానీ వారికి దొరకలేదు. ఎంతో కొంత రసాయనాలు వాడి పండించినవే అని దుకాణం వారు చెప్పేవారు. దాంతో వారికి ఏం చేయాలో తోచలేదు. అటువంటి ఆహారం కోసం ఆన్‌లైన్లోనూ వెతికారు. కాని వాటి మీద పూర్తి నమ్మకం ఏర్పడలేదు. ప్రయత్నాలన్నీ విఫలమైన తర్వాత చివరకు సుభాశ్రీనే స్వయంగా పంట పండించాలని నిర్ణయించుకున్నారు. బిడ్డ ఆరోగ్యమే ముఖ్యమని భావించి ఉద్యోగం మానేశారు. వ్యవసాయం అంటే ఏంటో కూడా తెలియని ఆమె .. ఇంటి బాల్కనీనే పంటభూమిగా మార్చుకున్నారు. దగ్గర్లో ఉన్న నర్సరీ నుంచి కోకోపిట్, మట్టి, వేపపిండి తీసుకొచ్చి పెద్ద పెద్ద కుండీల్లో నింపారు. వాటిలో అన్ని రకాల కూరగాయలు టమోట, బెండ, వంగ, గోంగూర, తోటకూర వంటివి వేశారు. తెగులు, పేనుబంక, దోమ రాకుండా జాగ్రత్తలు పాటించారు. అందుకు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో చూసి కిచెన్‌లోని వేస్ట్, కోడిగుడ్డు తొక్కలు, ఎండుటాకులతో బలం మందు, ఎరువులను స్వయంగా తయారుచేశారు. ఆన్‌లైన్ క్లాసుల ద్వారా మొక్కల పెంపకం, మిద్దెమీద వ్యవసాయం గురించి తెలుసుకున్నారు.

దాంతో డాబా మీద మరికొన్ని కూరగాయ మొక్కలు బీన్స్, క్యారెట్, ఆకుకూరలు, పాలకూర, మెంతికూర, చుక్కకూర మొక్కలు పెంచారు. ఆర్గానిక్ వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలూ చదివారు. ఏ వాతావరణంలో, ఏ మట్టిలో ఏ మొక్కలు బాగా పెరుగుతాయో తెలుసుకున్నారు. తన పిల్లలకు రసాయన రహిత ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో మిద్దె మీద వ్యవసాయం చేశారు. దాంతో రోజులో 20 కేజీల కూరగాయలు, ఆకుకూరలు పండించి పట్టణ రైతుగా పేరు తెచ్చుకున్నారు. అపార్టుమెంట్‌లో పసిపిల్లల తల్లులకు అందించి మంచితానాన్ని చాటుకున్నారు.

పోషకాల గంజి పౌడర్‌తో ...

సుభాశ్రీ నెలల బిడ్డకు మిల్లెట్స్ పౌడర్‌తో తయారుచేసే ఆహారం పెట్టింది. సేంద్రియ ఎరువులతో పండించిన మిల్లెట్స్‌కి ఎంత డిమాండ్ ఉందో తెలుసుకున్నారు. దాన్ని తన ఉపాధిగా మల్చుకోవాలనుకున్నారు. సేంద్రియ ఎరువులతో మిల్లెట్స్ పండించాలని వ్యవసాయ శాస్త్రవేత్త నమ్మాళ్వార్ దగ్గర కొన్ని నెలలు శిక్షణ తీసుకున్నారు. ఖలాపూర్‌లో ఒక ఎకరం పొలాన్ని కొనుగోలు చేసి, అందులో రకరకాల చిరుధాన్యాలను వేశారు. అన్ని సీజన్లలో పోషకాలు అందేలా ఎర్ర బియ్యం, నల్ల బియ్యం, కొన్ని మిల్లెట్లతో పిండిని తయారుచేశారు. 'మడ్ టు మదర్' అనే ఆర్గానిక్ ఫుడ్ బ్రాండ్ పేరుతో వ్యాపారం ప్రారంభించారు. విటమిన్లు, కాల్షియం, ఐరన్, ప్రొటీన్, మెగ్నీషియంతో కూడిన ఈ మిశ్రమాన్ని క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న పిల్లలు, తల్లులు దృష్టిలో పెట్టుకుని తయారుచేయించారు. టిఫిన్, భోజనం చేయడం కుదరని ఉద్యోగ తల్లిదండ్రులకు, పిల్లలకు ఈ జావను మొదట్లో సుభాశ్రీ ఇచ్చారు. తాగిన వారు నెలరోజుల్లో తమ ఆరోగ్యంలో తేడా కనిపించిందని చెప్పారు. డబ్బు కన్నా ఆహారానికే ప్రాధాన్యత ఇస్తూ సేంద్రియ వ్యవసాయం చేస్తున్న సుభాశ్రీ కుటుంబానికి మంచి ఆహారం అందిస్తూ, ఉపాధి మార్గం వెతుక్కున్నారు.

రంగవల్లులకు స్వాగతం!

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి :
jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

-ఆర్. సావిత్రి క్రిష్
బొమ్మురు,
తూర్పు గోదావరి జిల్లా.

రంగవల్లి

13 చుక్కలు,
మధ్య వరస 7 వచ్చే వరకు

వాల్తేరు వీరయ్య కొత్త లుక్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న చిత్రం 'వాల్తేరు వీరయ్య'. సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్లో భాగంగా చిత్రం నుంచి చిరంజీవి కొత్త లుక్‌ను విడుదల చేశారు మైత్రీ మూవీ మేకర్స్. చుట్టూ గన్స్.. మధ్యలో స్టైలిగా, చేతికి హ్యాండ్‌కఫ్స్‌తో స్టన్నింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. తాజా లుక్‌తో అభిమానుల్లో మరింత క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రవితేజ ఏసీపీ విక్రమ్‌సాగర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాబీ (కేఎస్ రవీంద్ర) దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

'ఝాన్సీ' సిరీస్ 2 సిద్ధం

అంజలి ప్రధాన పాత్ర పోషించిన వెబ్ సిరీస్ 'ఝాన్సీ' సిరీస్ 2 స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. తిరు దర్శకత్వంలో ట్రైబల్ హార్స్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై కృష్ణ ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించారు. సైకలాజికల్ యాక్షన్ డ్రామా కథతో తెరకెక్కిన 'ఝాన్సీ' వెబ్ సిరీస్ కు ఇది సెకండ్ పార్ట్. జనవరిలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్‌కాబోతోంది. అబ్ రామ్, ఆదర్శ్ బాలకృష్ణ, సంయుక్త హార్నాద్, చాందినీ చౌదరి, శరణ్య, రాజ్ అర్జున్, కళ్యాణ్ మాస్టర్, ముమైత్ ఖాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

సెన్సార్ పూర్తి



నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం '18 పేజెస్'. ఈ నెల 23న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. జీరో కట్స్‌తో సెన్సార్ పూర్తి అయిన విషయాన్ని చిత్ర యూనిట్ పోస్టర్ ద్వారా వెల్లడించింది. దర్శకుడు సుకుమార్ ఈ చిత్రానికి స్టోరీ అందించారు. స్క్రీన్ ప్లే, డైరెక్షన్ పల్నాటి సూర్య ప్రతాప్ అందిస్తున్నారు. గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు.

'సున్ జరా' పాట విడుదల

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్‌కు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. ఆయన ప్రస్తుతం 'సర్కస్' చిత్రంలో నటిస్తున్నారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ కానుంది. ప్రమోషన్లో భాగంగా మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు. 'సున్ జరా' అంటూ సాగే మెలోడియస్ పాటకు దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. పాటను శ్రేయా ఘోషల్, పాపన్ ఆలపించారు. త్వరలోనే ఈ పాట తెలుగు వెర్షన్ రిలీజ్ కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రణ్‌వీర్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. టీ సరిస్ ఫిలింస్, రిలయన్స్ ఎంటర్‌టైనమెంట్స్‌తో కలిసి రోహిత్ శెట్టి స్వీయ నిర్మాణంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. రణ్‌వీర్‌కు జోడీగా పూజా హెగ్డే, జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌లు నటిస్తున్నారు.

అకాడమీ ఓటు వేసిన రెహమాన్

స్టార్ మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ ఏఆర్ రెహమాన్ ఆస్కార్స్ 2023 కోసం తన అకాడమీ అవార్డు ఓటు వేసినట్లు తెలిపారు. 2009లో రెండు అవార్డులు గెలుచుకుని 2011లో నామినేట్ అయిన రెహమాన్ ...రాబోయే ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డు 95వ ఎడిషన్ కోసం ఓటు వేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. అంతేకాదు అకాడమీ నుంచి వచ్చిన నోటిఫికేషన్ స్క్రీన్ షాట్‌ను ఇన్‌స్టా వేదికగా పోస్ట్ చేశారు. ఈ పోస్టుకు బదులుగా 'థ్యాంక్యూ. మీ బ్యాలెట్ మాకు అందింది. సభ్యులు తమ ఓటింగ్ నిర్ణయాలను గోప్యంగా ఉంచాలి' అని నిర్వాహణ కమిటీ అభ్యర్థిస్తూ అకాడమీ రిప్లై ఇచ్చింది. సభ్యుల ఓటింగ్ ద్వారానే నటీనటులకు అవార్డులు ఇస్తారు. ఈ 95వ అకాడమీ అవార్డుల కోసం వచ్చిన నామినేషన్లు 2023 జనవరి 24న ప్రకటిస్తారు.

అషు రెడ్డికి సినిమా ఛాన్స్



'ఏ మాస్టర్ పీస్' అనే చిత్రంలో బుల్లితెర నటి అషు రెడ్డి నటిస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా స్వయంగా తెలిపారు. సైన్స్ ఫిక్షన్‌తో కథాంశంతో థ్రిల్లర్‌గా తెరకెక్కబోతున్న ఈ సినిమాలో ఆద్య పాత్రని ఆమె పోషించబోతున్నట్లు తెలుస్తోంది. సుకు పూర్వాజ్ ఈ మూవీని డైరెక్ట్ చేయబోతున్నారు. గతంలో సుకు 'శుక్ర', 'మాటరాని మౌనమిది' చిత్రాలను డైరెక్ట్ చేశారు. కంద్రగుల శ్రీకాంత్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. సూపర్ పవర్స్ ఉన్న కథానాయకుడిగా అరవింద్ కృష్ణ కనిపించబోతున్నట్లు పోస్టర్‌ని బట్టి అర్థమవుతోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది.

శుభ్‌మన్, పుజారా సెంచరీలు

భారత్ 254/2 డిక్లేర్డ్ ● బంగ్లాదేశ్ లక్ష్యం 513 పరుగులు

చిట్టగాంగ్: తొలి టెస్టులో టీమిండియా పట్టు సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 8వికెట్ల నష్టానికి 133పరుగులతో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ జట్టు 150పరుగులకు ఆలౌటైంది. కుల్దీప్ యాదవ్‌కు ఐదు వికెట్లు దక్కాయి. దీంతో టీమిండియాకు 254పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ (110), వైస్ కెప్టెన్ పుజారా (102) సెంచరీలు చేయడంతో 2 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. ఆ దశలో కెప్టెన్ కేఎల్ రాహుల్ భారత ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేశాడు. దీంతో బంగ్లాదేశ్ ముందు 513 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. బంగ్లా ఓపెనర్లు నజ్ముల్ హుస్సేన్ శాంటో (25), జకిర్ హసన్ (17) వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఆట ముగిసే సమయానికి వీళ్లిద్దరూ 42 పరుగులు జోడించారు. బంగ్లాదేశ్ విజయం సాధించాలంటే ఇంకా 471 పరుగులు చేయాల్సి ఉంది. తొలుత ఓపెనర్ శుభ్‌మన్ గిల్, ఛతేశ్వర్ పుజారా బంగ్లా బౌలర్లకు చుక్కలు చూపించారు. గిల్ కెరీర్‌లో తొలి టెస్ట్ సెంచరీ చేశాడు. పుజారా కూడా సెంచరీ కదం తొక్కాడు. విరాట్ కోహ్లి 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



సెంచరీలు చేసిన శుభ్‌మన్ గిల్, పుజారా

స్కోర్‌బోర్డు...
ఇండియా తొలి ఇన్నింగ్స్: 404ఆలౌట్
బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: 150ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: కేఎల్ రాహుల్ (సి)తైజుల్ (బి)ఖలీద్ 23, శుభ్‌మన్ (సి)సబ్ మహ్మదుల్ హసన్ (బి)మెహిదీ 110, పుజారా (నాటౌట్) 102, కోహ్లి (నాటౌట్) 19, అదనం 4. (61.4ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 258పరుగులు.

వికెట్ల పతనం: 1/70, 2/183 **బౌలింగ్:** ఖలీద్ 13-0-51-1, తైజుల్ 23.4-3-71-0, మెహిదీ 14-1-82-1, యాసిర్ అలీ 6-0-28-0, లింటన్ దాస్ 2-0-13-0, షాంటో 3-0-12-0

బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్: నజ్ముల్ (బ్యాటింగ్) 25, జాకిర్ (బ్యాటింగ్) 17. **బౌలింగ్:** సిరాజ్ 3-0-11-0, ఉమేశ్ 1-1-0-0, అశ్విన్ 5-1-23-0, అక్షర్ 2-0-4-0, కుల్దీప్ 1-0-4-0.

మొరాకోను క్రొయేషియా నిలువరించేనా..!

● నేడు 3వ స్థానానికి అమీ.. తుమీ.. ● రాత్రి 8.30గం॥ల నుంచి

దోహా: ఫిఫా ప్రపంచకప్-2022లో 3వ స్థానానికి క్రొయేషియా, మొరాకో జట్లు తలపడనున్నాయి. ఈ రెండు జట్లు సెమీస్‌లో పరాజయంతో 3వ స్థానానికి పోటీపడనున్నాయి. లీగ్ దశలో భాగంగా గ్రూప్-ఎఫ్‌లో ఈ రెండు జట్లు ముఖాముఖి తలపడగా.. ఆ మ్యాచ్ 0-0తో డ్రా కావడంతో ఇరుజట్లకు ఒక్కో పాయింట్ లభించింది. శనివారం మూడోస్థానానికి మళ్లీ ఇవే జట్లు తలపడనుండడంతో ఏ జట్టు విజయం సాధిస్తుందో తేలిపోనుంది. ఇక క్రొయేషియా జట్టు 2018 ఫిఫా ప్రపంచకప్ రన్నరప్‌గా నిలువగా.. మొరాకోజట్టు టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన ఇదే.

నేటినుంచి ఏకలవ్య మోడల్ స్కూల్స్ క్రీడాపోటీలు

ప్రారంభోత్సవ వేడుకలకు కేంద్ర సహాయమంత్రి రేణుకా సింగ్ హాజరు

ప్రజాశక్తి స్పోర్ట్స్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆతిథ్యమిస్తోన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల జాతీయ క్రీడాపోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ప్రారంభోత్సవ వేడుకలకు కేంద్ర గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి రేణుకా సింగ్ సరూటా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్న దొరతోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రానున్నారు. విజయవాడలోని ఐజిఎంసి స్టేడియం, ఆంధ్ర లయోలా కాలేజీతోపాటు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో క్రీడా పోటీలు జరగనున్నాయి. అండర్-14, అండర్-19 విభాగాల్లో బాలబాలికలకు ట్రాక్ అండ్ ఫీల్డ్, హ్యాండ్‌బాల్, చెస్ పోటీలు నాగార్జున యూనివర్శిటీలో, హాకీ, ఫుట్‌బాల్, బాక్సింగ్, జూడో, తైక్వాండో పోటీలు లయోలా కాలేజీలో, టెన్నిస్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో, స్విమ్మింగ్ గాంధీనగర్‌లోని జింఖానా స్విమ్మింగ్‌పూల్‌లో, బ్యాడ్మింటన్ పటమటలోని సిహెచ్‌ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, శాఫ్ అధికారులు సహకరించనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 17నుంచి 22వరకు ఈ పోటీలు జరగనున్నాయి.

టైటిల్ కొట్టేదెవరో..?

జైపూర్ × పుణేరి అమీ.. తుమీ...

నేడు ప్రొ కబడ్డీ సీజన్-9 ఫైనల్

ముంబయి: ప్రొ కబడ్డీ సీజన్-9 ఫైనల్ శనివారం జరగనుంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. లీగ్ దశలో ఈ రెండుజట్లు టాప్‌లో నిలిచి సెమీస్‌కు చేరగా.. గురువారం జరిగిన సెమీస్‌లో జైపూర్ జట్టు ఏకపక్ష పోటీలో బెంగళూరు బుల్స్‌పై, ఉత్కంఠ పోటీలో పుణేరి జట్టు తమిళ్ తలైవాస్‌పై గెలిచి ఫైనల్లోకి ప్రవేశించాయి. గ్రూప్‌దశలో ఇరుజట్లు ముఖాముఖి తలపడగా.. పుణేరి జట్టు ఆ రెండు మ్యాచుల్లోనూ గెలిచింది. అక్టోబర్ 25న తొలి మ్యాచ్‌లో 32-24పాయింట్ల తేడాతో, నవంబర్ 23న రెండో మ్యాచ్‌లో 39-32పాయింట్ల తేడాతో పుణేరి జట్టు జైపూర్ పింక్ ప్యాంథర్స్‌ను ఓడించింది. జైపూర్ జట్టుకు యజమానిగా బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్ ఉన్న నేపథ్యంలో ఫైనల్ మ్యాచ్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. జైపూర్ జట్టు 2014లోటైటిల్‌ను కైవసం చేసుకోగా... పుణేరి జట్టు తొలిసారి ఫైనల్లోకి దూసుకొచ్చింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68